


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 147

బుధవారం | 19 మార్చి 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. పంచమి రా.8.58, విశాఖ సా.5.43, వర్జ్యం రా.10.05 నుంచి 11.50 వరకు రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.48 నుంచి 12.34 వరకు



## భారత్ గొప్పతనాన్ని ప్రపంచం చూసింది




- మహా కుంభమేళాపై లోక్‌సభలో మోడీ ప్రశంసలు
- తొక్కిసలాట మృతులకు నివాళర్పించలేదన్న రాహుల్ గాంధీ

మహాకుంభమేళా విజయం అందరూ కలసికట్టుగా చేసిన కృషికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. ఈసందర్భంగా భారత్ గొప్పతనాన్ని ప్రపంచం మొత్తం చూసిందని అన్నారు. ఈ విజయంపై దేశ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్సభలో ప్రధాని ప్రసంగించారు. ఎర్రకోట నుండి సబ్కా సాథ్.. సబ్కా వికాస్ ప్రాముఖ్యతను నేను ప్రధానంగా ప్రస్తావించాను. గతేడాది శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశం మొత్తం ఎలా పులకించిపోయిందో చూశాం. కుంభమేళాలోను అలాంటి ఐక్యతే కనిపించింది. ప్రపంచం మొత్తం భారతదేశ శక్తిసామర్థ్యాలను ఈ రూపంలో చూసింది. మన బలాన్ని అవమానించే వారికి ఈ కార్యక్రమం తగిన సమాధానం ఇచ్చింది.

వివరాలు-6లో

## సునీత వచ్చేస్తుంది



- సుదీర్ఘ నిరీక్షణ అనంతరం భూమికి వ్యోమగాములు
- ఫ్లోరిడా తీరంలో దిగనున్న స్పేస్ఎక్స్ డ్రాగన్
- సిబ్బంది-10 రాకతో మారిన పరిస్థితులు
- రష్యన్ వ్యోమగామికి బాధ్యతలు అప్పగించిన విలియమ్స్
- 17 గంటల ప్రయాణం, వాతావరణం అనుకూలంగా మార్పులు

## బీసీ సంఘాలు రాజకీయం చేయొద్దు

- రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన
- చట్టబద్ధత కల్పించాలి
- తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలి
- దళితులకు అండగా ఉంటాం
- అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ఈ కుల గణన సర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఉద్ఘాటించారు. ఇందులో తాము భాగస్వాములవడం గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంతడ్డి పేర్కొన్నారు. పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంతడ్డి ఇవాళ(మంగళవారం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు.



3లో

## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- 300 దాటిన మృతుల సంఖ్య గాజా
- ఇటీవలే ముగిసిన కాల్పుల విరమణ తొలి ఒప్పందం

5లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

- సెన్సెక్స్ 1100+.. నిఫ్టీ 22,800పైకి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం

- 30 ఏళ్ల కల సాకారం
- 3 గ్రూపులుగా వర్గీకరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. నిన్న వైద్యారోగ్య శాఖ మంత్రి బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మంగళ వారం ఆ బిల్లును శాసన సభ ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది.



3లో

## స్పెషల్ వరల్డ్ ఒలంపిక్స్ వింటర్ గేమ్స్



6లో

- క్రీడాకారులకు ప్రధాని అభినందనలు
- 33 పతకాలు సాధించిన భారత బృందంపై ప్రశంసలు

ఇటలీలోని టురిన్‌లో జరిగిన స్పెషల్ ఒలంపిక్స్ వరల్డ్ వింటర్ గేమ్స్ 2025లో 33పతకాలు సాధించిన భారత బృందం తమ అద్భుతమైన ఆటతీరు తో ప్రధాని నరేంద్ర మోదీ నుంచి అత్యద్భుతమైన ప్రశంసలు అందుకుంది.

## బీసీ బిల్లులో ఎంబీసీల వాటా తేల్చండి

- పొన్నంకు విజ్ఞప్తి చేసిన ఎంబీసీ నేత బంగారు నరసింహ సాగర్
- బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఎంబీసీలకు సైతం న్యాయం చేస్తాం
- అత్యధిక వెనుకబడిన కులాలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి పొన్నం హామీ

ఎంబీసీలు ఎంత వెనుకబడిన కులాలను ఈ సమాజ నిర్మాతలం కానీ మా ఎదుగుదల మా కులాల నిర్మాణం ఎంతో వెనుకబడి ఉంది విద్యా ఉద్యోగం ఉపాధి రాజకీయ అన్ని విధాల ఎంబీసీ డిఎన్టి కులాలు అత్యంత వెనుకబడి ఉన్నారు అందుకే మమ్మల్ని ఎంబీసీలు అని గత ప్రభుత్వం గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది అయినా దానివల్ల ఒరిగిందేమీ లేదు.



3లో

## అంతే ఇంతే!




మీకన్నా వాడే బెటర్ సార్ దెబ్బకు కోటీశ్వరుడైపోతారు

## కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు





తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

వివరాలు-3లో

## బీసీ మహిళలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలి

- మహిళా బిల్లులో జనాభా ప్రకారం సబ్-కోటా ఇవ్వాలి
- బీసీలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళా బిల్లుకు సార్థకత లేదు
- మద్యపానాన్ని నిషేధించాలి, సినిమాల్లో అశ్లీల దృష్యాలను అరికట్టాలి
- బీసీ జాతీయ మహిళా సదస్సులో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్, వద్దిరాజు రవిచంద్ర, బీద మస్తాన్ రావు, మాజీ ఎంపీ అజీజ్ పాషా

బీసీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు.



7లో

## మూసీ ప్రక్షాళన జరగకుండా అడ్డుకుంటున్నారు



మూసీ ప్రక్షాళనపై తెలంగాణ శాసన మండలిలో మంత్రి శ్రీధర్ బాబు కీలక విషయాలు వెల్లడించారు. మూసీ ప్రక్షాళన జరగకుండా ఎంతో మంది ఎన్నో రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఈ విషయంలో ప్రభుత్వం వెనకడుగేయదని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనకు అన్ని పార్టీలు సహకరించాలి.

వివరాలు-7లో



# ముఖ్యమంత్రికి సగర సంఘం ధన్యవాదాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్య, ఉద్యోగ రంగంలో 42 శాతం బిసి లకు రిజర్వేషన్ లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి తీర్మానం ఆమోదించడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి రాష్ట్ర సగర సంఘం సన్మానం చేసి అభినందిస్తూ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసింది. సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర లు మంగళవారం అసెంబ్లీలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిసి సంఘం నాయకులు, బిసి కుల సంఘాల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి బిసి బిల్లు పై ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగరలు ముఖ్యమంత్రికి సగరుల జీవనస్థితిగతులపై వివరిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. 25వ తేదీన పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయారు. ముఖ్యమంత్రి అందుకు సానుకూలంగా స్పంది స్తూ త్వరలోనే మీకు రిప్లై వస్తుందని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# నేడు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు,పవన్

**● కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కుమారుడి రిసెప్షన్‌కు హాజరు ● నేటి రాత్రికి ఇద్దరు అక్కడే బస ● రేపు ఉదయం బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటి ● విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలపై చర్చ ● గేట్స్ ఫౌండేషన్ సాయం కోరనున్న చంద్రబాబు ● మోడీని ఆమరావతికి ఆహ్వానించనున్న చంద్రబాబు**





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. సాయంత్రం 4.30కు విజయవాడ నుంచి ఢిల్లీ పర్యటనకు బయల్దేరనున్నారు. సాయంత్రం 6.30కి సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. రాత్ర 7 గంటలకు ఢిల్లీలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కుమారుడి రిసెప్షన్కు హాజరవుతారు. ఈరోజు రాత్రకి ఇద్దరు ఢిల్లీలోనే బస చేస్తారు. బిల్ గేట్స్ తో చంద్రబాబు : ఇక మర్నాటి ఉదయం బిల్ గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటి కానున్నారు.. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలలో ఫౌండేషన్ ద్వారా సాయం చేయాలని చంద్రబాబు కోరనున్నారు. అనంతరం ప్రధాని మోడీని చంద్రబాబు కలువనున్నారు.. అమరావతి పునఃప్రారంభానికి ప్రధానిని సీఎం ఆహ్వానించనున్నారు. రాజధాని నిధులతో పాటు పలు అంశాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించనున్నారు. అలాగే పవన్,చంద్రబాబులు పలువురు కేంద్ర మంత్రులను కలువనున్నారు.. అనంతరం బుదవారం రాత్రి ఈ ఇద్దరు నేతలు బయలుదేరి అమరావతికి రానున్నారు.

20వ తేదిన కుటుంబ సమేతంగా తిరుమలకు : ఇది ఇలా ఉంటే 20 వ తేది రాత్ర కుటుంబ సభ్యలలో కలసి తిరుమలకు వెళ్లనున్నారు.. 21న మనవడు మనువడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా తిరుమల నిత్యాన్నదాన పథకానికి ఒక రోజుకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలను తిరుమల శ్రీవారికి విరాళం ఇవ్వనున్నారు చంద్రబాబు, లోకేష్ కుటుంబసభ్యులు.

## ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపదలో ఉన్నవారు ఎవరైనా సరే వారిని ఆదుకొని సహకరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం కి చెందిన పట్టణాల శివ కుమార్తె జాహ్నవి కిడ్నీ ల సమస్యతో బాధపడుతుంది. ఈమె డయాలసిస్ నిమిత్తం తిరుపతి ఆసుపత్రికి చేర్పించాల్సి ఉంది. ఇందుకు ఆమె వైద్య సేవలు దారి ఖర్చులు గురించి మంత్రి దృష్టికి తీసుకురావడంతో చలించి పోయిన మంత్రి వాసంశెట్టిసుభాష్ ఆమెకు 50 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మంగళవారం జహ్నవి తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేకమందికి ఇలాంటి సహకారం అందించడం జరిగిందని భవిష్యత్తులో యువకులు పేదరికంతో అనారోగ్య సమస్యల మూలంగా ఇబ్బంది పడకూడదన్న లక్ష్యం ప్రభుత్వాన్నిదన్నారు. ఎవరైనా పేదవారు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు తీసుకుందని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇచ్చిన హామీలు నెరవేర్చే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని తెలిపారు.

## దివాన్ చెరువు సమీపంలో
# రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అటవీ శాఖ సిబ్బందికి సంబంధించిన శిక్షణను బలోపేతం చేసే దిశగా తూర్పు గోదావరి జిల్లా దివాన్ చెరువు సమీపంలో రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అటవీ శాఖ ఉద్యోగులు అటవీ, వన్య ప్రాణి సంరక్షణపై లోతైన శిక్షణ పొందేందుకు అనువైన వాతావరణం ఉండాలని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉన్నతాధికారులకు సూచించారు. వారు శాఖ పరిధిలో ఉన్న కొన్ని స్థలాలను సూచించారు. దివాన్ చెరువు దగ్గర ఉన్న రక్షిత అటవీ ప్రాంతంలో అకాడమీని ఏర్పాటు చేస్తే సిబ్బందికి అవసరమైన శిక్షణ, అటవీ వాతావరణాన్ని కల్పించడంతోపాటు రవాణా, తత్సంబంధిత మౌలిక సదుపాయాలూ ఉంటాయని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభిప్రాయపడ్డారు. రక్షిత అటవీ ప్రాంతాన్ని వినియోగించుకొనే విషయంలో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుంచి స్పష్టత తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. దీనిపై కేంద్రానికి లేఖ రాశారు. దివాన్ చెరువులోని రక్షిత అటవీ ప్రాంతంలో రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ ఏర్పాటు చేసుకోవచ్చంటూ స్పష్టత ఇచ్చింది. కేంద్రం స్పష్టత ఇచ్చిన క్రమంలో అకాడమీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు.

## ప్రముఖ దేవాలయాల తరహాలో మంగళగిరి
# శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి

**● ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవాలి ● మౌలిక వసతుల కల్పనతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి ● దేవాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం**



ఉండవల్లి: మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని ప్రముఖ దేవాలయాల తరహాలో అభివృద్ధి చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధికి సంబంధించి అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌పై మంత్రి సమీక్షించారు. కొండ దిగువన ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, పానకాల నరసింహస్వామి, గండాలయ స్వామి దేవాలయ అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణం, వసతి, ఇతర సదుపాయాలు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మన సంప్రదాయాలను పాటిస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులు రెండు, మూడు రెట్లు పెరిగే అవకాశం ఉందని, అందుకు తగ్గట్లుగా సౌకర్యాలు, వసతి కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవాలని, అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇందుకు ఆలయ పండితులతో పాటు నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా డిజైన్ ను పూర్తిచేసి పనులు ప్రారంభించాలన్నారు. ఏడాదిలోగా నిర్మాణాలను పూర్తిచేయాలని నిర్దేశించారు. ఎకో పార్క్ అభివృద్ధిపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షలో ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్రమోహన్, ఎస్ఎంజీ కన్సల్టెంట్ మూర్తి, ఏపీటీడీసీ ఈడీ శేషగిరిరావు, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఈవో కోటిరెడ్డి, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు ఎమ్.శ్రీనివాస దీక్షితులు, ఏపీటీడీసీ ఎస్ఈ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

## గర్భాశయ క్యాన్సర్ టీకాను ఉచితంగా అందించనున్న హీరో మహేశ్ బాబు ఫౌండేషన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు సూపర్ స్టార్ మహేశ్ బాబు ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తోన్న విషయం తెలిసిందే. మహేశ్ బాబు ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అయితే, ఈ సంఖ్య సోమవారంతో 4,500 దాటినట్లు ఆంధ్రా హాస్పిటల్స్ ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఘట్టమనేని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్నారు. తమ అభిమాన హీరో చేస్తున్న సమాజ సేవ పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అటు మహేశ్ బాబు అర్ధాంగి నమ్రతా శిరోద్కర్ ఏపీలో మదర్స్ మిల్క్ బ్యాంక్ తో పాటు బాలికలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ టీకాను అందించే కార్యక్రమాన్ని తాజాగా ప్రారంభించారు. మహేశ్ బాబు ఫౌండేషన్ పిల్లల హార్ట్ ఆపరేషన్లను కొనసాగిస్తుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

## ఐక్యరాజ్యసమితిలో హిందీకి ప్రాధాన్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఐక్యరాజ్యసమితిలో హిందీ భాష వినియోగాన్ని ప్రోత్స హించే ప్రక్రియ వేగంగా కొనసాగుతున్నదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారతీయ రాయబారి కార్యాలయ ప్రధాన అధికారి పర్వతనేని హరీష్‌తో న్యూయార్క్‌లోని ఆయన కార్యాలయంలో సమావేశయ్యారు. హిందీ వినియోగానికి సంబంధించిన అనేక అంశాలను వీరిరువురు చర్చించారు. ఐక్యరాజ్యసమితి నుంచి హిందీలో వార్తలను ప్రసారం చేయడంతో పాటు హిందీ భాషను మరింత మందికి చేరువ చేసే ప్రాజెక్టును మరో 5 సంవత్సరాల పాటు పొడిగించేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారత్ ప్రతి ఏడాది ఛ13 కోట్లు అందజేస్తుందని, ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా కొనసాగుతోన్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఒక ప్రత్యేక యాప్ ద్వారా మరింత బలోపేతం చేయాలని యోచన జరుగుతోందని తెలిపారు. ఆచార్య యార్లగడ్డ మాట్లాడుతూ, విదేశాంగమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించిన తొలి నేత అని, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కూడా హిందీలో ప్రసంగించారని గుర్తుచేశారు. అలాగే, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సమయంలో వివిధ దేశాధినేతలతో హిందీలోనే చర్చలు జరువుతున్నారని తెలిపారు.

# అమరావతిలో బిట్స్ స్పోర్ట్స్ యునివర్శిటీ

**● విశాఖలో డిప్ టెక్ వర్సిటీ ● కనిగిరిలో ట్రిపుల్ ఐఐటి ● ఎడ్యుకేషనల్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం ● అసెంబ్లీలో ప్రకటించిన మంతి నారా లోకేష్**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో పేరెన్నికగన్న బిట్స్ ను అమరావతిలో ఏర్పాటుకు 70 ఎకరాలు కేటాయిస్తూ ఇటీవల కేబినెట్ ఆమోదించామని, త్వరలోనే అక్కడ ఆ వర్శిటి తన కార్యకలపాలు ప్రారంభించనుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. టాటా గ్రూప్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాసు, యూనివర్సిటీ ఆఫ్ టోక్యోతో కలిసి డీప్ టెక్ యూనివర్సిటీ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను, వర్శిటీలను ఎపికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు-2025ను నేడు మంత్రి నారా శాసనసభలో ప్రవేశపెట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, . దేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను కేంద్రప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. వివిధ ఫారిన్ వర్సిటీల క్యాంపస్ లను రాష్ట్రానికి రప్పించాలన్నది సభ్యుల మనోగతంగా మంత్రి పేర్కొన్నారు. 2016లో ప్రైవేటు వర్సిటీల చట్టం తేవడం జరిగిందని, గత ప్రభుత్వం దీనికి 5 సవరణలు చేసిందన్నారు. అవి యూజీసీ గైడ్ లైన్స్ కి విరుద్ధంగా ఉన్నాయన్నారు. గ్రీన్ ఫీల్డ్ వర్సిటీ ఏర్పాటు చేయాలంటే టాప్-100 గ్లోబల్ వర్సిటీతో జాయింట్ డిగ్రీ ఉండాలని నిబంధన విధించారు. ఈ విషయంలో యూజీసీ నిబంధనలు వేరుగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పూర్తిస్థాయిలో చర్చించి, ఆ చట్టాన్ని సవరించాల్సి ఉందన్నారు. విశాఖలో ఏఐ వర్సిటీ, అమరావతిలో స్పోర్ట్ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో పలు ప్రైవేటు వర్సిటీలు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డుతో చర్చలు జరువుతున్నాయని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఏఎంఈ వర్సిటీ ఫిలిప్పీన్స్ ఆసక్తి కనబర్చాయని చెప్పారు. ఇతర వర్సిటీల ప్రతినిధులు కూడా చర్చలకు వస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున ప్రైవేటు రంగంలో భారత్ లో టాప్ వర్సిటీలతో పాటు విదేశీ యూనివర్సిటీలను ఏపీకి తెచ్చేవిధంగా ప్రోత్సహిస్తామని మంత్రి లోకేశ్ అన్నారు. కేవలం అమరావతి, విశాఖపట్నంకే కాకుండా అన్నిప్రాంతాలకు తెస్తామన్నారు. ఇన్సెంటివ్ లు అధికంగా ఇచ్చి రాయలసీమకు కూడా వర్సిటీలు రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కనిగిరి ప్రాంతానికి ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీని 2022లో ఎటువంటి శాంక్షన్ పోస్టులు లేకుండా ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనివల్ల ప్రొఫెసర్లు, సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతానికి దాతలు కూడా ముందుకు వస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన మెకానిజం ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీని కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ విద్యకు ప్రాధాన్యత నిస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానంగా ఉన్నత విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. 2016లో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు ఒక ప్రత్యేక చట్టాన్ని ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో విశాఖపట్నానికి సెంచురియన్ వర్సిటీ మంజూరు చేసి, 75 ఎకరాలు, 4.75లక్షల చదరవు అడుగుల్లో భవనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. 23 ప్రోగ్రామ్ లలో 133 మంది అధ్యాపకుల ద్వారా 2,550 మంది విద్యార్థులు అక్కడ శిక్షణ పొందుతున్నారని చెప్పారు. దీనికి అనుబంధంగా 8 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, 3 ఇంక్యుబేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ఇందుకు సంబంధించిన ట్రస్ట్ పరిధి ఒడిశాలో ఉండటంతో కొన్ని పాలనాపరమైన సమస్యలను వారు ఎదుర్కోవాల్సి వచ్చిందని, సకాలంలో నిధులు వారికి రాలేదని తెలిపారు. ఈ వర్సిటీ అభివృద్ధికి స్పాన్సరింగ్ బాడీగా ఏపీలో అనుమతి ఇవ్వాలని, ఇన్కం ట్యాక్స్ సీయూటీఎఫ్ ఏపీ కింద ఉంచాలని కోరారు. వర్సిటీలకు సంబంధించి సవరణ చేయాలంటే శాసనసభ, మండలికి మాత్రమే అధికారం ఉందన్నారు. అందుకే ఈ సవరణ బిల్లు ప్రతిపాదిస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## అప్పుడు జగన్ చేసిన తప్పే ఇప్పుడు
# చంద్రబాబు చేస్తున్నారు : షర్మిల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల ఏపీలోని కూటమి ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా పేరును తిరిగి వైఎస్సార్ కడప జిల్లాగా మార్చడం, కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరును తొలగించడం తెలిసిందే. దీనిపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో స్పందించారు. సీఎం చంద్రబాబు తీరు అత్త మీద కోపం దుత్త మీద చూపినట్టుగా ఉందని విమర్శించారు. అప్పుడు జగన్ చేసిన తప్పే నేడు చంద్రబాబు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ అధికారంలో ఉండగా స్వర్గీయ ఎన్టీఆర్ పేరు మార్చి వైసీపీ ప్రభుత్వం అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహానేత వైఎస్సార్ పేరు చెరిపి ప్రతీకారం తీర్చుకుంటోందని ఆరోపించారు. తద్వారా చంద్రబాబు ప్రభుత్వం కోట్లాది మంది తెలుగు ప్రజల హృదయాలను గాయపరిచిందని తెలిపారు. వైఎస్సార్ జిల్లాను తిరిగి వైఎస్సార్ కడప జిల్లా పేరుతో సవరించడంలో అభ్యంతరం లేకపోయినా... కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరును తీసెయ్యడాన్ని ఖండిస్తున్నాం.

## విజయసాయికి మరోసారి
# సీఐడీ నోటీసులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రాజకీయాలకు గుడ్ బై చెప్పేసినా మాజీ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిని పాత కేసులు వెంటాడుతున్నాయి. గతంలో కాకినాడ పోర్టు వాటాల బదిలీకి యజమానుల్ని బెదిరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డిని ఇప్పటికే ఓసారి విచారించిన సీఐడీ అధికారులు.. మరోసారి విచారణకు రావాలని ఇవాళ నోటీసులు పంపారు. దీంతో సాయిరెడ్డి మరోసారి విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమవుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాకినాడ పోర్టు యజమాని కేవీరావును బెదిరించి తన బంధువులకు వాటిని రాయించుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డిని ఈ నెల 25న మరోసారి విచారణకు రావాలని సీఐడీ నోటీసులు పంపింది. కాకినాడ పోర్టుతో పాటు సెజ్ వ్యవహారంలోనూ ఆయన్ను ప్రశ్నించాల్సి ఉందని సీఐడీ తెలిపింది. ఈ వ్యవహారంలో విజయసాయిరెడ్డితో పాటు మొత్తం ఆరుగురిపై సీఐడీ కేసు నమోదైంది. దీనిపై గతంలో విచారణకు హాజరైన విజయసాయిరెడ్డిని సీఐడీ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. అయితే విచారణ తర్వాత అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని చెప్పి పంపారు. అలాగే ఈ విచారణలో విజయసాయిరెడ్డి కాకినాడ పోర్టు వాటాల వ్యవహారంతో తనకు అస్సలు సంబంధం లేదని, దీనికి కర్త, కర్మ, క్రియ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డేనని సీఐడీకి చెప్పారు. ఈ విషయం విచారణ తర్వాత బయటికి వచ్చి మీడియాతో కూడా వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈసారి విచారణలో సాయిరెడ్డి ఎవరెవరి పేర్లు బయటపెట్టబోతున్నారనేది ఉత్కంఠ రేపుతోంది.

## తక్కువ ద్రవ్యోల్బణం నమోదవుతున్న రాష్ట్రాలలో
# నాలుగో స్థానంలో ఏపీ

**● మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల కమిటీ సమావేశం ● హాజరైన నాదెండ్ల, అచ్చెన్నాయుడు, పయ్యావుల, సత్యకుమార్ ● అధికారులకు దిశానిర్దేశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ సచివాలయంలో మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందం సమావేశమైంది. ఈ సమావే శానికి రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రులు వివరించారు. జాతీయ సగటు 3.61% కంటే ఆంధ్రప్రదేశ్ ద్రవ్యోల్బణం రేటు 2.44% తక్కువగా ఉన్న విషయాన్ని వారు ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా తక్కువగా ద్రవ్యోల్బణం నమోదవుతున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉందని వెల్లడించారు. వరుసగా 3 నెలలు జాతీయ సగటు కన్నా రాష్ట్ర ద్రవ్యోల్బణం తక్కువగా నమోదు అవుతోందని స్పష్టం చేశారు. ఇక, రాష్ట్ర వ్యాప్తంగా 154 మండల కేంద్రాలు, 151 రైతు బజార్ల నుంచి ప్రతిరోజు సీపీ యాప్ ద్వారా ధరలను సేకరించి వాటిపై విశ్లేషణ చేస్తున్నట్లు అధికారులు మంత్రులకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13 జిల్లాలకు ఉన్న ధర నివేదిక కేంద్రాలను 26 జిల్లాలకు పెంచేలా ఏప్రిల్ నుంచి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలను ఎప్పటికప్పుడు సమీక్షించి, వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. వస్తు రవాణా చార్జీలలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు రవాణా శాఖ వారు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బియ్యం, కందిపప్పు, వంట నూనె, టమాటా, ఉల్లిపాయల ధరల స్థిరీకరణపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ధాన్యంపై మార్కెట్ రుసుము రెండు శాతం నుంచి ఒక శాతం తగ్గించేందుకు. క్యాబినెట్ ఆమోదానికి నివేదిక తయారు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. తృణధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు, రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# కోకో రైతు దిగాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కోకో పంటకు ధర లేక రైతులు కుదేలవుతున్నారు. గతేడాది కిలో వెయ్యి రూపాయలు పలకగా ప్రస్తుతం రూ.600కు పడిపోయింది. కోకో గింజలు కొనుగోలు చేసే కంపెనీలు సిండికేటై రైతులకు సరైన ధర దక్కకుండా చేస్తున్నాయి. తమకు అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న ధర అందేలా చూడాలని రైతులు రోడ్డెక్కి గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. గతేడాది పలికిన ధరకు, ప్రస్తుత ధరకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరిలో 50 వేల ఎకరాల్లో కోకోను సాగు చేశారు. కోకో గింజలను చాక్లెట్, కేకులు వంటివాటి తయారీలో అధికంగా వినియోగిస్తున్నారు. కొబ్బరి, పామాయిల్ తోటల్లో అంతర్ పంటగా కోకోను సాగు చేస్తున్నారు. ఎకరా కొబ్బరి తోటలో 180 నుంచి 240 మొక్కలు, పామాయిల్ తోటలో 150 మొక్కలు వరకూ నాటుతారు. ఒక ఎకరాలో సాగుకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరాకు రెండున్నర క్వింటాళ్ల నుంచి నాలుగు క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తోంది. జనవరి నుంచి జూన్ వరకూ కోకో సీజన్ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం కోకో సీజన్ ముమ్మరంగా సాగుతోంది. పాత, కొత్త పంట మొత్తం వెయ్యి టన్నుల వరకూ రైతులు వద్ద ఉన్నట్లు సమాచారం. గతేడాది అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కిలో కోకో గింజలకు వెయ్యి రూపాయలు ధర పలికింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో కిలో ధర రూ.900 ఉంది. రైతుల నుంచి రూ.600కు మించి కంపెనీలు కొనుగోలు చేయడం లేదు. అంతరాజ్జీయ మార్కెట్ ధరతో పోలిస్తే రైతులు కిలోకు దాదాపు రూ.300 వరకూ నష్టపోతున్నారు. ఎకరాకు దాదావు రూ. 70,000 నష్టపోతున్నారు. దాదావు 20 కంపెనీలు, ట్రేడర్స్ రైతుల నుంచి కోకో గింజలను సేకరిస్తున్నారు. కంపెనీలన్నీ సిండికేట్‌గా మారి రైతులకు ధర దక్కకుండా చేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో పంటకు ధర అమలు చేయాలని గత కొన్ని రోజులుగా రైతులు ఆందోళనలు చేస్తున్నారు. జిల్లా మొదలుకుని రాష్ట్ర స్థాయి అధికారుల వరకూ అందరినీ కలిసి తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఏ ఒక్క అధికారి వారి మొరు ఆలకించలేదు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కంపెనీల సిండికేట్‌ను అరికట్టి అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ధర అందేలా చర్యలు తీసుకోవాలని కోకో రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# థాంక్యూ సీఎం... బీసీ బిల్లు చారిత్రాత్మకం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్య ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును తీసుకువచ్చి అసెంబ్లీలో ఆమోదింపజేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల తరఫున బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ నేతృత్వంలో ముఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా అసెంబ్లీలో బీసీ సంఘాలు,ప్రజా సంఘాలతో అసెబ్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని శాలువాలతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణనను చట్టబద్ధం చేయడం బీసీ రాజ్యాధికార సాధనకు తొలిమెట్టు అని దాసు సురేష్ పేర్కొన్నారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లును '9 'వ షెడ్యూల్లో చేర్చటానికి అవసరం అయిన రాజ్యాంగ సవరణను సాధించటానికి త్వరలోనే బీసీరాజ్యాధికార సమితి క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన యువ నాయకత్వ కమిటీలను కలువుకొని ఢిల్లీలో భారీ బహిరంగ ధర్నాను నిర్వహించనున్నామని తెలిపారు.

జల్లికట్టు వివాదంపై తమిళనాడులో పార్టీలకు అతీతంగా సంఘాలు, సమాజం ఉద్యమించిన విధంగా బీసీల రిజర్వేషన్ల పెంపును ఆకాంక్షించే ప్రతి రాజకీయ పార్టీ ఇందుకు అనుగుణంగా వ్యవహరించే విధంగా తమ వ్యూహాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు.

బీసీ రిజర్వేషన్ల పెంపుకు అడ్డుపడే పార్టీలను వ్యక్తులను బీసీ ద్రోహులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బండారు పద్మావతి, తాళ్ల భాగ్యలక్ష్మి గారు,అచ్చ నాగమణి, గుండె నగేష్, మారేపల్లి లక్ష్మణ్, గూడూరు తిరుపతి, ప్యారసాని దుర్గేష్, జ్యోతి, శారద, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాలు రాజకీయం చేయ్యొద్దు..

**● రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన ● చట్టబద్ధత కల్పించాలి ● తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలి**

**● దళితులకు అండగా ఉంటాం ● అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేశాం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ఈ కుల గణన సర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఉద్ఘాటించారు. ఇందులో తాము భాగస్వాములవడం గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంతడ్డి పేర్కొన్నారు. పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంతడ్డి ఇవాళ(మంగళవారం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంతడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చిన గంటలోనే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పామని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అనేక నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు.

**రాహుల్ గాంధీ హామీ మేరకు కులగణన..**

ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్దేనని ముఖ్యమంత్రి రేవంతడ్డి చెప్పారు. షమీమ్ అక్తర్ నివేదికను మార్చకుండా ఆమోదించామని గుర్తుచేశారు. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించిందని తెలిపారు. 59 కులాలు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు. ఎవరూ అడక్కముందే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ కులగనన ఆలోచన వచ్చిందని అన్నారు. 2011 తర్వాత ఇప్పటి వరకు కేంద్రం జనాభా లెక్కలు చేయలేదని అన్నారు.బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు.

**చట్టబద్ధత కల్పించాలి..**

ఆయనకు కృతజ్ఞత సభ పెట్టాలి. రాహుల్ గాంధీకి పది లక్షల మందితో కృతజ్ఞత సభ పెట్టండి. పరేడ్ గ్రౌండ్లో ఈ సభ ఏర్పాటు చేయాలని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని అన్నారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే నిర్వహించుకున్నామని చెప్పారు. అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తర్వాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్లో కుల గణన సర్వే పూర్తి చేశామని సీఎం రేవంతడ్డి వెల్లడించారు.

**తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలి..**

మొదటి విడతలో కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం రెండో విడతలో అవకాశం కల్పించాం. ఏ పరీక్షలోనైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కుల గణన సర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది బీసీలే. ఈ కులగణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది. ఈ కులగణన పునాది లాంటిది.. ముందు అమలు చేసుకుని తర్వాత అవసరాన్ని బట్టి సవరణలు చేసుకోవచ్చు. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని అనుకునే వారి ట్రాప్లో పడకండి. ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరే. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్నవారవుతారు. మీ హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించండి. నేను మీకు మద్దతుగా నిలబడతా. గొర్రె కసాయిని నమ్మినట్లు బీసీ సంఘాలు పోయి సర్వేలోనే పాల్గొనని వారి మద్దతు అడుగుతున్నారు. సర్వే చేసింది మేము , జనాభా లెక్కలు తేల్చింది మేము. కొందరు వెళ్లి సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కలుస్తున్నారు. సర్వేకు సహకరించని, సర్వేలో పాల్గొనని పార్టీలు మీకు మద్దతు ఇస్తాయా అని సీఎం రేవంతడ్డి ప్రశ్నించారు.

**దళితులకు అండగా ఉంటాం..**

సుదీర్ఘమైన వర్గీకరణ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న చారిత్రాత్మకమైన సందర్భం ఇదని చెప్పారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. 1960లోనే ఉమ్మడి రాష్ట్రంలో దామోదరం సంజీవయ్య లాంటి దళితుడిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తుచేశారు. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ నియమించిందని తెలిపారు. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా కొనసాగిందని అన్నారు. బిల్లు ఆమోదానికి సహకరించిన అందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



**అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేశాం..**

మేం అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా న్యాయవాదితో సుప్రీంకోర్టులో మన వాదనలు వినిపించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మానం చేశాం. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. న్యాయనిపుణులను సంప్రదించి వన్మెన్ కమిషన్ను ఏర్పాటు చేశాం. వన్మెన్ కమిషన్ ఇచ్చిన నివేదికను తూచ తప్పకుండా ఆమోదించాం. 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి పంచాం. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తాం. వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ సమర్థిస్తున్నారు. 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం. రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నా ఇందిరమ్మ రాజ్యంలో మీకు అన్యాయం జరగదు. రిజర్వేషన్లను పెంచి వాటిని అమలు చేసే బాధ్యత మేం తీసుకుంటాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం..

**● 30 ఏళ్ల కల సాకారం ● 3 గ్రూపులుగా వర్గీకరణ..**

**● వర్గీకరణ ఎందు కోసం.. ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. నిన్న వైద్యారోగ్య శాఖ మంత్రి బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మంగళ వారం ఆ బిల్లును శాసన సభ ఆమోదించింది.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**3 గ్రూపులుగా వర్గీకరణ.. :** రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టుకుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది.

**వర్గీకరణ ఎందు కోసం.. :** 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటుందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మందా క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు.. 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారు అని అన్నారు.



# కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదా!

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదని అన్నారు. అందుకే చర్చలేని సమయంలో, బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని చెప్పారు. ఇవాళ(మంగళవారం) హనుమకొండలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రులు పాల్గొన్నారు. దేవాదుల ఫేస్-3 పంప్హౌస్ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని తెలిపారు. కమీషన్ల కోసం,శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దానికంటే రైతులు ఎక్కువ సాగుచేశారని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాలకంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చామన్నారు. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళ్తామని అన్నారు. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే రెతులకు ఈ స్థితి వచ్చేది కాదని తెలిపారు. అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

రేవు బడ్జెట్ సమావేశాలు ఉన్న కారణంగా ఇవాళే దేవాదుల పంప్ హౌస్ ప్రారంభించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దేవాదుల ఫేస్-3 పంప్హౌస్లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూజలు మాత్రమే చేశారు. సాంకేతిక కారణాలతో పంపు ఆన్ చేయలేక పోయామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాత్రి పొద్దుపోయాకనైనా పంపు ఆన్ చేస్తామని తెలిపారు. ఎంత రాత్రయినా వరంగల్లోనే ఉంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉందని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ఉండేందుకే వెంటనే ఫేజ్-3లో పంపులు స్విచ్చాన్ చేశామని అన్నారు. పంటలకు ఇబ్బంది ఉన్న స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గాలకు ఒక పంపుతో నీరందిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే వచ్చాం...కానీ సాంకేతిక కారణాలతో పంపు ఆన్ చేయలేక పోయాం...ఎంత లేటైనా ఆన్ చేసి వెళ్తామని తెలిపారు. 18నెలల్లో దేవాదుల పెండింగ్ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# బిసి బిల్లులో ఎంబీసీల వాటా తేల్చండి

**పొన్నంకు విజ్ఞప్తి చేసిన ఎంబీసీ నేత బంగారు నరసింహ సాగర్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎంబీసీలు ఎంత వెనుకబడిన కులాలను ఈ సమాజ నిర్మాతలం కానీ మా ఎదుగుదల మా కులాల నిర్మాణం ఎంతో వెనుకబడి ఉంది విద్యా ఉద్యోగం ఉపాధి రాజకీయ అన్ని విధాల ఎంబీసీ డిఎన్టి కులాలు అత్యంత వెనుకబడి ఉన్నారు అందుకే మమ్మల్ని ఎంబీసీలు అని గత ప్రభుత్వం గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది అయినా దానివల్ల ఒరిగిందేమీ లేదు. కావున మా సాధారణమైన హక్కులు అత్యంత వెనుకబడిన కులాలను మరియు గుర్తింపు లేని కులాలను ఎంబీసీ కమిషన్ ద్వారా గుర్తించి చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలు అందేటట్లు ఎంబీసీడీ కులాలకు చట్టపద ద్వారా విసులుబాటు కల్పించాలి, ఎంబీసీ కమిషన్ ఏర్పాటు చేయాలి తద్వాన ఎంబీసీలకు చెడ్డ బాదల గుర్తింపు తీసుకురావాలి, రాజకీయ స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ రాజకీయ పదవులలో ఎంబీసీ కులాలకు అవకాశం కల్పించాలి, ప్రస్తుతం ఉన్న ఎంబీసీ కార్పొరేషన్ మరియు ఫెడరేషన్లకు 10000 కోట్ల రూపాయలు కేటాయించాలి. ఈ సాధారణమైన మా హక్కులను ముఖ్యమంత్రి గారితో చర్చించి బీసీల్లో ఉన్న దాదాపు 90 శాతం కులాలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నాయి కావున తమరు చొరవ చూపి ఇట్టి మా సాధారణమైన డిమాండ్లను పరిష్కరించవలసిందిగా ఎంబిసిడిఎన్టి సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి తెలియపరచగా వారు సానుకూలంగా స్పందించి నా వంతు కృషి చేస్తా అని తెలియపరిచారు అదేవిధంగా బిజెపి ఎమ్మెల్యే పైల్ శంకర్ గారిని కూడా కలిసి మాకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. దీనిపై మంత్రి ఎంబిసీలపై ఉద్దేశించి స్పందిస్తూ సానుకూలంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**పార్లమెంట్లో బీసీల సమస్యలపై**

# తెలంగాణ ఎంపీలు చర్చ

న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: బీసీల సమస్యలపై పార్లమెంట్ సమావేశాల్లో ఇవాళ మంగళవారం చర్చ జరిగింది. ఈ సమావేశానికి ఎంపీలు ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, ఈటల రాజేందర్, వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33శాతం రిజర్వేషన్లో బీసీ మహిళలకు 50శాతం సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళ సబ్ కోటాకు రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలని ఎంపీలు కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ మహిళలకు సబ్ కోటా బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని ఎంపీలు డిమాండ్ చేశారు.

కాగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. కులగణన సర్వే ప్రకారం ఎస్సీ, ఎస్టీ జనాభా 27.88 శాతమే ఉంది. అంటే వారికి స్థానిక సంస్థల్లో 27 నుంచి 28 శాతం వరకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం బీసీలకు 22 నుంచి 23 శాతం రిజర్వేషన్ మాత్రమే దక్కే అవకాశం ఉంది. బీసీ జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ పెంచాలంటే పార్లమెంటులో చట్ట సవరణ చేయడంతో పాటు 9వ షెడ్యూల్లో పేర్కొనాల్సి ఉంటుంది.

# బీసీ బిల్‌కు ధన్యవాదాలు

**● పార్లమెంట్ లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలి ● జక్కని సంజయ్ ఆధ్వర్యంలో డిల్లీలో ఆమరణ దీక్ష ● బీసీ ఆజాది ఫెడరేషన్ నిర్విరామ పోరాట ఫలితమే బీసీ బిల్లు**

**● బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికల భాస్కర్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్ల పెంచుతూ చట్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, బిల్లుకు మద్దతు పలికిన రాజకీయ పార్టీలకు ధన్యవాదాల తెలువుతున్నమని బీసీ ఆజాది ఫెడరేషన్ కుడికల భాస్కర్ అన్నారు, ఈరోజు కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత ఏడాదిన్నర కాలంగా బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్విరామ పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కులగనణ చేపట్టి, బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్ల కోసం బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలువుతున్నామని అన్నారు, బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి పార్టీకి కృతజ్ఞతలు తెలువుతున్నట్లు ప్రకటించారు, కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించకుండా పార్లమెంట్లో ఈ బిల్లును ఆమోదింపజేసి 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించి బీసీలకు మేమెంతో మాకంత వాటాను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు, లేనిపక్షంలో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కుల గణన, తెలంగాణ రాష్ట్ర బీసీ బిల్ ఆమోదం కోసం ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు, గతంలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేపట్టిన ఆమరణ దీక్ష కార్యక్రమం వలన ఒత్తిడి జరిగి రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను చేపట్టిందని, బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్విరామ నీరసల



కార్యక్రమాల వలన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు, రాష్ట్రంలో బీసీ కమిషన్ ఏర్పాటు, కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడిగా బీసీ కి అవకాశం ఇవ్వడం, బిఆర్ఎస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్షనేతగా బీసీకి అవకాశం ఇవ్వడం, ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు అవకాశాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు, విరోచిత పోరాటంతో ప్రాణ త్యాగానికి సిద్ధపడి ఆమరణ దీక్ష చేసి ప్రభుత్వాన్ని కదిలించి నేడు బీసీ బిల్ కు కారకుడైన బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఉద్యమ స్ఫూర్తికి యువ్వాతు బీసీల పక్షాన ధన్యవాదాలు తెలువుతున్నామని అన్నారు.

# సీఎంకు సగర సంఘం ధన్యవాదాలు

**● న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని ముఖ్యమంత్రికి రాష్ట్ర కమిటీ వినతి ● సానుకూలంగా స్పందించిన సిఎం**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్య, ఉద్యోగ రంగంలో 42 శాతం బిసి లకు రిజర్వేషన్‌లు కల్పిస్తూ అసెంబ్లీ లో బిల్లును ప్రవేశపెట్టి తీర్మానం ఆమోదించడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి రాష్ట్ర సగర సంఘం సన్మానం చేసి అభినందిస్తూ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసింది. సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర లు మంగళవారం అసెంబ్లీ లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిసి సంఘం నాయకులు, బిసి కుల సంఘాల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి బిసి బిల్లు పై ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర లు ముఖ్యమంత్రికి సగరుల జీవనస్థితిగతులపై వివరిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. గత నెల 25వ తేదీన పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయారు. ముఖ్యమంత్రి అందుకు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే మీకు రిప్లై వస్తుందని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# హెచ్‌సియు భూముల జోలికి వస్తే ఊరుకోం

**● రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తాం**

**● బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ అధ్యక్షులు అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మంగళ వారం అసెంబ్లీ ముట్టడికి బీజేవైఎం బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ పిలువునిచ్చిన సందర్భంగా భారీ ఎత్తున బీజేవైఎం నాయకులు కార్యకర్తలతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ తెలంగాణాలో మార్పు రావాలి అంటే- కాంగ్రెస్ రావాలని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములు అమ్ముకుంటూ కమిషన్లు తింటున్నాడు అన్ని పేర్కొనడం జరిగింది. గచ్చిబౌలిలోని సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టడాన్ని వెంటనే నిలిపివేయాలని బిజెవైఎం డిమాండ్ చేస్తుంది అన్ని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ భవనాలకు సొంతంగా కట్టించే దమ్ము లేదు కానీ ప్రభుత్వ భూములు అమ్ముకుంటూ ఢిల్లీకి సూట్ కేసులు మోయడానికి మాత్రం రేవంత్ రెడ్డి గారు ముందుంటారు అన్ని పేర్కొన్నారు.

ముల్కీ రూల్స్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి ఆనాడు కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించడం జరిగింది అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 2300 ఎకరాల స్థలాన్ని యూనివర్సిటీకి కేటాయిస్తే ఆనాడు రాళ్లు గుట్టలు చెట్లు జంతువులతో ఉన్నటువంటి స్థలం దినదిన అభివృద్ధి చెందుతూ ఈరోజు హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రపంచంలోనే ప్రఖ్యాతి కలిగిన యూనివర్సిటీగా ఈ దేశంలో టాప్ ఫోర్త్ ర్యాంక్ యూనివర్సిటీగా పేరు పొందిందన తెలంగాణకే తలమానికం అలాంటి యూనివర్సిటీ స్థలాన్ని వేలం వేసి వెంచర్ చేసి రియల్ ఎస్టేట్ మాఫియా కు కట్టబెట్టాలని ఆ తద్వారా ఆదాయం పొందాలని రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను బీజేవైఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు నిర్వహించడం జరుగుతుంది. దాంట్లో భాగంగా ఈరోజు అసెంబ్లీ ముట్టడి చేసినటువంటి బిజెపి యువమోర్చా నాయకులను పిడుగులు బుద్ధి అనేక పోలీస్ స్టేషన్లో తిప్పుతూ అరెస్టు చేయడం సిగ్గుచేటు..

గతంలో సర్కార్ యూనివర్సిటీ స్థలాన్ని కట్టబెట్టడం రోడ్డు వేయడం లాంటి కార్యక్రమాలు చేసింది ఈనాడు అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి వచ్చి ఫుట్బాల్ ఆడి ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి స్థలాన్ని చూసి ఈరోజు కబ్జా చేయడానికి పన్నాగం పందుతున్నాడు దీన్ని ముమ్మాటికి బిజెపి వ్యతిరేకిస్తుంది. . రాష్ట్రంలో యూనివర్సిటీలను వసతులను గాలికి వదిలేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వంచే నడుస్తున్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీలను భూములను కొల్లగట్టేయత్నాన్ని ముమ్మాటికి ఎండగడుతాం అన్ని పేర్కొనడం జరిగింది.... లోపల 220 రకాల పక్షులు 400కు పైన జింకలు 300 కు పైన నెమళ్లు కుందేళ్లు ఇతర వనమూలికలు ఉన్నాయి వాటి అన్నింటితో పాటు న్యాచురల్ గా ఏర్పడినటువంటి మష్రూమ్ రాక్ పీకాక్ లేక్ బఫెలో లేక్ వంటి చెరువులు పొల్యూట్ చేసి లంగ్స్ ఆఫ్ హైదరాబాద్ గా పిలవబడుతున్న నేచర్ ను దెబ్బతీసే కుట్ర రేవంత్ సర్కార్ చేస్తుంది అన్ని తక్షణమే తన నిర్ణయానికి వీనికి తీసుకోవాలి అన్ని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోనాలు చేసి యూనివర్సిటీ భూములను కాపాడుకుంటాం అన్ని



పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, చిత్తరంజన్, కుమార్ యాదవ్, తరుణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గణేష్, సామల పవన్, రాష్ట్ర కార్యదర్శులు ప్రవీణ్, అశోక్, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి అరవింద్, అనిత రెడ్డి, అధికార ప్రతినిధులు శివచంద్రగిరి, కుశాల్ గౌడ్, కోమలి నాయక్, ఇంద్రాప్రియాంక,గోవర్ధన్, రాఘవేందర్, జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శులు అవినాష్, ఆయుష్, శ్రవణ్ రాఘవేందర్ సునీల్ కుమార్, గణేష్, బిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్ తో భారత్ స్నేహహస్తం!

భారత దేశాన్ని అంతర్జాతీయంగా బలపరచడానికి మోది తనదైన మార్క్ తో దూసుకు పోతున్నారు. ఈ క్రమంలో భాగంగా ఈ మార్చ్ 17, 2025 న మోది,న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ తో డిల్లిలో సమావేశమయ్యారు.. 2023 నవంబర్లో న్యూజిలాండ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత క్రిస్టోఫర్ భారత్లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ 17 న సమావేశంలో ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వాణిజ్యం-పెట్టు బడులు, రక్షణ-భద్రత, సౌరశక్తి రంగంలో సహకారం, విద్య-సాంస్కృతిక వికాసం వంటి అంశాలు ప్రాధాన్యం వహించాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొం దించుకోవడానికి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. భారత్-న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ )పై చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయిం చారు. ఈ చర్చలు 2025 చివరినాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2023 లో, భారత్ నుండి న్యూజిలాండ్కు ఎగుమతులు $682 మిలియన్ డాలర్లుగా ఉం డగా, న్యూజిలాండ్ నుండి భారత్కు దిగుమతులు $369 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి రక్షణ రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడానికి ఇరువురు నేతలు అంగీకరించారు. సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధక చర్యల్లో పరస్పర సహకారం అవసరమని గుర్తించారు. పునరుత్పాదక ఇంధనం, ముఖ్యంగా సౌర శక్తి రంగంలో సహకారాన్ని పెంపొందించుకో వాలని నిర్ణయించారు. న్యూజిలాండ్ అంతర్జాతీయ సౌర కూటమిలో చేరాలని నిర్ణయిం చడాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు. విద్య, క్రీడలు, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవాలని ఇరువురు నేతలు అంగీకరించారు. ఇది ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.

భారత్ - న్యూజిలాండ్ మధ్య సంబంధాలు బ్రిటిష్ సామ్రాజ్య కాలం నుండి ప్రారం భమయ్యాయి. రెండు దేశాలు కామన్వెల్త్ సభ్యులుగా ఉండటం వలన, రాజకీయ మరియు ఆర్థిక సంబంధాలు స్థిరంగా కొనసాగాయి. 1950లలో, న్యూజిలాండ్ భారతదేశానికి క్రీడా రంగంలో సహకారం అందించింది, ముఖ్యంగా క్రికెట్ మరియు రగ్బీ వంటి క్రీడల్లో. ఇది రెండు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసింది. భారత్ మరియు న్యూజిలాండ్ మధ్య వాణిజ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాలుగా స్థిరంగా పెరుగు తున్నాయి. ఇరు దేశాలు 11వ జాయింట్ ట్రేడ్ కమిటీ (జే టి సి ) సమావేశాన్ని న్యూజి లాండ్లో నిర్వహించాయి. ఈ సమావేశంలో మార్కెట్ యాక్సెస్, నాన్-టారిఫ్ అడ్డంకులు (ఎన్ టి బి ఎస్ ), శానిటరీ మరియు ఫైటోసానిటరీ (ఎస్ పి ఎస్ ) చర్యలు వంటి ద్వైపాక్షిక వాణిజ్య సమస్యలను చర్చించారు. సేవల రంగంలో సహకారాన్ని పెంపొందిం చడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాల రంగంలో సహకారం గురించి చర్చించారు.

వాస్తవానికి భారత్-న్యూజిలాండ్ అనగానే ఎవరికైనా క్రికెట్ గుర్తుకొస్తుంది. క్రికెట్లో ఇరు దేశాలు పరస్పర సహకారాన్ని చూపించాయి. ఇటీవలి కాలంలో, న్యూజిలాండ్ భారత గడ్డపై టెస్టు సిరీస్లో విజయం సాధించింది, ఇది న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ముఖ్యమైన ఘట్టం. క్లైమేట్ చేంజ్, పునరుత్పాదక ఇంధనాలపై ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. 2020లో, కోవిడ్-19 మహమ్మారి కారణంగా అనేక క్రీడా ఈవెంట్లు రద్దు చేయబడినాయి. భారత్-న్యూజిలాండ్ ప్రొ హాకీ లీగ్ మ్యాచ్లు 2020 మే 23, 24 తేదీల్లో భువనేశ్వర్లో జరగాల్సి ఉండగా, న్యూజిలాండ్ ప్రభుత్వం లాక్డౌన్ మార్గదర్శకాలను అనుసరించి ఈ మ్యాచ్లను రద్దు చేసింది. ఇది క్రీడా ప్రేమికులకు నిరాశ కలిగించింది, కానీ ఇరు దేశాల ప్రభుత్వాలు ఆరోగ్య భద్రతను ప్రాధాన్యతగా తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నాయి. 2021లో, దక్షిణాఫ్రికాలో పుట్టుకొచ్చిన ఒమిక్రాన్ వేరియంట్ ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగించింది. భారత్ సహా అనేక దేశాలు ఈ వేరియంట్ వ్యాప్తిని అడ్డుకోవడానికి కఠిన ఆంక్షలు విధించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం విదేశాల నుండి వచ్చే ప్రయాణికులపై క్వారంటైన్ నిబంధనలు అమలు చేసింది. దీని ప్రభావంగా, ముంబైలో డిసెంబర్ 3 నుండి జరగాల్సిన భారత్-న్యూజిలాండ్ రెండో టెస్ట్ మ్యాచ్పై గందరగోళం నెలకొంది. ప్రేక్షకుల సంఖ్యను 100% నుండి 23%కి తగ్గించడంపై చర్చ జరిగింది. భారత్ - న్యూజిలాండ్ మధ్య ప్రధాన రాజకీయ విభేదాలు లేకపోయినా, క్రీడా ఈవెం ట్లు,ఆరోగ్య సమస్యలపై కొన్నిసార్లు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇవి సాధారణంగా పరస్పర సమ్మతి , ఆరోగ్య భద్రతను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిం చబడ్డాయి. న్యూజిలాండ్లో ఖలిస్థాన్ మద్దతుదారులు ఇటీవల ఆక్లాండ్ నగరంలో రిఫరెం డం నిర్వహించారు. ఈ రిఫరెండానికి న్యూజిలాండ్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం వివాదా స్పదంగా మారింది. ప్రవాస భారతీయులు ఈ చర్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్లో ఖలిస్థాన్ మద్దతుదారులను ఉగ్రవాదులుగా ప్రకటించడంతో, ఇతర దేశాలలో వారి కార్యకలాపాలు భారత్కు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఖలిస్తాన్ అంశం గురించి కూడా ఈ రోజు సమావేశంలో చర్చించారు.

ఈ రెండు దేశాల మధ్య ఉన్న గత సంబంధాలను గమనిస్తే భారత్ మరియు న్యూజిలాండ్ మధ్య సంబంధాలు అనేక దశాబ్దాలుగా స్నేహపూర్వకంగా మరియు సహకారంతో కొనసాగుతున్నాయి. ఈ సంబంధాలు రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, విద్యా రంగాలలో విస్తరించాయి. ఇటీవలి కాలంలో, రెండు దేశాలు వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టాయి.

ఇంకో ముఖ్య అంశాన్ని గమనిస్తే భారత్ చైనాకి చెక్ పెట్టడానికి కూడా న్యూజిలాండ్ తో సత్సంబంధాలు కలిగి ఉండాల్సిన అవసరం ఉంది. ఇండో-పసిఫిక్ ప్రాంతం ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక, భద్రతా రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తోంది. చైనా ఈ ప్రాంతంలో తన ప్రభావాన్ని విస్తరించడానికి ప్రయత్నిస్తోంది. భారత్ , న్యూజిలాండ్ ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛా, తెరువైన సముద్ర మార్గాలను ప్రోత్సహించడంలో సహకరించాయి. ఇది చైనా విస్తరణ విధానాలకు వ్యతిరేకంగా నిలబడటానికి సహకరిస్తుంది. భారత్ - న్యూజిలాండ్ రక్షణ రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడం ద్వారా, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధక చర్యల్లో పరస్పర సహకారం అందించాయి. ఇది చైనా సముద్ర విస్తరణకు ప్రతిస్పందించడంలో భారత్కు సహకరిస్తుంది.

కాంగ్రెస్ పాలనలో భారత్-న్యూజిలాండ్ సంబంధాలు స్థిరంగా ఉండగా, నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఈ సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. వాణిజ్య, రక్షణ, పునరుత్పాదక ఇంధనం, విద్య వంటి రంగాల్లో సహకారం ఇరు దేశాల ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి సహకరిస్తుంది. ఇది భవిష్యత్లో మరింత సుస్థిర సంబంధాలకు దారితీస్తుంది.

మారిషస్ లో అత్యున్నత పురస్కారం , తర్వాత అమెరికా కంప్యూటర్ సైంటిస్ట్ తో ఇంటర్వ్యూ, ఇప్పుడు న్యూజిలాండ్ ప్రధానితో సమావేశంబీ ఇలా వరుస మిత్రపూర్వక సంబంధాలను నిలబెట్టుకుంటూ భారత్ కి బలమైన స్నేహ కూటమిని ఏర్పరుస్తునే శత్రు దేశాల వ్యూహాలు బలంగా తిప్పి కొడుతూ,ఎక్కడ సంయమనం,సామరస్యం కోల్పోకుండా భారత్ ని స్ట్రాంగ్ నేషన్ గా నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నారు మోది. ప్రపంచమంతా కొంత ట్రంప్ వల్ల ఏర్పడుతున్న అనిశ్చితి,తర్వాత వచ్చే తుఫాను ముందు ప్రశాంతత వల్ల గందరగోళంగా ఉన్న తరుణంలో భారత్ ని ఏ దిక్కుకి పరిమితం కాకుండా దేశ ప్రయోజనమే లక్ష్యంగా సాగే దిక్సూచిగా అంతర్జాతీయ యానం చేస్తున్నారు మోది. ప్రపంచానికి మిత్ర బలం ఎప్పటికప్పుడు ప్రదర్శించడం కూడా శత్రుదేశం మదిలో ఉన్న వ్యూహాన్ని ముందే తిప్పే కొట్టే అస్త్రం కూడా. ఈ న్యూజిలాండ్ తో స్నేహహస్తం భవిష్యత్తులో ఎలా ఉపకారిగా మారుతుందో వేచి చూడాల్సిందే!

# కృత్రిమ మేధ సినిమా రంగాన్ని కూడా మింగేస్తుందా?

- అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చినట్టే సినీ రంగంలో కూడా
- సినిమా మేకింగ్లో ఏఐకి పెద్ద ప్రాధాన్యత దక్కే ఆస్కారం
- పూర్తి స్థాయిలో వినియోగిస్తే అనేక మందికి ఉపాధి పోవటం ఖాయం
- సినిమా నాణ్యత పెరిగినా... ప్రేక్షక ఉత్సుకత తగ్గిపోతుంది
- మంత్రముగ్ధత తగ్గి పోవటం కచ్చితమన్నది కొందరి అభిప్రాయం

తేజస్వి
హైదరాబాద్

సినిమా పరిశ్రమ అనేకమందికి జీవనోపాధిగా మారిన రంగం. చిన్న స్థాయి కార్మికుల నుండి అగ్రశ్రేణి నటుల వరకు వేలాది మంది తమ కుటుంబాలను పోషించుకునే మార్గంగా సినిమాను ఎన్ను కోవడం మొదలుపెట్టి చాలాకాలమే అయ్యింది. నటీనటులు ఈ పరిశ్రమకు ప్రాణాధారంగా ఉంటారు. చిన్న పాత్రలు వేసే వారు నుండి అగ్రశ్రేణి హీరోల వరకు అనేకమంది జీవనోపాధి కోసం ఈ రంగాన్ని ఆశ్రయిస్తారు. దర్శకులు, సినిమాకు దిశానిర్దేశం చేస్తూ అనేకమందికి ఉపాధి కల్పిస్తారు. కెమెరామెన్, లైటింగ్ మాస్టర్లు, సెట్ డిజైనర్లు, ఎడిటింగ్ టీమ్, మేకప్ ఆర్టిస్టులు, స్టంట్ మాస్టర్లు, కొరియోగ్రాఫర్లు ఇలా అనేకమంది సినిమా మేకింగ్లో భాగం. వీరం దరికీ సినిమా పరిశ్రమలో పెద్ద ప్రాధాన్యత ఉంది. కథ, స్క్రీన్ప్లే, డైలాగ్ రాసే రచయితలు లేకుండా సినిమా ముందుకు సాగదు. సంగీతం, నేపథ్య గానం సినిమా ప్రాముఖ్యతను పెంచుతాయి. సంగీత దర్శకు లు, నేపథ్య గాయకులు, లిరిసిస్టులు అందరికీ ఉపాధి ఉంటుంది. కొత్తగా ఏర్పడిన విజువల్ ఎఫెక్ట్స్,గ్రాఫిక్స్ విభాగంలో, యానిమేష న్, స్పెషల్ ఎఫెక్ట్స్ ద్వారా సినిమాలకు అత్యుత్తమ దృశ్యాలను అందించేందుకు వేలాది మంది ఇంజనీర్లు, ఆర్టిస్టులు పనిచేస్తున్నారు. సినిమా ప్రొడక్షన్ మాత్రమే కాకుండా, విడుదల తర్వాత డిస్ట్రిబ్యూషన్ , ప్రమోషన్, మార్కెటింగ్, థియేటర్లలో రన్ చేసేందుకు అనేకమంది పని చేస్తారు. ఇదంతా వందల మంది నుండి వేల మంది సమూహంగా పని చేసే పరిశ్రమ.

టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ, ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ఏ ఐ ) ద్వారా అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుం టున్నా యి. సినిమా రంగం కూడా ఇప్పుడు దీనికి మినహాయింపు కాని పరిస్థితుల్లో ఉంది. ఏ ఐ ఆధారిత డీప్ఫేక్ టెక్నాలజీ ద్వారా మ-రణించిన నటులను తెరపై పునరుద్ధరించగలిగే స్థాయికి టెక్నాలజీ ఎదిగింది. దీనివల్ల కొత్త నటులకు అవకాశాలు తగ్గిపోతాయి. ఏ ఐ ఆధారంగా నటుల గొంతును అనుకరించి డబ్బింగ్ చేయగలిగే సాంకేతికత వచ్చేసింది. దీనివల్ల డబ్బింగ్ ఆర్టిస్టులకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయి.

జనరేటివ్ ఏ ఐ ద్వారా కథలు, స్క్రిప్టు సృష్టించే వ్యవస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. రాబోయే రోజుల్లో రచయితల అవసరంతగ్గే అవకా శం ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలో అత్యుత్తమ విజువ ల్ ఎఫెక్ట్స్ సృష్టించగలిగే టూల్స్ రావడంతో, అనేక మంది గ్రాఫిక్ డిజైనర్లు తమ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి.

ఈ కృత్రిమ మేధ వల్ల సినిమా రంగంలో వచ్చే ప్రమాదాలను గమనిస్తే, సినిమాలలో వాడే సాంకేతికత ఎక్కువగా ఏ ఐ ఆధారంగా మారిపోతే, వందల మంది టెక్నీషియన్లు, రచయితలు, డబ్బింగ్ ఆర్టి స్టులు తమ పనులను కోల్పోతారు. దీని వల్ల ఉద్యోగనష్టం కలుగు తుంది. నటుల అనుమతి లేకుండా వారి ముఖాన్ని, గొంతును ఏ ఐ ఉపయోగించడం తక్కువ ఖర్చుతో కూడిన మార్గంగా మారుతుంది. దీని వల్ల నటుల నైతిక హక్కుల ఉల్లంఘన జరుగుత ుంది. మానవీయత, భావోద్వేగాల మేళవింపు లేకుండా కేవలం ఏ ఐ ఆధారంగా సినిమా రూపొందితే, ప్రేక్షకులకు అనుభూతి కలిగించే మంత్రముగ్ధత తగ్గిపోతుంది. దీనితో సినిమా నాణ్యత తగ్గిపోతుంది.

హాలివుడ్ లో సాంకేతికను ఉపయోగించి నటుల రూపాలను లేదా ఏ రకమైన సినిమా కంటెంట్ ను అయినా సరే డిజిటల్ రూపంలో ఉపయోగించకూడదు అనే క్లాజ్ ఉంటుంది వాళ్ళ సినిమా ఒప్పందాల్లో. అది ఏ ఐ అని ప్రత్యేకంగా చెప్పకపోయినా,ప్రస్తుతం ఏఐ ఆధారంగా వస్తున్నా హీరోల బొమ్మలు ,వారి హావభావాలు ,నటన వంటి వాటిని గమనిస్తే అది దీనికి కూడా వర్తిస్తుందనే అనిపిస్తుంది. ఇకపోతే ఎప్పుడో రజనికాంత్ తన అనుమతి లేకుండా తన పేరు,బొమ్మ లేదా తనకు సంబంధించిన దేనినైనా సరే ఆర్థిక ప్రయోజనాలకు వినియోగిస్తే సహించేది లేదని,న్యాయపరంగా దాన్ని ఎదుర్కుంటానని జనవరి 2023 లోనే చెప్పారు. నిజానికి అప్పటికే బాలివుడ్ లో ఎంతోమంది ఇటువంటి వాటిని వ్యతిరేకించినా దక్షిణాదిన దీని గురించి మాట్లాడింది రజని కాంత్ మాత్రమే. దీనిలో ఏ ఐ గురించి ప్రస్తావన లేకపోవచ్చు కాని ఏ ఐ ని ఉపయోగించి హీరోల కృత్రిమ నటనను తయారు చేస్తున్న క్రమంలో దీన్ని ఇప్పుడే అడ్డుకోకపోతే సినిమా రంగం కూడా పూర్తిగా ఏ ఐ చేతుల్లోకి వెళ్ళిపోవచ్చు. నిజానికి దీని వైపు అందరి దృష్టి మళ్ళడానికి కారణం తగ్గుతున్న ఖర్చు.




సినిమా పరిశ్రమను కృత్రిమ మేధ నుండి కాపడుకోవాలంటే కొన్ని చర్యలు తీసుకోవాలి. దీని కోసం నిర్దిష్ట చట్టాలు తీసుకురావాలి. నటుల అనుమతి లేకుండా వారి రూపాన్ని, గొంతును ఉపయో గించకూడదనే చట్టాన్ని ప్రవేశపెట్టాలి. కృత్రిమ మేధ వినియోగంపై నియంత్రణ విధించాలి. అలాగే ఉద్యోగ నష్టాన్ని నివారించే చర్యలు తీసుకోవాలి.

మనుషులను చూసే భావన, కథ సహజంగా మన చుట్టూనే జరుగుతున్న ఒక రకమైన వాతావరణాన్ని సినిమా సృష్టించినట్టు ఏది సృష్టించలేదు. దీన్ని ఎప్పటికి కృత్రిమ మేధ భర్తీ చేయలేదు. ఒక కార్టున్ సినిమాకు, ఏ ఐ సినిమాకు మధ్య ఎమోషన్స్ విషయంలో ఏ మాత్రం తేడా ఉండదు. సినిమా ప్రపంచవ్యాప్తంగా ఒక ఎమోషన్ గా మారిన నేపథ్యంలో ఆ ఎమోషనల్ బాండింగ్ ను మాత్రం ప్రేక్షకులతో ఎప్పటికి కృత్రిమ మేధ సాధించలేదు. మనిషి సృష్టించిన కృత్రిమ మేధ మనిషి స్థానాన్ని ముఖ్యంగా భావోద్వేగ చక్రంలో భర్తీ చేయలేదు. కొంత ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధను ఉపయోగించుకోవడం వల్ల సినిమా రంగం సాంకేతికంగా అభివృద్ధి సాధించే అవకాశాలు ఉండొచ్చు. ఏదైనా కొత్తగా వచ్చిన విషయం మనుషులను ఆకర్షించడం సహజం. అలాగే ఈ కృత్రిమ మేధ తో వస్తు న్న సినిమా హీరోల అలాగే ఇప్పటిక్ వచ్చిన సినిమాలోని సన్నివేశాలను మరలా కృత్రిమ మేధతో మళ్ళి చేయడం కూడా ఇప్పుడు చాలా సాదారణం అయిపొయింది. దీన్ని కూడా ఒక వినోద సాధనంగా భావించినా, ఇప్పటివరకు సినిమా ఇచ్చే వినోదంలో ఉ ండే హ్యూమన్ ఎమోషన్ మాత్రం ఇందులో ఉండదు.. ఇప్పటికే అనేక సినిమాలలో ఏఐ ద్వారా వాయిస్ డబ్బింగ్ చెప్పించే ప్రయ త్నాలు జరిగాయి. ఇప్పటికే జేనసిస్ అనే కృత్రిమ మేధతో రూపొందిన లఘు చిత్రం కూడా వచ్చింది. దీన్ని ప్రయోగంగా ఆహ్వానించా లంటే,దాన్ని ప్రయోగాత్మక సినిమాలకే పరిమితం చేసిబీ మిగిలిన వాటిల్లో ఇప్పటివరకు సాగిన పంథాలోనే నడిస్తేనే ఈ ప్రయోగం వల్ల సినిమా పరిశ్రమను నమ్ముకుని కోటి కలలతో అడుగుపెట్టే సినీ ప్రేమికుల ఆశలు అడియాసలు కాకుండా ఉంటాయి. ఏది ఏమైనా ఇప్పటికే చాలా రంగాలను భయపెడుతున్న ఈ కృత్రిమ మేధ సినిమా రంగాన్ని కూడా మింగేసిన ఆశ్చర్యం లేదు.

# ఉపగ్రహ అంతర్జాలం ప్రయోజనమేనా ?

- ఎలోన్ మస్క్ స్పేస్ఎక్స్తో భారతీయ సంస్థల ఒప్పందాలు
- సాంప్రాయ అంతర్జాలానికి వినూత్న రూపకల్పనలు షురూ
- మారు మూల ప్రాంతాలలోనూ హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం
- అన్ని కమ్యూనికేషన్లకు మధ్యవర్తిగా ఉపగ్రహం
- సెకెనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్స్ట్రీమ్ డేటా వేగం

జనక మోహన రావు దుంగ
8247045230

మన దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అందించడానికి ఈ మధ్య కాలంలో జియో, ఎయిర్టెల్ టెలికాం సంస్థలు ఎలోన్ మస్క్ కంపెనీకి చెందిన స్పేస్ఎక్స్తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయనే వార్తల నేపథ్యంలో అసలు ఈ ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అంటే ఏమిటి ? దీని ఉపయోగాలు, సవాళ్లు గురించి పరిశీలిద్దాం.

**ఉపగ్రహ ఇంటర్నెట్:** డిజిటల్ యుగంలో పట్టణ,మారుమూల కొండ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి ఇంటర్నెట్ కీలకపాత్ర పోషిస్తుంది. మారుమూల ప్రాంతానికి సాంప్రదాయ ఇంటర్నెట్ అందించడం సాధ్యం కాదు. ఇటువంటి ప్రాంతాలకు అంతర్జాలం అందుబాటులోకి తేవడానికి ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అవకాశాన్ని కల్పిస్తుంది. ఇది వినియోగదారులకు ఇంటర్నెట్ సేవలను అందించడానికి భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలపై ఆధారపడే ఒక రకమైన ఇంటర్నెట్ కనెక్షన్. ఈ పద్ధతిలో ఉపగ్రహాల పాత్ర చాలా ముఖ్యమైనది. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహానికి ఇంటర్నెట్ సిగ్నల్ను పంపుతారు. ఈ ఉపగ్రహం భూమిపై నెట్వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (నాక్) అని పిలువబడే ప్రదేశానికి డేటాను ప్రసారం చేయడానికి, స్వీకరించడానికి బాధ్యత వహిస్తుంది. నాక్ అనేది ఇంటర్నెట్ లేదా ప్రైవేట్ నెట్వర్క్కు అనుసంధానించబడి ఉంటుంది. ఒక కాంపాక్ట్ డిష్ ద్వారా డేటా ట్రాన్స్మిషన్, రిసెప్షన్ను అనుమతిస్తుంది. ఇది భూమధ్యరేఖకు 22,300 మైళ్ల ఎత్తులో ఉన్న జియోస్టేషనరీ ఉపగ్రహంతో కమ్యూనికేట్ చేస్తుంది. ఈ సంకేతాలు వినియోగదారుల వద్ద ఏర్పాటు చేయబడ్డ డిష్ ద్వారా మోడెమ్ నుండి కంప్యూటరకు ఇంటర్నెట్ సిగ్నల్స్ అందుతాయి. ఈ ప్రక్రియ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్కు తిరిగి వెళ్లి ప్రతిసారీ పునరావృతమవుతుంది. తద్వారా ఇంటర్నెట్కు చేరుకునే ముందు ఉపగ్రహ డిష్ అనేది కక్ష్యలో ఉన్న ఉపగ్రహం మధ్య అన్ని కమ్యూనికేషన్లకు మధ్యవర్తిగా పనిచేస్తుంది.

**ఉపగ్రహాల పాత్ర:** ఉపగ్రహ ఇంటర్నెట్ సేవ సాధారణంగా వ్యక్తిగత వినియోగదారులకు భూస్థిర ఉపగ్రహాల ద్వారా అందించబడుతుంది. ఇవి సాపేక్షంగా అధిక డేటా వేగాన్ని అందిస్తాయి. కొత్త ఉపగ్రహాలు సెకెనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్స్ట్రీమ్ డేటా వేగాన్ని సాధించడానికి 'క్యు' (కెయు) బ్యాండ్ని ఉపయోగిస్తాయి. అంతరిక్షంలో ఒక నిర్దిష్ట బిందువు వద్ద ఉపగ్రహాన్ని భూమి నుండి కదలకుండా కనిపించే కక్ష్యలో ఉంచుతారు. దీని ఫలితంగా ఉపగ్రహం భూమి చుట్టూ ఒక కక్ష్యను ఖచ్చితంగా 24 గంటల్లో లేదా ఒక రోజులో పూర్తి చేస్తుంది. భూస్థిర ఉపగ్రహాలు ప్రత్యేకంగా భూమి యొక్క భూమధ్యరేఖకు నేరుగా 22,300 మైళ్ల ఎత్తులో ఉంచబడతాయి. ఉపగ్రహం ద్వారా పంపబడిన సమాచారం కాంతి వేగంతో కదులుతుంది. ఇది సెకనుకు 1,86,000 మైళ్ళు. అయితే కక్ష్యలో ఉన్న ఉపగ్రహం భూమి నుండి ఉండే ఈ దూరాన్ని నాలుగు సార్లు ప్రయాణించాలి. అంటే కంప్యూటర్ నుండి ఉపగ్రహానికి, ఉపగ్రహం నుండి నాక్ లేదా ఇంటర్నెట్కు, అక్కడనుండి ఉపగ్రహానికి, చివరకు ఉపగ్రహం నుండి కంప్యూటర్కు తిరిగి వెళ్ళాలి. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని జాప్యం అంటారు. ఇది దాదాపు అర సెకను.

**ప్రయోజనాలు:** సాంప్రదాయ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు అందుబాటులో లేని ప్రాంతాలకు చేరుకోవడం ద్వారా ప్రపంచ ఇంటర్నెట్ కనెక్టివిటీకి మద్దతు ఇచ్చే శక్తివంతమైన సాంకేతికతగా మారింది. ఇది చాలా ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. ఇప్పటివరకు ఇంటర్నెట్ సేవలు అందని మారుమూల, గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ అందిస్తాయి. స్థిర ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు లేకుండా తరచుగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లేవారికి, వ్యాపారాలు, ప్రభుత్వ సంస్థలు, హై స్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్ అవసరమయ్యే వ్యక్తులకు, సమాచార ప్రసారానికి, ప్రభుత్వ సంస్థలను అనుసంధానించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, ఎత్తైన భవనాలు, సాంకేతిక సమస్యల కారణంగా అంతరాయాలకు గురయ్యే భూసంబంధమైన నెట్వర్క్ల మాదిరిగా కాకుండా ఉపగ్రహ కనెక్షన్లు భూమిపై భౌతిక అడ్డంకుల వల్ల ప్రభావితం కావు. సవాలుతో కూడిన వాతావరణాలలో, అత్యవసర సమయాల్లో కూడా నిరంతరాయంగా ఇంటర్నెట్ సదు-పాయాన్ని ఆస్వాదించవచ్చు. ఆర్థిక అభివృద్ధి, విద్య, కమ్యూనికేషన్ను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. స్థిరమైన ఇంటర్నెట్ కనెక్టివిటీ అవసరమైన సముద్ర, విమానయాన పరిశ్రమలలో కూడా ఉపగ్రహ ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది.

**సవాళ్లు పరిమితులు:** ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రధాన లోపాలలో ఒకటి జాప్యం. ఇది వినియోగదారు పరికరం అంతరిక్షంలో ఉపగ్రహం మధ్య డేటా సిగ్నల్లను ప్రసారం చేయడంలో ఆలస్యాన్ని సూచిస్తుంది. ఇది భూసంబంధమైన నెట్వర్క్లతో పోలిస్తే నెమ్మదిగా కనెక్షన్ వేగానికి దారితీస్తుంది. ఇది ముఖ్యంగా ఆన్లైన్ గేమింగ్ లేదా వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి రియల్-టైమ్ కమ్యూనికేషన్ అవసరమయ్యే కార్యకలాపాలపై ప్రభావం చూపుతుంది. పరికరాలు, సేవా ప్రణాళి కల ఖర్చు, సెటప్ చేయడానికి సాధారణంగా ఉపగ్రహ డిష్ పరిక రాలు, ఇన్స్టాలేషన్ ఫీజులు, నెలవారీ సబ్స్క్రిప్షన్, ఖర్చులలో ప్రారంభ



పెట్టుబడి అవసరం. పరిమిత ఆర్థిక వనరులు కలిగిన వ్యక్తులు లేదా వ్యాపారాలకు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మన దేశంలో చాలా ఖరీదైనది కావచ్చు. బ్యాండ్విడ్త్ పరిమితులు, జాప్యం సమస్య లు, వాతావరణ జోక్యం, సిగ్నల్ అంతరాయాలు, వేగ వైవిధ్యాలు, భద్రతా సమస్యలు, గోప్యతా ప్రమాదాలు ఉపగ్రహ ఇంటర్నెట్ యొక్క కీలక సవాళ్లు. ఈ అడ్డంకులు సజావుగా కనెక్టివిటీకి ఆటంకం కలిగిస్తాయి. వాతావరణ జోక్యం, అధిక ఖర్చులు, సైబర్ భద్రతా దుర్బలత్వాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటుంది. సంకేతాలు భూమి, ఉపగ్రహాల మధ్య చాలా దూరం ప్రయాణించాలి. ముఖ్యంగా జియోస్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జియో) ఉపగ్రహాలతో గుర్తించదగిన జాప్యాలు ఏర్పడతాయి. బ్యాండ్విడ్త్ పరిమితులు ఇంటర్నెట్ కనెక్షన్ సామర్థ్యం, వేగాన్ని ప్రభావితం చేస్తాయి. వర్షం, మంచు, ఇతర వాతావరణ పరిస్థితులు సిగ్నల్ ప్రసారానికి అంతరాయం కలిగిం చవచ్చు. దీని వలన సిగ్నల్ నష్టం లేదా డేటా రేట్లు తగ్గుతాయి. ఉప గ్రహ ఇంటర్నెట్కు అవసరమైన పరికరాలు, ఉపగ్రహ డిష్ సంస్థాపనతో సహా ఖరీదైనవి కావచ్చు. ఉపగ్రహాలకు స్పష్టమైన లైన్-ఆఫ్-సైట్ ఉన్న ప్రాంతాలలో ఉపగ్రహ ఇంటర్నెట్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. ఇది జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలలో లేదా అడ్డంకిగా ఉండే భూభాగాలు ఉన్న ప్రాంతాలలో సవాలుగా ఉంటుంది. ఇంటర్నెట్ కోసం వేలాది ఉపగ్రహాలను ప్రయోగించడం వల్ల అంతరిక్ష శిథిలాల గురించి ఢీకొనే అవకాశం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఉపగ్రహాలు జామింగ్, హ్యాకింగ్, ఇతర సైబర్ దాడులకు గురవుతాయి. ఇవి ఇంటర్నెట్ కమ్యూనికేషన్కు అంతరాయం కలిగిస్తాయి.

ఉపగ్రహ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి అయ్యే అధిక వ్యయం కొన్ని కంపెనీల ప్రవేశానికి అడ్డంకిగా ఉంటుంది. ఇవన్నీ వినియోగదారు అనుభవాన్ని ప్రభావితం చేస్తాయి. కార్యాచరణ అడ్డంకులను కలిగిస్తాయి. వీటిని అధిగమించడానికి ఉపగ్రహ ఇంటర్నెట్ యాక్సెస్ను మెరుగుపరచడానికి డిజిటల్ అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వినూత్న పరిష్కారాలు, నియంత్రణ అమరిక సాంకేతిక పురోగతులు అవసరం.

# ఎక్కువమంది పిల్లలను కనటం సరే... పోషణ బాధ్యత ఎవరిది?

చంద్రబాబునాయుడు గారు ఈమద్య ఎక్కువమందిపిల్లలను కనమని చెప్తున్నాడు. ఒకరిద్దరవల్ల వచ్చే లాభనష్టాలు మీకుతెలుసు. ప్రజలకు ఎక్కువమందిని కనమని చెప్పటంలో పరమార్ధమేమిటో .. అయినా ఒకరుకావాలా ఇద్దరుకావాలా , ఇంకాఎక్కువమంది కావాలా అనేది నిర్ణయించ వలసినది ఆడవారు. మహిళలు. 1952 లో కుటుంబనియంత్రణ పాటించండి అనగా ఒకరు లేక ఇద్దరు చాలు అని కెంద్రప్రభుత్వం ప్రకటించింది. ఎక్కువమందిని కంటే పోషణ కూడా ఒక సమస్య కనుక , ముఖ్యంగా దక్షిణభారతంలో కుటుంబ నియంత్రణ బాగా జరిగింది. ఉత్తర భారతం కంటే దక్షిణ భారతం ప్రజలు కొంచం తెలివి కల్లవారు. ఎక్కువమందినికని , వారిభారం దేవునిమీదవెయ్యకుండా మనమె భరించాలి కనుక ఒకరిద్దరితోనే సరిపుచ్చుకుంటున్నారు. అయితే దేశంలో ముస్లింజనాభాపెరిగిపోతుంది , వారిని మించిపోవాలంటే హిందువులుకూడా ఎక్కువమందిని కనండి అని బిజెపి వారు ప్రచారంచేస్తున్నారు. ఈమద్య ఎంపి సీట్లవిషయంలో ఉత్తరభారతంకంటే దక్షిణభారతంలో జనాభాతక్కువగాఉన్నందున , ఇక్కడ ఎంపీల సంఖ్యతగ్గుతుంది కనుక మనంకూడా ఎక్కువమందిని కనాలి అని తమిళనాడుముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటిస్తున్నాడు. చిన్నసందేహం ...చంద్రబాబుగారు పైనపేర్కొన్న రెంటిలో దేన్నిఉద్దేశించి అన్నాడో చెపితేబాగుంటుంది.. ఎక్కువమందినికని వారిని సుఖంగా పోషించేస్తితిలో నేడు సమాజములేదు. మరియెందుకు ఎక్కువమందిని కనాలి ? అన్న నందమూరి తారకరామారావుగారు 12 మందిని , గోరాగారు తొమ్మిదిమందిని కన్నారు. వారి పిల్లలుఅందరు బాగ మంచి పోసిషన్ లోఉన్నారు అంటే , అదిఒక ప్రత్యేక పరిస్తితి. అందరి కి అలాంటి అవకాశాలురావుకదా ! అందరికీఅలాంటి అవకాశాలు కల్పిస్తాముఅంటే మంచిది ..అభ్యంతరముండదు. ఈరొజు ఒకరిద్దరితోనే వారిని మంచిచదువులు చదివించలేక , అమ్మాయికి లక్షలులక్షలు ఇచ్చి పెళ్ళిచెయ్యలేక , అబ్బాయికి ఉద్యోగంలేక , యజమానికి ఆరోగ్యానికి మందులులేక నానా ఇబ్బందులు పడుతుంటే ఒకరిద్దరు చాలు అనాలిగాని , ఎక్కువమందిని కనమని చెప్పటం ఎమిటి ? ఉత్తరభారతంలో కూడా కుటుంబనియంత్రణ సరిగా అమలు జరిగేటట్లు చూస్తే దేశం బాగుపడుతుంది.

నార్నెవెంకటసుబ్బయ్య 9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## విద్యా సంస్థలలో సిసిటివి నిల్వకు వెస్టన్ డిజిటల్ పరిష్కారాలు

విద్యా సంస్థలలో భద్రత మరియు భద్రతను నిర్ధారించడంలో సిసిటివి వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా విస్తృతమైన నిఘా నెట్‌వర్క్‌లతో కూడిన విస్తారమైన క్యాంపస్‌లలో, అంతరాయం లేని రికార్డింగ్, సురక్షితమైన డేటా నిలుపుదల మరియు ఫుటేజ్‌కు శీఘ్ర ప్రాప్యత కోసం ప్రభావవంతమైన నిల్వపరిష్కారాలు చాలా ముఖ్యమైనవి.డబ్ల్యూడి పర్పుల్ ప్రో హెచ్‌డిడిలు నిరంతర 24/7 రికార్డింగ్ డిమాండ్లను తీర్చడానికి రూపొందించబడ్డాయి, అధిక సామర్థ్యం మరియు విశ్వసనీయతను అందిస్తాయి. ఆల్ ఫ్రేమ్ సాంకేతికతతో అమర్చబడి, ఈ డ్రైవ్‌లు వీడియో ప్లేబ్యాక్‌ను మెరుగుపరుస్తాయి మరియు ఫ్రేమ్ నష్టాన్ని తగ్గిస్తాయి, సజావుగా కార్యకలాపాలను నిర్ధారిస్తాయి. తీవ్రమైన వాతావరణానికి గురయ్యే బహిరంగ కెమెరాల కోసం, డబ్ల్యూడి పర్పుల్ ఎస్సీ అల్ట్రా ఎండ్యూరెన్స్ మైక్రో ఎస్డీ కార్డ్ వంటి మన్నికైన పరిష్కారాలు నమ్మకమైన పనితీరును అందిస్తాయి, నిర్వహణ అవసరాలను తగ్గిస్తాయి. "విస్తృతమైన నిఘా వ్యవస్థలపై ఆధారపడే విద్యా సంస్థలు నిరంతర ఆపరేషన్ మరియు విశ్వసనీయత కోసం రూపొందించ బడిన నిల్వ పరిష్కారాలను కలిగి ఉండటం చాలా ముఖ్యం" అని వెస్టన్ డిజిటల్ డైరెక్టర్ సేల్స్, ఎంఈఏ ఇండియా, ఒవైస్ మొహమ్మద్ అన్నారు."మా డబ్ల్యూడి పర్పుల్ పోర్ట్‌ఫోలియో ఈ అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది, అంతరాయం లేని రికార్డింగ్, తీవ్రమైన పరిస్థితులలో మన్నిక మరియు క్యాంపస్ లను సురక్షితంగా మరియు సురక్షితంగా ఉంచడానికి చురుకైన పర్యవేక్షణను నిర్ధారిస్తుంది." అన్నారు.




## రేపు ఒప్పో ఇండియా ఎఫ్ 29 సిరీస్ విడుదల



జాతీయం, మార్చి 2025:, డ్యూరబుల్ ఛాంపియన్ ఒప్పో ఎఫ్ 29 సిరీస్ను మార్చి 20, 2025నఒప్పో విడుదల చేస్తోంది. లక్షలాది మంది డ్రైవర్లు, డెలివరీ భాగస్వాములు, దుకాణ దారులు, వ్యాపార యజమానులను కలిగి ఉన్న భారతదేశ గిగ్ ఎకానమీ డిమాండ్లను తీర్చేందుకు మన్నిక, విశ్వసనీయత మరియు పనితీరు ఆధారిత స్మార్ట్ఫోన్ లను అందించడంలో OPPO తన వ్యూహాత్మక నిబద్ధతను F29 సిరీస్ హైలైట్ చేస్తుంది. రూ.25,000 కన్నా తక్కువ ధరకే లభించే విభాగంలో ఒప్పో ఎఫ్ సిరీస్ అగ్రస్థానంలో ఉంది. ప్రతి కొత్త ఎడిషన్ దాని ముందుతరం మోడల్ నిర్దేశించిన మన్నిక, నాణ్యతా ప్రమాణాలపై ఎఫ్ సిరీస్ ను రూపొందించగా, ఎఫ్ 25 పిఆర్ఓతో పోలిస్తేఒప్పో + విడుదలైన తర్వాత మొదటి ఆరు నెలల్లో దాని అమ్మకాలలో 30% ఆకట్టుకునే వృద్ధితో ఇది నిరూపితమైంది. ఈ సిరీస్కు మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక మరియు నాగ్ పూర్ వంటి ప్రాంతాలలో చక్కని డిమాండ్ ఇప్పటికీ కొనసాగుతోంది. అదనంగా, కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, మన్నిక, ఉత్పత్తి నాణ్యతపై OPPO దృష్టి సారించడం ద్వారా నీరు మరియు ధూళి నిరోధకతకు అత్యంత ప్రాధాన్యత కలిగిన బ్రాండ్గా గుర్తింపు పొందింది.

# భారీ లాభాల్లో సూచీలు

### సెన్సెక్స్ 1100ం.. నిఫ్టీ 22,800 పైకి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్ లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుసగా రెండో రోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 22,800 ఎగువన ముగిసింది. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్లో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క సెషన్లో రూ.6.85 లక్షల కోట్లు పెరిగి రూ.400.03 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,608.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,169.95) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,385.76 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1131.31 పాయింట్లు లాభపడి 75,301.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 325.55 పాయింట్ల లాభంతో 22,834.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 బలపడి 86.54గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో,ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్అండ్టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలు చవిచూశాయి. అతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 3034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవే..**

నిన్నటి అమెరికా మార్కెట్లతో పాటు, నేడు ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ అది ప్రతిబింబించింది. చైనా ఉద్దీపన చర్యల కారణంగా హాంకాంగ్ హాంగ్ సెంగ్ 2 శాతం మేర లాభంతో మూడేళ్ల గరిష్ఠానికి చేరింది.

అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా తీసుకున్న ఉద్దీపన చర్యలకు దిగింది. వినియోగాన్ని పెంచేందుకు అక్కడి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో ఆ దేశం నుంచి మెటల్కు డిమాండ్ పెరుగుతుందనే అంచనాలతో ఆ రంగ స్టాక్స్ లాభపడ్డాయి.



వాణిజ్య యుద్ధభయాలతో చాలాకాలంగా మార్కెట్లు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. వరుస నష్టాల నేపథ్యంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేయడం మార్కెట్కు కలిసొచ్చింది.

భారత వాణిజ్యలోటు మూడున్నర ఏళ్ల కనిష్ఠానికి దిగడం మార్కెట్‌కు సెంటిమెంట్‌ను బలపరిచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో క్యూ3లో జీడీపీ వృద్ధి 6.2 శాతంగా నమోదు కావడం, పారిశ్రామిక ఉత్పత్తి (IIP)లో 5.1 శాతం పెరుగుదల, స్థూల పన్ను వసూళ్లలో 16 శాతం పెరుగుదల, రిటైల్ ద్రవ్యోల్బణం 3.6 శాతానికి తగ్గడం సానుకూల అంశాలు మార్కెట్ ర్యాలీకి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## పూనావాలా ఫిన్‌కార్ప్ వాణిజ్య వాహన రుణ వ్యాపారం




ముంబై : కన్స్యూమర్ & ఎంఎస్ ఎంఈ రుణాలపై దృష్టి సారించిన, సైరస్ పూనావాలా గ్రూప్ ప్రమోట్ చేసిన ఎన్‌బిఎఫ్‌సి పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ తమ వాణిజ్య వాహన సెక్యూర్డ్ లోన్ వ్యాపారాన్ని ప్రారంభించడంతో దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించింది. CV ఆపరేటర్లకు రవాణా సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా అవసర మైన లాజిస్టిక్స్ మరియు సరఫరా చైన్ రంగాలను బలోపేతం చేయడం ఈ కొత్త ఆఫర్ లక్ష్యం. భారత్‌లోని టైర్ 2 మరియు టైర్ 3 మార్కెట్లపై దృష్టి సారించిన పిఎఫ్ఎల్ మొదటి దశలో 12 రాష్ట్రాలలో 68 ప్రదేశాలలోకి కార్యకలాపాలను ప్రారంభించాలని యోచిస్తోంది, తదుపరి దశలో హబ్-అండ్-స్పోక్ మోడల్ ద్వారా 20 రాష్ట్రాలలో 400 ప్రదేశాలకు విస్తరించాలని ప్రణాళికలు చేసింది. డైరెక్ట్-టు-కస్టమర్, డీలర్లు మరియు ఛానల్ భాగస్వాముల ద్వారా సివి రుణాలు అందించబడతాయి. పూనావాలా ఫిన్‌కార్ప్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ అరవింద్ కపిల్ మాట్లాడుతూ, "వాణిజ్య రవాణా రంగం మన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతోంది. మా కొత్త వాణిజ్య వాహన రుణం క్రమబద్ధీకరించబడిన ప్రక్రియలు, ఇబ్బంది లేని డాక్యుమెంటేషన్‌తో రవాణాదారుల ఆర్థిక అవసరాలను తీర్చటం సులభతరం చేస్తుంది" అని అన్నారు.

## ఐఐటి ఢిల్లీలో న్యూజిలాండ్ స్కాలర్‌షిప్‌లు



న్యూజిలాండ్ ప్రధాన మంత్రి, క్రిస్టోఫర్ లక్సన్, న్యూజిలాండ్ మరియు భారతదేశం మధ్య లోతైన విద్యాసంబంధ సంబంధాలను పునరుద్ఘాటిస్తూ ఐఐటి ఢిల్లీలో విద్యా దృష్టితో కూడిన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ ఈవెంట్ న్యూజిలాండ్ సెంటర్‌ను జరుపుకుంది, ఇది ఐఐటి ఢిల్లీ సహకారంతో అన్ని న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలను ఒకచోట చేర్చే ఒక ఫ్లాగ్షిప్ చొరవ. న్యూజిలాండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్2025 కింద న్యూజిలాండ్ 260,000 పాక్షిక స్కాలర్ షిప్ ప్యాకేజీని ప్రకటించడం ఈవెంట్ యొక్క ముఖ్యాంశం, ఇది భారతీయ విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి న్యూజిలాండ్ యొక్క నిబద్ధతను బలపరుస్తుంది. అదనంగా, ఒక ప్రత్యేకమైన వర్చువల్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ ప్రకటించబడింది, ఇది 30మంది ఐఐటి ఢిల్లీ విద్యార్థులకు న్యూజిలాండ్ కంపెనీలతో రిమోట్‌గా ఇంటర్న్ చేసే అవకాశాన్ని అందిస్తుంది, సరిహద్దు పరిశ్రమ అనుభవాన్ని మరియు న్యూజిలాండ్ యొక్క వినూత్న పని సంస్కృతికి సంబంధించిన అంతర్దృష్టులను అందిస్తుంది.న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ మాట్లాడుతూ, "అకడమిక్ ఎక్సలెన్స్ మరియు సాంస్కృతిక మార్పిడిపై నిర్మించబడిన పరస్పర విద్యా భాగస్వామ్యాన్ని మేము కలిగి ఉన్నాము, మేము ప్రపంచ వేదికపై విజయవంతం కావడానికి అవసర మైన నైపుణ్యాలను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రొ. ఐఐటి ఢిల్లీ డైరెక్టర్ రంగన్ బెనర్జీ మాట్లాడుతూ, "ఐఐటి ఢిల్లీలో, న్యూజిలాండ్ కేంద్రం ద్వారా న్యూజిలాండ్తో మా భాగస్వామ్యం జ్ఞాన మార్పిడి, ఉమ్మడి పరిశోధన మరియు విద్యార్థుల చైతన్యం వంటి వాటిపై దృష్టి సారించే ప్రపంచ విద్యా సహకారాన్ని పెంపొందించడానికి అంకితం చేయబడింది వర్చువల్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ యొక్క పరిచయం మరియు ఆవిష్కరణకు భాగస్వామ్య నిబద్ధతతో సవాళ్లు "విస్తరించిన పరిశోధన సహకారాలు మా విద్యార్థులకు ప్రపంచ బహిర్గతం మరియు పరిశ్రమ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తాయి." అన్నారు.

# కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లో ఫ్యాకల్టీ ఇన్నోవేషన్

హైదరాబాద్ : బాచుపల్లి కెఎల్‌హెచ్ క్యాంపస్‌లోని ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఇటీవల "అడ్వాన్స్‌డ్ నానోస్కేల్ మెటీరియల్స్ ఫర్ సస్టైనబుల్ ఎలక్ట్రానిక్స్&ఎనర్జీ డివైజెస్ "శీర్షికన 10 రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం, నానో మెటీరియల్స్లో అత్యాధునిక పరిణామాలు, పర్యావరణ ఎలక్ట్రానిక్స్ మరియు ఎనర్జీ అప్లికేషన్లలో వాటి పరివర్తన పాత్ర గురించి చర్చించడానికి విద్యావేత్తలు, పరిశోధకులు మరియు పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చింది. నానో మెటీరియల్స్ గురించి లోతైన, బహుళ విభాగ అవగాహనను ప్రోత్సహిం చడానికి రూపొందించబడిన ఈ వర్చువల్ ఎఫ్డిపి, భవిష్యత్తు కోసం విద్యుత్ పొదుపు చేయగల, పర్యావరణ అనుకూల పరికరాలను అభివృద్ధి చేయడానికి, అధ్యాపకులకు జ్ఞానం కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి నిట్ వరంగల్‌లోని ఎలక్ట్రానిక్స్ & ఐసిటి అకాడమీ మరియు ఐఐఐటి డిఎం-కర్నూల్ మద్దతు ఇచ్చాయి, నిపుణులైన రిసోర్స్ పర్సన్ల కోసం నిధులు కేటాయించబడ్డాయి మరియు పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందించ బడ్డాయి.కెఎల్‌హెచ్ బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎల్.కోటేశ్వరరావు మాట్లాడుతూ "స్థిరమైన ఎలక్ట్రానిక్స్‌లో ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో మరియు పరిశోధన సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ఎఫ్‌డిపి కీలక పాత్ర పోషించింది. నిపుణులైన వక్తలు పంచుకున్న విలువైన పరిజానం అధ్యాపక పరిశోధనను మెరుగుపరచడమే కాకుండా విద్యా పాఠ్యాంశాల్లో తాజా పురోగతులను ఏకీకృతం చేయడానికి కూడా వీలు కల్పిస్తాయి"అని అన్నారు.



## కోటక్ మహీంద్రా బ్యాంక్ 'హౌస్లా టాక్స్' ఆరంభం

ముంబై - కోటక్ మహీంద్రా బ్యాంక్ ఆశయం, ధైర్యం మరియు విజయానికి సంబంధించిన నిజమైన కథనాలను పంచుకోవడానికి శక్తివంతమైన వేదిక అయిన 'హౌస్లా టాక్స్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది.

ప్రారంభ ఎపిసోడ్ లో హౌస్లా హీరో-స్వాతి బేడేకర్ సఖి ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు సామాజిక మరియు ఆర్థిక అడ్డంకులను ఛేదించి, గ్రామీణ మహిళలకు బయోడిగ్రేడబుల్, తక్కువ ధరకు శానిటరీ నాప్కిన్లను అందించడం గురించి మాట్లాడుతున్నారు. శిరీష రాజు మరియు కామ్య కార్తికేయన్‌ను జరుపుకునే 'హౌస్లా టాక్స్' కింది ఎపిసోడ్ లుబీ ప్రతి ఒక్కరూ అసాధారణ విజయాన్ని సాధించడానికి సవాళ్లను అధిగమించే వారి ప్రయాణాన్ని పంచుకుంటారు. 2024లో సెవెన్ సమ్మిట్స్ ఛాలెంజ్‌ని పూర్తి చేసిన అతి పిన్న వయస్కురాలిగా ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి ఓర్పు, సహనం మరియు నమ్మకం తనకు ఎలా సహాయపడిందో కామ్య హైలైట్ చేస్తూ పైలట్ కావడానికి చిన్న-పట్టణ పరిమితులను ధిక్కరించి తన కథనాన్ని శిరీష పంచుకుంది.

# టఫే వైస్ చైర్మన్‌గా డాక్టర్ లక్ష్మి వేణు



హైదరాబాద్: ప్రముఖ ట్రాక్టర్ తయారీదారు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్ మెంట్ లిమిటెడ్ (టఫే) వైస్ చైర్మన్‌గా డాక్టర్ లక్ష్మీ వేణు నియమితులయ్యారు.

డాక్టర్ లక్ష్మీ చేసిన గణనీయమైన కృషికి గుర్తింపుగా, 2023లో బిజినెస్ టుడే ప్రచురించిన "మోస్ట్ పవర్ ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్" జాబితాలో ఆమె స్థానం సంపాదించారు. అదనంగా, ఆమె ఎకనామిక్ టైమ్స్ "యంగ్ లీడర్స్ - 40 అండర్ 40" గుర్తింపును కూడా అందుకున్నారు. ప్రస్తుతం, ఆమె ప్రముఖ ఆటోమోటివ్ భాగాల తయారీ సంస్థ సుందరం క్లేటన్ లిమిటెడ్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. డాక్టర్ లక్ష్మి యేల్ యూనివర్సిటీలో పట్టభద్రురాలిగా, అలాగే యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ వార్విక్ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్‌ను పొందారు.

ఈ సందర్భంగా టఫే చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికా శ్రీనివాసన్ మాట్లాడుతూ టఫే డైరెక్టర్‌గా ఉన్న ఆమె వ్యవసాయ యాంత్రీకరణ, ఆటోమొబైల్ భాగాల వ్యాపారంలో ఆమె సాధించిన విజయాలకు ప్రసిద్ధి చెందారన్నారు.

డాక్టర్ లక్ష్మి వేణు వ్యూహాత్మక ఆలోచన, కస్టమర్ కేంద్రీకృత విధానం బలమైన నాణ్యత ధోరణితో టఫేను ముందుకు తీసుకెళుతున్నారన్నారు. మాస్సీ ఫెర్గూసన్ ఐషర్ ట్రాక్టర్స్ వ్యాపారంలో ఆమె లోతైన ప్రమేయం, ఆమె నాయకత్వం ప్రజల పట్ల ఆమె లోతైన నిబద్ధత, ఆవిష్కరణ, శ్రేష్ఠతను ప్రతిబింబిస్తుందన్నారు. ఆమె నాయకత్వ నైపుణ్యాలకు గుర్తింపుగా, టఫే బోర్డు ఆమెను వైస్ చైర్మన్గా నియమించిందన్నారు.

డాక్టర్ లక్ష్మి వేణు తమ నాయకత్వ బృందంలో కీలక సభ్యురాలిగా, అలాగే టఫే బోర్డులో ప్రభావ వంతమైన పాత్రను పోషిస్తున్నారన్నారు. ఆమె విశేష సహకారాన్ని గుర్తించి బోర్డు ఆమెను వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసిందన్నారు. భవిష్యత్తుపై దృష్టి సారించిన ఆమె నాయకత్వ శైలి, టఫే యొక్క 'కల్టివేటింగ్ ది వరల్డ్' దృష్టిని ముందుకు తీసుకెళ్లే సహకార, విలువ ఆధారిత విధానాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నామన్నారు.

టఫే డైరెక్టర్ పి.బి సంపత్ మాట్లాడుతూ, ఇలా అన్నారు ట్రాక్టర్ ఆటో కంపోనెంట్ పరిశ్రమలో విశేష అనుభవం, ఉన్నత విద్యా నేపథ్యం కలిగిన డాక్టర్ లక్ష్మి, వ్యాపార దృష్టి, అనుభవం విలువల అద్భుతమైన సమ్మేళనం కలిగిన గొప్ప నాయకురాలు అన్నారు. ఆమె వ్యవస్థాపక కుటుంబం నుండి వారసత్వంగా పొందిన విలువలతో, టఫే భవిష్యత్తు దిశగా మరింత శక్తివంతంగా ముందుకు సాగేందుకు ఆమె కీలక భూమిక పోషిస్తారని భావిస్తున్నామన్నారు.

## ఎస్ఎంఏ టైప్ 1తో పోరాడుతున్న చిన్నారి

హైదరాబాద్ : స్పైనల్ మస్కులర్ అట్రోఫీ టైప్ 1తో పోరాడుతున్న 9 నెలల వయసున్న వృద్ధి చౌదరి, 7,300 మందికి పైగా దాతలను ఒకచోట చేర్చి, తన ప్రాణాలను కాపాడే చికిత్స కోసం కేవలం 50 రోజుల్లో 3.22 కోట్లకు పైగా సేకరించడానికి ప్రేరణనిచ్చింది. అయితే, ఎస్ఎంఏకి ఒకేసారి జన్యు చికిత్స మరియు అత్యంత అధునాతన చికిత్స అయిన జోల్జెన్స్మాకు అవసరమైన ?9 కోట్లను చేరుకోవడానికి కుటుంబానికి ఇంకా తక్షణ మద్దతు అవసరం.

వృద్ధి తండ్రి, హైదరాబాద్ లోని బ్లూ యోండర్‌లో డైరెక్టర్ మరియు ఐఐటి గౌహతి గ్రాడ్యుయేట్ అయిన వినీత్ చౌదరి మాట్లాడుతూ "మా కుమార్తె ప్రతిరోజూ ఈ పరిస్థితితో పోరాడుతున్నట్లు చూడటం హృదయ విదారకంగా ఉంది, కానీ ఆమె దృఢత్వం మాకు ఆశను ఇస్తుంది. ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మేము చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాము మరియు ఆమె ప్రాణాలను కాపాడటానికి మరింత సహాయం కోసం వినయంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఇంపాక్ట్ గురు మరియు కేర్ పాల్ గ్రూప్ సహ వ్యవస్థాపకుడు మరియు సిఈఓ పియూష్ జైన్ ఇలా అన్నారు, "వృద్ధి జీవితాన్ని కాపాడటానికి చాలా మంది ప్రజలు ఐక్యంగా ఉండటం చూడటం చాలా హృదయాన్ని కదిలిస్తుంది. ఇది సామూహిక దాతృత్వం నిజమైన శక్తి. ఈ ప్రయత్నంలో మరింత మంది వ్యక్తులు చేరాలని మరియు వృద్ధికి అత్యవసరంగా అవసరమైన చికిత్సను పొందడంలో సహాయపడాలని మేము కోరుతున్నాము. ప్రతి సహకారం తేడాను కలిగిస్తుందన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకం

హైదరాబాద్: భారత ప్రభుత్వం వృద్ధుల కోసం నిర్వహిస్తున్న పొదుపు సాధనమైన సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (SCSS) కింద ఇప్పుడు డిపాజిట్లను స్వీకరిస్తున్నామని భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నేడు ప్రకటించింది. భారత ప్రభుత్వానికి హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్ ఏజెన్సీ బ్యాంకుగా వ్యవహరిస్తూ, వినియోగదారులకు అంతరాయం లేని సేవలను అందిస్తూనే స్కీమ్ డిపాజిట్లను సేకరించడంలో సహాయపడుతుంది. అర్హత ఉన్న వినియోగదారులు అందరూ బ్యాంక్కు చెందిన ఏదైనా శాఖను సందర్శించడం ద్వారా సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (SCSS)కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వినియోగదారులు 60 లేదా అంతకన్నా ఎక్కువ వయస్సు ఉన్న వారు, 55 ఏళ్ల వయస్సులో/అంతకు పైగా పదవీ విరమణ చేసిన వ్యక్తులు ఈ పథకానికి అర్హత కలిగి ఉంటారు. అదే విధంగా, రక్షణ సేవలలో పదవీ విరమణ చేసిన సిబ్బంది 50 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (SCSS)లో పెట్టుబడి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80C కింద ప్రయోజనాలకు అర్హత కలిగి ఉంటుంది. ఈ పథకం ఐదేళ్ల లాక్-ఇన్ వ్యవధితో త్రైమాసిక వడ్డీ చెల్లింపును అందిస్తుంది. దీనిని మూడేళ్లలో పలు సార్లు పొడిగించవచ్చు. అదనంగా, సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (SCSS)కింద అందించే వడ్డీ రేటును ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ చెల్లింపులు, బాధ్యత ఉత్పత్తులు, కన్స్యూమర్ ఫైనాన్స్ మరియు మార్కెటింగ్ కంట్రీ హెడ్ పరాగ్ రావు మాట్లాడుతూ, "ప్రముఖ ఏజెన్సీ బ్యాంకులలో ఒకటిగా, భారత ప్రభుత్వ ప్రధాన జాతీయ చిన్న పొదుపు పథకాల కార్యక్రమం కింద మరొక పథకాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ పథకం కింద అందించే ఆకర్షణీయమైన వడ్డీ రేటు ఆధారంగా దేశంలోని వృద్ధులు, స్థిరమైన ఆదాయ మార్గాన్ని పెంపొందించుకునేందుకు సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (SCSS)సహాయపడుతుంది. ఆదాయపు పన్ను గణన కోసం సెక్షన్ 80C కింద పరిశీలనకు అర్హత పొందడం ఈ పథకం అదనపు ప్రయోజనం. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (SCSS) అనేది పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా పథకం వంటి బ్యాంకు ప్రస్తుత ప్రభుత్వ-మద్దతు కలిగిన ఆఫరింగ్లను అందిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ దేశవ్యాప్తంగా పన్ను వసూళ్లు రూ.10 లక్షల కోట్లు దాటాయి. భారత ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో మరియు కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ నివేదించిన డేటా ప్రకారం, ప్రభుత్వానికి సంబంధించిన టాప్ మూడు ఏజెన్సీ బ్యాంకులలో ఇది స్థానాన్ని సంపాదించింది.

# స్ట్రోక్ కేసుల పెరుగుదల నిలువరించాలి

హైదరాబాద్ : హైదరాబాద్ యువతలో స్ట్రోక్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి - ఇక్కడ ప్రతి ఏడుగురు స్ట్రోక్ రోగులలో ఒకరు 25-45 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు - వెంటనే చికిత్స చేయటం మరియు రీహాబిలిటేషన్ ఇంతకు ముందెన్నడూ లేనంత క్లిష్టంగా మారింది. ఈ పెరుగుతున్న ఆందోళనను తీరుస్తూ ,హైదరాబాద్‌లో అంకితమైన ఫిజికల్ మెడిసిన్ మరియు రిహాబిలిటేషన్ బృందంతో మొదటి మరియు ఏకైక ప్రదాత హెచ్‌సిఏహెచ్ , స్ట్రోక్ రికవరీలో ముందస్తు రీహాబిలిటేషన్ యొక్క ప్రాముఖ్యతపై ప్రత్యేక రౌండ్టేబుల్ సదస్సును నిర్వహించింది.

స్ట్రోక్ సమస్య తరచుగా వృద్ధులతో ముడిపడి ఉన్నప్పటికీ, ధూమపానం, మద్యపానం, అధిక ఒత్తిడి స్థాయిలు, సరైన ఆహారం లేకపోవడం మరియు శారీరక శ్రమ లేకపోవడం వంటి జీవన శైలి కారకాల కారణంగా యువత ఎక్కువగా ప్రమాదంలో వుంది. అయితే, వైద్య పురోగతి ఉన్నప్పటికీ, భారతదేశ జనాభాలో 25% మందికి మాత్రమే స్ట్రోక్ పరిస్థితులను నిర్వహించటానికి అనువైన ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయి, దీని వలన చాలా మంది రోగులు సకాలంలో చికిత్స పొందలేకపోతున్నారు.

హైదరాబాద్లోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ చీఫ్ న్యూరోసర్జన్ డాక్టర్ నవీన్ మెహ్రోత్రా మరియు సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ అనంత్ ఎగూర్, ప్రజలకు అవగాహన కల్పించటంతో పాటుగా నిర్మాణాత్మక పునరావాసం యొక్క అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పారు, "స్ట్రోక్ నుండి బయటపడటం మొదటి అడుగు మాత్రమేబీ నిజంగా కోలుకోవడం అనేది ముందస్తు రీహాబిలిటేషన్‌పై ఆధారపడి ఉంటుంది. చాలా మంది రోగులు క్లిష్టమైన దశ ముగిసిన తర్వాత, కోలుకోవడం సహజంగానే జరుగుతుందని భావిస్తారు, కానీ నిర్మాణాత్మక న్యూరోరిహాబిలిటేషన్ లేకపోతే వారు శాశ్వత వైకల్యం యొక్క అధిక ప్రమాదాన్ని ఎదుర్కొంటారు. ప్రత్యేక రీహాబిలిటేషన్ బృందాలు మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మద్దతుతో ముందస్తు జోక్యం, రోగి స్వాతంత్ర్యం తిరిగి పొందడం లేదా సంరక్షకులపై శాశ్వతంగా ఆధారపడటం మధ్య వ్యత్యాసాన్ని కలిగిస్తుంది. బ్రతికి ఉన్నవారు కేవలం జీవించడమే కాకుండా, పూర్తిగా కోలుకుని ఉత్పాదక జీవితాలను గడపాలని నిర్ధారించుకోవడానికి హైదరాబాద్ ప్రత్యేక స్ట్రోక్ రీహాబిలిటేషన్ సేవలకు ప్రాప్యతను ప్రాధాన్యత ఇవ్వాలి" అని అన్నారు.



## హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్‌లో యూజెనిక్స్ హెయిర్‌సైన్సెస్ ముందంజ



ప్రపంచ హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ పరిశ్రమ అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది, మార్కెట్ 2032 నాటికి 141.88 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా, ఇది 2018 నుండి 2032 వరకు 25.2% వార్షిక వృద్ధి రేటును ప్రతిబింబిస్తుంది. ఈ పెరుగుదల అవగాహన పెరుగుదల, సాంకేతిక పురోగతి మరియు ప్రముఖులు మరియు అథ్లెట్లతో సహా ఉన్నత స్థాయి వ్యక్తుల నుండి కాస్మెటిక్ విధానాలకు పెరుగుతున్న డిమాండ్ ద్వారా నడపబడుతుంది.భారతదేశంలో, హెయిర్ ట్రాన్స్ప్లాంట్ రంగం గణనీయమైన విస్తరణను చూస్తోంది, ఈ పరివర్తనలో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ ముందంజలో ఉంది. డాక్టర్ ప్రదీప్ సేథి మరియు డాక్టర్ అరికా బన్సాల్ స్థాపించిన యూజెనిక్స్, 16,000 కంటే ఎక్కువ హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ విధానాలను నిర్వహించి బలమైన ఖ్యాతిని సంపాదించుకుంది, వీటిలో 1,800 కంటే ఎక్కువ గ్రేడ్ 6/7 బట్టతల కేసులు ఉన్నాయి. వారి సాటిలేని విజయ రేటు యూజెనిక్స్ ను నమ్మకమైన మరియు సహజంగా కనిపించే జుట్టు పునరుద్ధరణ పరిష్కారాలను కోరుకునే వ్యక్తులకు గో-టు గమ్యస్థానంగా స్థాపించింది. యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ ను ప్రత్యేకంగా నిలబెట్టేది దాని శ్రేష్ఠత పట్ల అచంచలమైన నిబద్ధత, ఇది జుట్టు పునరుద్ధరణకు ప్రత్యేకంగా అంకితమైన అతి కొద్ది క్లినిక్ లలో ఒకటిగా నిలిచింది. ఈ ఏకైక దృష్టి సాటిలేని నైపుణ్యం, ఖచ్చితత్వం మరియు రోగి సంరక్షణను నిర్ధారిస్తుంది. అంతర్జాతీయ రోగులు, A-లిస్ట్ సెలబ్రిటీలు మరియు ప్రముఖ అథ్లెట్లు సహా ప్రపంచ క్లయింట్లకు విశ్వసనీయ గమ్యస్థానంగా, యూజెనిక్స్ పరిశ్రమలో బార్ను పెంచింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలు, అత్యాధునిక విధానాలు మరియు రోగి సంరక్షణకు అనుకూలీకరించిన విధానంతో, దోషరహిత జుట్టు పునరుద్ధరణ కోరుకునే వివేకవంతమైన వ్యక్తులకు యూజెనిక్స్ అగ్ర ఎంపికగా ఉంది. యూజెనిక్స్ యొక్క శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల పట్ల నిబద్ధత ప్రపంచ జుట్టు మార్పిడి పరిశ్రమలో అగ్రగామిగా దాని స్థానాన్ని పటిష్టం చేసుకుంది. వ్యక్తిగతీకరించిన సంరక్షణ, అధునాతన పద్ధతులు మరియు సరైన ఫలితాలపై క్లినిక్ దృష్టి భారతదేశం మరియు విదేశాలలో పరిశ్రమ ప్రమాణాలను నిర్దేశిస్తూనే ఉంది.

# మోకాలి శస్త్ర చికిత్సకు స్వస్తి



మోకాలి శస్త్రచికిత్సకు ఇకపై స్వస్తి పలకవచ్చని, మినిమల్లీ ఇన్వాసివ్‌తో ఉపశమనం పొందవచ్చని కిమ్స్ హాస్పిటల్స్ (విశాఖపట్నం) న్యూరో, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకటేష్ పొతుల తెలిపారు. తీవ్రమైన మోకాలి నొప్పి రోజువారీ జీవనాన్ని ప్రభావితం చేయనుందన్నారు. చాలా మందికి మోకాలి మార్పిడి (క్నీ రీప్లేస్ మెంట్) శస్త్రచికిత్స తప్పనిసరి అనిపించవచ్చన్నారు. అయితే, ఇప్పుడు కొత్త మినిమల్లీ ఇన్వాసివ్ ప్రక్రియ, జెనిక్యులర్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (జీఏఈ) అనేది ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. ఈ ప్రక్రియతో అనవసర రక్తప్రసరణను నియంత్రించవచ్చున్నారు. తద్వారా నొప్పిని తగ్గించవచ్చన్నారు. చాలా మందికి కొద్ది రోజుల లేదా వారాల లోపే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. దీని ప్రభావం నెలల పాటు లేదా ఏళ్ల పాటు కొనసాగవచ్చున్నారు. దీని ద్వారా సహజంగా స్వస్థతకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఇది శస్త్రచికిత్స లేకుండా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు.

క్లినికల్ పరీక్షల ప్రకారం.. ఈ ప్రక్రియ మోకాలి నొప్పిని తగ్గించడంలోనూ, రోగుల కదలికను మెరుగుపరచడంలోనూ విజయవంతంగా పని చేస్తుందన్నారు. 65 ఏళ్ల రోగి ఈ చికిత్స తర్వాత ఒక నెలలోనే 80శాతం నొప్పి తగ్గిందని తెలిపారన్నారు. 50 ఏళ్ల మాజీ క్రీడాకారుడు మోకాలి గాయాల వల్ల ఎంతో కాలంగా నొప్పితో బాధపడుతున్నారన్నారు. ఈ చికిత్స తర్వాత నొప్పి మందులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకోగలిగారన్నారు. ఈ విధానంలో మోకాలి సమస్యలకు శస్త్రచికిత్సను తప్పించుకోవడానికి కొత్త మార్గం చూపుతుందన్నారు. వైద్య సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో జీఏఈ వంటి లఘు శస్త్రచికిత్సలు వైద్య రంగంలో గేమ్ చేంజర్గా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అధిక విజయ శాతం, తక్కువ రికవరీ సమయం, దీర్ఘకాలిక నొప్పి ఉపశమనం వంటి ప్రయోజనాలతో మోకాలి నొప్పి చికిత్సలో విప్లవాత్మక మార్పులకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రోగులకు సరికొత్త ఆశను అంది స్తుందని తెలిపారు. రోగులు తమ రోజువారీ కార్యకలాపాలకు వేగంగా తిరిగి రావడానికి సురక్షిత మైన ప్రక్రియ ఇదన్నారు. శస్త్రచికిత్సతో సంబంధం ఉన్న ప్రమాదాలు లేకుండా మోకాలి నొప్పి నుంచి ఉపశమనం కోరుకునే వారికి ఇది ఒక ఆచరణీయ ప్రత్యామ్నాయంగా నిలవనుందని పేర్కొన్నారు.

## పాక్ దురాక్రమణను చిన్న వివాదంగా మార్చేశారు

### ఐరాసపై కేంద్ర మంత్రి మండిపాటు

కశ్మీర్ అంశంపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్య సమితిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. "కశ్మీర్ అంశంపై మేం ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాం. అప్పుడు వారు పాక్ దురాక్రమణను రెండు దేశాల వివాదంగా మార్చేశారు. అందులో పలు పాశ్చాత్య దేశాల పాత్ర ఉంది" అని ఆరోపణలు చేశారు.
దాంతో భారత సార్వభౌమత్వాన్ని ప్రపంచం చూసే దృష్టిపై దీని ప్రభావం పడిందని మండిపడ్డారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చించేందుకు 10వ 'రైసీనా డైలాగ్' సమావేశం దిల్లీలో జరుగుతోంది. ఇక్కడే మంత్రి స్పందించారు.
కశ్మీర్ సమస్య విషయంలో తప్పుడు కథనాలు రూపొందించడంలో యూకే, కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియా, యూఎస్ఏ కారణమని పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాంతో భారత్ ఈ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవడం క్లిష్టతరంగా మారింద న్నారు. అలాగే పాశ్చాత్య దేశాలు అనుసరించే ద్వంద్వ ప్రమాణాలను ఆయన ఎండగట్టారు. ఈసందర్భంగా భారత చరిత్రను అర్థం చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.
కశ్మీర్ సమస్యతో పాటు భారత స్వాతంత్ర్య పోరాటం.. అంతర్జాతీయ సంబంధాల విషయంలో తమ విధానాన్ని ప్రభావితం చేసిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1940ల్లో ప్రజాస్వామ్య దేశంగా ఉండాలని భారత్ నిర్ణయించుకుందని ఈసందర్భంగా గుర్తుచేశారు. ప్రపంచ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలనే తమ ఆశయానికి అది నిదర్శనమన్నారు.
భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢసంకల్పం, ప్రముఖ గ్లోబల్ పవర్‌గా ఎదగాలనే లక్ష్యాన్ని ప్రతిబింబించేలా ఆయన ప్రసంగించారు.



న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సాన్, అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసీ గబ్బార్డ్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహాతో పాటు 125 దేశాలకు చెందిన 3,500 మంది ప్రతినిధులు రైసీనా డైలాగ్‌లో పాల్గొన్నారు. విదేశీ వ్యవహారాల శాఖతో కలిసి 'అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్' (ఓఆర్ఎఫ్) అనే సంస్థ దీనిని నిర్వహిస్తోంది. 'కాలచక్ర- ప్రజలు, శాంతి, భూగోళం' అనే ఇతివృత్తంపై చర్చలు జరగనున్నాయి.

# భారత్ గొప్పతనాన్ని ప్రపంచమంతా చూసింది

- మహా కుంభమేళాపై లోక్‌సభలో మోడీ ప్రశంసలు..
- తొక్కిసలాట మృతులకు నివాళర్పించలేదన్న రాహుల్ గాంధీ..



దిల్లీ: మహాకుంభమేళా విజయం అందరూ కలసికట్టుగా చేసిన కృషికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. ఈ సందర్భంగా భారత్ గొప్పతనాన్ని ప్రపంచం మొత్తం చూసిందని అన్నారు. ఈ విజయంపై దేశ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు.
"ఎర్రకోట నుండి సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ ప్రాముఖ్యతను నేను ప్రధానంగా ప్రస్తావించాను. గతేడాది శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశం మొత్తం ఎలా పులకించిపోయిందో చూశాం. కుంభమేళాలోను అలాంటి ఐక్యతే కనిపించింది. ప్రపంచం మొత్తం భారత దేశ శక్తిసామర్థ్యాలను ఈ రూపంలో చూసింది. మన బలాన్ని అవమానించే వారికి ఈ కార్యక్రమం తగిన సమాధానం ఇచ్చింది. ఇక భారత సంప్రదాయాలను కొత్తతరం గౌరవంతో స్వీకరిస్తోంది" అని మోదీ మాట్లాడారు. ఈ ప్రసంగంపై ప్రశ్నలు వేయడానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తంచేశాయి. దాంతో సభ వాయిదా పడింది.
ఇదిలాఉంటే.. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగింది. కోట్లాదిమంది ఉత్తర్రప్రదేశ్లోని ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన తర్వాత మోదీ ఓ పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే.
దేశంలో సరికొత్త ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసిందని, ఇదే స్ఫూర్తితో, ఇదే ఆత్మవిశ్వాసంతో వికసిత భారత్ దిశగా అడుగులు వేయడానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక వేడుకలో ఏమైనా పొరపాట్లు జరిగితే క్షమించాలని గంగ, యమున, సరస్వతి నదీమ తల్లులతోపాటు ప్రజల్ని కోరారు. తన దృష్టిలో ప్రజలూ దేవుడి ప్రతిరూపాలేనని పేర్కొన్నారు.
"ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదు. అమెరికా జనాభా కంటే రెండింతల మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అంచనాలను మించి ప్రజలు తరలివచ్చారు. ఐక్యతతో ఈ మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది" అని అప్పుడు తన బ్లాగ్లో రాసుకొచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కనిపించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేనన్నారు.
అయితే, ప్రధాని ప్రశంసలపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. "కుంభమేలా మన సంప్రదాయాలను, చరిత్ర, సంస్కృతిని తెలియజేస్తు న్నాయి. ఈ విషయంలో ప్రధాని మోడీకి మద్దతు ఇవ్వాలనుకుంటున్నాము. అయితే, కుంభమేళలో మరణించిన వారికి ప్రధాని నివాళులు అర్పించలేదనేదే మా ఫిర్యాదు" అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రయాగ్ రాజ్ తొక్కిసలాటలో మరణించిన వారికి ప్రధాని నివాళులు అర్పించాల్సిందని రాహుల్ గాంధీ అన్నారు.
కుంభమేళాలో యువత పని అవకాశాలను ఆశించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని, కానీ వారు అనుమతించలేదని, ఇది న్యూ ఇండియా అంటూ రాహుల్ గాంధీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు కుంభమేళా గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.
ప్రధాని మహా కుంభమేళా గురించి ఆశావాదంతో మాట్లాడారని, ప్రతిపక్షాలకు కూడా తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు అవకాశం ఇవ్వాలని, ప్రతిపక్షాలకు కేవలం రెండు నిమిషాలు మాత్రమే అవకాశం ఇచ్చారని ఆమె అన్నారు.

## ప్రధానమంత్రిని కలిసిన ఇళయరాజా



న్యూఢిల్లీ: రాజ్యసభ ఎంపీ తిరు ఇళయరాజా న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఆతని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఇళయరాజా యొక్క మొట్టమొదటి వెస్ట్రన్ క్లాసికల్ సింఫొనీ, వాలియంట్ను ఇటీవల లండన్లో ప్రతిష్టాత్మకమైన రాయల్ ఫిల్హార్మోనిక్ ఆర్కెస్ట్రాతో ప్రదర్శించి నందుకు మోదీ ప్రశంసించారు. భారతీయ మరియు ప్రపంచ సంగీతంపై మాస్ట్రో యొక్క స్మారక ప్రభావాన్ని గుర్తించిన ప్రధాన మంత్రి, నరేంద్ర మోదీ ఇళయరాజాను "మ్యూజికల్ టైటాన్ మరియు ట్రైల్ బ్లేజర్" అని కొనియాడారు, అతని పని ప్రపంచ స్థాయిలో శ్రేష్ఠతను పునర్నిర్వచించడం కొనసాగుతోంది. అన్నారు. "మన సంగీతం మరియు సంస్కృతిపై స్మారక ప్రభావాన్ని చూపిన మ్యూజికల్ టైటాన్, రాజ్యసభ ఎంపీ తిరు ఇళయరాజా జీని కలవడం ఆనందంగా ఉంది. అతను ప్రతి కోణంలో ట్రయల్ బ్లేజర్ మరియు అతను కొన్ని రోజుల క్రితం లండన్లో తన మొట్టమొదటి పాశ్చాత్య శాస్త్రీయ సింఫనీ వాలియంట్ ను ప్రదర్శించడం ద్వారా మళ్లీ చరిత్ర సృష్టించాడు. ఈ ప్రదర్శన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రాయల్ ఫిల్హార్మోనిక్ ఆర్కెస్ట్రాతో కలిసి వచ్చింది. ఈ ముఖ్యమైన ఫీట్ అతని అసమానమైన సంగీత ప్రయాణంలో మరో అధ్యాయాన్ని సూచిస్తుంది-ఇది ప్రపంచ స్థాయిలో శ్రేష్ఠతను పునర్నిర్వచించడాన్ని కొనసాగించిందని ప్రధాని పొగడ్తలతో ముంచారు.



గాజా : ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమవడంతో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఓవైపు కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతుండగా.. గాజా (Gaza)పై టెల్‌అవీవ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. సోమవారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో జరిపిన ఈ భీకర దాడుల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు కనీసం 330 మంది మృతిచెందినట్లు గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ వెల్లడించింది.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

### 300 దాటిన మృతుల సంఖ్య

మృతుల్లో అత్యధికంగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఏజెన్సీ పేర్కొంది. ఈ దాడుల కారణంగా మరో 150 మందికి పైగా గాయపడినట్లు తెలిపింది.
ఖాన్ యూనిస్, రఫా, ఉత్తర గాజా, గాజా సిటీ ప్రాంతాల్లో ఈ వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి. గాజా స్ట్రిప్ లో జరిగిన దాడుల్లో హమాస్ పోలీస్, ఇంటర్నల్ సెక్యూరిటీ సర్వీసెస్ హెడ్ మహ్మద్ అబు వత్ఫా కూడా మరణించినట్లు తెలిసింది.

**ఒప్పందాన్ని అంగీకరించకపోవడం వల్లే..**

దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులకు ఆదేశించినట్లు తెలిపారు. 'మా బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోంది. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్ కాఫ్ ప్రతిపాదించిన కాల్పుల ఒప్పందం కొనసాగింపును తిరస్కరించింది. ఈ నేపథ్యంలోనే దాడులకు ఆదేశించాం.
యుద్ధం లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోంది' అని ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**తూర్పు గాజాను ఖాళీ చేయండి!**

అటు ఐడీఎఫ్ కూడా దీనిపై ప్రకటన చేసింది. హమాస్ ఉగ్ర ముఠాకు చెందిన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే భీకర దాడులకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. మరోవైపు, హమాస్ నుంచి ప్రతీకార దాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గాజా సరిహద్దు ప్రాంతాల్లోని స్కూళ్లను మూసివేయాలని ఇజ్రాయెల్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.
ఇక, ఈ దాడుల దృష్ట్యా తూర్పు గాజాలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ మిలిటరీ ఆదేశించింది. ఆ ప్రాంతంలో మరిన్ని దాడులు చేపడుతామని హెచ్చరించింది.

**హమాస్ హెచ్చరికలు..**

తాజా పరిణామాలను హమాస్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడులతో ఇజ్రాయెల్ తమ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది.
ఇటీవల ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. దాదాపు 30మందికి పైగా తమ చెరలోని బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా.. ప్రతిగా 2 వేల మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఈక్రమంలోనే రెండో దశ కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది.
అయితే, అవి అమలు దిశగా అడుగులు పడలేదు. మరోవైపు రంజాన్ నేపథ్యంలో తొలి దశ ఒప్పందాన్ని ఏప్రిల్ 20 వరకు కొనసాగించాలని అమెరికా ప్రత్యేక రాయబారి ప్రతిపాదించారు. దీనికి టెల్ అవీవ్ అంగీకరించగా.. హమాస్ నిరాకరించింది.
ఈ నేపథ్యంలో హమాస్పై ఒత్తిడి తెచ్చేందుకు నెతన్యాహు చర్యలు తీసుకుంటున్నారు. అందులోభాగంగా గాజాకు వెళ్లే మానవతా సాయాన్ని అడ్డుకోవడంతో పాటు కరెంటు సరఫరాను ఇజ్రాయెల్ నిలిపివేసింది.

## సుప్రీం న్యాయమూర్తిగా జస్టిస్ జోయ్‌మల్యా ప్రమాణం

### జస్టిస్ జోయ్‌మల్యాతో ప్రమాణం చేయించిన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా



దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనతో భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణం చేయించారు. జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ ఇప్పటివరకూ కలకత్తా హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా కొనసాగారు. ఆయన నియామకంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33కు చేరింది. జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ ఆరేళ్లకు పైగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కొనసాగనున్నారు. ఆ వ్యవధిలో ఆయన సీజేఐగా పదోన్నతి పొందే అవకాశం ఉంది.

## బలోచ్ వేర్పాటువాదుల అణచివేతకు చైనా బలగాలు..?



బీజింగ్:పాకిస్థాన్‌లో బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దాడులు పెరుగుతున్న వేళ చైనా కీలక చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. బీజింగ్కు చెందిన ప్రైవేటు భద్రతా దళాలను పాక్‌కు మద్ద తుగా మోహరించాలన్నది దీని సారాంశం. ఇటీవల సీపెక్ ప్రాజెక్టులోని వర్కర్లు, ఇంజినీర్లను కాపాడేందుకు తమ దేశానికి చెందిన ప్రైవేటు భద్రతా బృందాలు, మిలిటరీ సిబ్బందిని నియమించేందుకు వీలుగా ఓ ఒప్పందంపై సంతకం చేసింది. దీని కింద దెవ్వె సెక్యూరిటీ ఫ్రాంటియర్ గ్రూప్, చైనా ఓవర్సీస్ సెక్యూరిటీ గ్రూప్, హుయాక్సిన్ ఝూంగ్ షాన్ సెక్యూరిటీ సర్వీస్ సంస్థలు పాక్‌లోని చైనా జాతీయుల భద్రతను పర్యవేక్షించనున్నాయి.
బలోచ్ రెబల్స్ దాడుల నేపథ్యంలో చైనా జాతీయుల భద్రత ప్రధానంగా మారింది. గతేడాది ఇద్దరు చైనా జాతీయులపై ఆత్మాహుతి దాడి జరిగిన విషయం తెలిసిందే. తాజాగా బీఎల్ఏ కార్యకలా పాలు ఊపందుకున్న నేపథ్యంలో పాక్‌లో బీజింగ్ దళాలను మోహరించే అవకాశాలున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రాంతంలో చైనా బలగాల మోహరింపులో ఇది కీలక అడుగుగా మారనుంది. మరోవైపు పాక్-చైనా సంయుక్త సెక్యూరిటీ కంపెనీ ఏర్పాటు చేయాలని బీజింగ్ ప్రతిపా దించినట్లు తెలుస్తోంది. సీపెక్ లోని ప్రాజెక్టులు, ఉద్యోగుల రక్షణ బాధ్యతల కోసం దీనిని వినియోగించాలని భావిస్తోంది.
ఈ నేపథ్యంలో యాంటీ టెర్రరిజం కోఆపరేషన్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాలని చైనా కోరుతోంది. ఇదే జరిగితే డ్రాగన్ సైన్యం పాక్ గడ్డపై అధికారికంగా అడుగుపెట్టేందుకు అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం చైనా-పాక్ ఎకనామిక్ కారిడార్‌లో దాదాపు 30 వేల మంది చైనా జాతీయులు పనిచేస్తున్నారు. ముఖ్యంగా బలోచిస్థాన్, గ్వదార్ ప్రాంతాల్లో ముప్పు మరింత తీవ్రంగా ఉంది.

# ట్రంప్ వర్సెస్ బైడెన్

### క్షమాభిక్షల కోసం ఆటోపెన్ వాడటం వివాదాస్పదం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మాజీ ప్రెసిడెంట్ జోబైడెన్‌ల మధ్య ప్రత్యక్ష సమరం మొదలైంది. గత పాలక కార్యవర్గం మంజూరుచేసిన క్షమాభిక్షలు చెల్లవంటూ ట్రంప్ ప్రకటించడం దీనికి బీజం వేసింది. నాడు ఇచ్చిన క్షమాభిక్షలన్నిటిపై ఆటోపెన్ తో సంతకం చేయడం, వాటి గురించి అసలు బైడెన్‌కు ఏమీ తెలియవన్నది ట్రంప్ వాదన.
బైడెన్ నిద్ర మత్తులో ఉండగా రాజకీయ దుండగులు చాలామందికి క్షమాభిక్షలు ప్రసాదించగా, అవి చెల్లవని తేల్చిచెప్పారు. వాస్తవానికి నాడు బైడెన్ వృద్ధాప్య కారణాలతో అధ్యక్ష రేసు నుంచి వైదొలగిన విషయం తెలిసిందే.
తాజాగా ఆటోపెన్ వివాదం తెరపైకి రావడంతో అసలు ఆయన ఆరోగ్యం పైనే సందేహాలు వస్తున్నాయి. కానీ, ఇక్కడ బైడెన్ ఆటోపెన్ వాడారా..? లేదా అన్నది కూడా స్పష్టత లేదు. ఇక ట్రంప్ కూడా ఈ వ్యవహారంపై స్వల్పంగా స్వరం మార్చారు.
ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ "అది నా నిర్ణయం కాదు.. కోర్టులపై ఆధారపడి ఉంటుంది. కానీ, అవి చెల్లవని నేను చెప్పాను. ఏం జరిగిందనేది బైడెన్‌కు కచ్చితంగా తెలియకపోయి ఉండొచ్చు" అని వ్యాఖ్యానించారు.

**అసలు ఏమిటీ ఆటోపెన్!?**

ఆటోపెన్ అనేది వ్యవహారికంలో వచ్చిన పేరు. డూప్లికేట్ సంతకాలను నిజమైన ఇంకుతో చేసే యంత్రం అది. ఇవి ప్రజాజీవితంలో ఉండే కీలక వ్యక్తులు, సెలబ్రిటీలు వాణిజ్య అవసరాల కోసం భారీ సంఖ్యలో ఆటోగ్రాఫ్లు చేయడానికి వాడుతుంటారు.
ఒక ప్రింటర్ సైజులో యాంత్రిక హస్తంతో ఇది ఉంటుంది. ఇది ఒక సాధారణ పెన్ను లేదా పెన్సిల్‌ను పట్టుకోగలదు. దీనిలో ప్రోగ్రామ్ చేసిన సంతకానికి నకళ్లు రాయగలదు. తాజాగా వీటిపై మేరీల్యాండ్కు చెందిన సంస్థ 'ది ఆటోపెన్ కంపెనీ' స్పందిస్తూ సాధారణంగా వీటిని యూనివర్సిటీలు, గవర్నమెంట్ ఏజెన్సీలు, ఇతర సంస్థల్లో దాదాపు 60 ఏళ్ల నుంచి వాడుతున్నట్లు పేర్కొంది.
అంతేకాదు.. ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన నేతలు దీనిని కొన్నేళ్లుగా వాడుతున్నట్లు వెల్లడించింది.
19వ శతాబ్దం మొదట్లో ఓ ప్రత్యేకమైన పాలిగ్రాఫ్ యంత్రం వాడేవారు. దీంతో రెండు పెన్నులను వాడుతూ రాయడానికి వీలుండేది. 1803లో దీనిపై పేటెంట్ లభించింది. అప్పట్లో థామస్ జెఫర్సన్ ఆయన పదవీ కాలం అనంతరం కూడా దీనిని వినియోగించారు.
2005లో అమెరికాలోని జస్టిస్ డిపార్ట్‌మెంట్‌లోని ది ఆఫీస్ ఆఫ్ లీగల్ కౌన్సిల్ మార్గదర్శకాల ప్రకారం ఆటోపెన్ వాడటం చట్టబద్ధమే. గతంలో కూడా చాలామంది అధ్యక్షులు ఆటో పెన్ వినియోగించారు. వీరిలో బరాక్ ఒబామా ది పేట్రియాట్ యాక్ట్‌కు సంబంధించి తీసుకొన్న నిర్ణయంపై ఆటోపెన్ వాడి సంతకం చేయడం నాడు వివాదాస్పదంగా మారింది.


## స్పెషల్ ఒలంపిక్స్ వరల్డ్ వింటర్ గేమ్స్

- క్రీడాకారులకు ప్రధాని అభినందనలు
- 33 పతకాలు సాధించిన భారత బృందంపై ప్రశంసలు



గువాహటి : ఇటలీలోని టురిన్‌లో జరిగిన స్పెషల్ ఒలంపిక్స్ వరల్డ్ వింటర్ గేమ్స్ 2025లో 33పతకాలు సాధించిన భారత బృందం తమ అద్భుతమైన ఆటతీరుతో ప్రధాని నరేంద్ర మోదీ నుంచి అత్యద్భుతమైన ప్రశంసలు అందుకుంది. స్పెషల్ ఒలంపిక్స్ వరల్డ్ వింటర్ గేమ్స్‌లో వారి అత్యుత్తమ ప్రదర్శనను ప్రశంసించిన ప్రధాని మోడీ, "అత్యంత గర్వంగా ఉంది" మరియు వారి విజయాలకు అభినందనలు తెలిపారు.ప్రపంచ వేదికపై దేశం గర్వించేలా భారత బృందం 33 పతకాలను సొంతం చేసుకుంది.ప్రధాని మోదీ ఈరోజు పార్లమెంట్‌లో అథ్లెట్లతో సమావేశమై వారి అంకితభావం మరియు విజయాలకు అభినందనలు తెలిపారు. "ఇటలీలోని టురిన్‌లో జరిగిన స్పెషల్ ఒలింపిక్స్ వరల్డ్ వింటర్ గేమ్స్‌లో దేశానికి కీర్తి తెచ్చిన మా అథ్లెట్ల గురించి నేను చాలా గర్వపడుతున్నాను! పార్లమెంట్లో కాంటింజెంట్ ను కలుసుకుని, వారి విజయాలకు అభినందనలు తెలియజేసారు, "అని గతంలో ట్విట్టర్లో ఎక్స్‌లో రాశారు.


## మే 20న దేశవ్యాప్త కార్మికసమ్మెకు పిలుపు..!



దిల్లీ: దేశవ్యాప్త సమ్మెకు పలు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మే 20న ఈ సమ్మె జరగనుంది. లేబర్ కోడ్ రద్దు చేయడం, ప్రైవేటీకరణను నిలిపి వేయడం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ద్వారా క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపాలనే డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహించనున్నాయి. నెలవారీ కనీస వేతనం రూ. 26,000, ఉద్యోగుల పెన్షన్ పథకం కింద నెలవారీ పెన్షన్ రూ. 9,000 అందించడం కూడా సంఘాల డిమాండ్లలో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే విరాళాలతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి.. దాని ద్వారా ఏ పథకం కిందకు రాని వారికి నెలకు రూ. 6,000 ఇవ్వాలని కూడా యూనియన్ నాయకులు డిమాండ్లు వినిపించనున్నారు. కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జాతీయ సమావేశం నిర్వహించాయి. రెండు నెలల పాటు ప్రచారం జరపాలని కార్మిక సంఘాలన్నీ కలిపి ఈ నిర్ణయం తీసుకున్నాయి.
మే 20న దేశవ్యాప్త సమ్మెను నిర్వహించనున్నాయి. "రెండు నెలల తర్వాత నిర్వహించే సమ్మె.. భవిష్యత్తులో కార్మికులు, రైతుల దేశవ్యాప్త నిర్ణయాత్మక పోరాటాలకు నాంది పలుకుతుంది" అని ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలకు వ్యతిరేకంగా ఈ పోరాటం కొనసాగిస్తున్నట్లు కార్మిక సంఘాలు తెలిపాయి. కార్మిక వ్యతిరేక విధానాలు, శ్రామికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్డీయే సర్కార్‌కు వ్యతిరేకంగా సమ్మె జరుగుతుందని పేర్కొన్నాయి.

# మహారాష్ట్రలో ఉద్రిక్తతలు

### పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధింపు



మహారాష్ట్ర: మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లోని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్‌ల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. సోమవారం అర్ధరాత్రి నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తుంది.
నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ఈమేరకు స్థానిక పోలీస్ కమిషనర్ రవీందర్‌కుమార్ సింగల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.
నాగ్‌పుర్ నగర పరిధిలోని కొత్వాలి, గణేశ్‌పేట్, లకడ్‌గంజ్, పచ్పావులి, శాంతినగర్, సక్కర్‌దర, నందన్‌వన్, ఇమామ్వాడ, యశోధర నగర్, కపిల్‌నగర్‌లలో కర్ఫ్యూ విధించారు.
తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా కర్ఫ్యూ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఇక, నాగ్‌పుర్‌లోని హంసపురి ప్రాంతంలో రెండు వర్గాల మధ్య అర్ధరాత్రి ఘర్షణలు జరిగాయి. కొందరు దుండగులు వాహనాలకు నిప్పంటించడంతో పాటు ఆ ప్రాంతంలోని నివాసాలు, షాపులను ధ్వంసం చేశారు.
ఈ ఘటనల్లో దాదాపు 20 మంది గాయపడ్డారు. వారిలో 15 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. ఘర్షణకు కారకులైన 17 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు.
సోమవారం మధ్యాహ్నం మహల్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద బజరంగ్‌దళ్ కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శన అనంతరం సమస్య మొదలైంది. ఈ ప్రదర్శనలో ఓ వర్గానికి చెందిన మత గ్రంథాన్ని కాల్చారన్న వదంతులు వ్యాపించాయి. దీంతో మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
సోమవారం మధ్యాహ్నానికల్లా కొత్వాలి, గణేశ్‌పేట్ ప్రాంతాల్లోనూ హింస చెలరేగింది. చిట్నిస్ పార్క్, శుక్రవారి తలావ్ ప్రాంతాల్లో అత్యధికంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. సమస్యాత్మక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు.
మరోవైపు.. ఔరంగజేబు స్మారకం వద్ద భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లేవారు భద్రతా సిబ్బంది వద్ద రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతోపాటు తమ గుర్తింపుపత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# చైనాలో సైనిక జనరల్ అరెస్ట్..?



బీ.ఇంగ్ చైనా సైన్యంలో అధ్యక్షుడు జిన్పింగ్కు అత్యంత సన్నిహితమైన ఫుజియాన్ నాయకులు, జనరల్స్‌పై చర్యలు మొదలయ్యాయి. అత్యంత కీలకమైన సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ హి వైడాంగ్ అరెస్టయ్యారు. వాస్తవానికి ఈ కమిషన్‌కు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ఛైర్మన్. ఇటీవల కాలంలో చైనా కీలక పదవుల్లో ఉన్న వ్యక్తులను మార్చేస్తున్న క్రమంలో ఈ అరెస్టు జరగడం గమనార్హం. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ పదవి అత్యున్నతమైంది.
ఈ అరెస్టుతో మరికొంతమంది కీలక నాయకులను కూడా అదుపులోకి తీసుకొన్నారు. వీరిలో పీఎల్ఏ జనరల్ లాజిస్టిక్స్ డిపార్ట్ మెంట్ మాజీ మంత్రి ఝావో కేషిని కూడా కస్టడీలోకి తీసుకొన్నట్లు తెలుస్తోంది. ఝావో కేషి అరెస్టు కూడా అత్యంత కీలకమైంది. అతడు నాన్ జింగ్ మిలిటరీ రీజియన్‌లో జనరల్ లాజిస్టిక్స్‌లో అధిపతిగా పనిచేశారు.
దీంతోపాటు సైనిక బడ్జెట్, వనరుల కేటాయింపులు, రక్షణ పరిశ్రమలపై అతడి ప్రభావం ఉంది. సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ హి వైడాంగ్ సెక్రటరీ అత్యంత కీలకమైన సైనిక సమాచారం లీక్ చేశారనే ఆరోపణలపై దర్యాప్తును ఎదుర్కొంటున్నారు. ఇక వెస్టర్న్ థియేటర్ కమాండ్ డిప్యూటీ కమాండర్, ఫుజియాన్‌లో పనిచేసే చాలామంది జనరల్ను కూడా అదుపులోకి తీసుకొన్నట్లు తెలుస్తోంది. నేవీలో తూర్పు థియేటర్ కమాండర్, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిప్యూటీ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్ స్థానాలను కూడా జిన్పింగ్ సర్కారు ప్రక్షాళన చేసింది. ఈ అరెస్టులను ఆ దేశ రక్షణశాఖ ధ్రువీకరించాల్సి ఉంది. వాస్తవానికి ఈ ఫ్యాక్షన్ అధ్యక్షుడు జిన్ పింగ్‌కు అత్యంత సన్నిహితమైందిగా భావిస్తారు.
కానీ, అధ్యక్షుడే వారిని స్వయంగా అణచివేస్తున్నారా..? లేదా సైన్యంలో తనకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నవారిని అణచివేసే క్రమంలో చర్యలు తీసుకొన్నారో తెలియాల్సి ఉంది. ఇక చైనాలో గతేడాది కూడా మియావోలి అనే ఉన్నతస్థాయి సైనిక అధికారిని అరెస్టు చేశారు. ఆయన నాడు పొలిటికల్ వర్క్ డిపార్ట్మెంట్ డైరెక్టర్గా ఉన్నారు. అంతకుముందు చైనా రక్షణ మంత్రిని అరెస్టు చేశారు.



# కాంగ్రెస్ పార్టీతో బీసీలకు అన్యాయం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ.. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరా గాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదు అని ఆరోపించింది. ఇక విపి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారు.. అప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదు అని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని వాదించారు.. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సర్వే చేయించింది.. కానీ, ఆ నివేదికను ఇప్పటి వరకు బయట పెట్టలేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పుకొచ్చింది. ఇక, ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. బీసీ వర్గీకరణ కోసం మోడీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు?.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారో చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసిందన్నారు. ఇక, డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు? అని అడిగారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు? అని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు.

## 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు

# ఇంకా పూర్తి చేయని కేంద్ర ప్రభుత్వం



- బీసీ నేతలు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు
- ఎవరు అడగక ముందే రాహుల్ గాంధీ కులగణనకు డిమాండ్ చేశారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీ నేతలు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బలహీన వర్గాల లెక్క తేలాలని కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు.. బీసీలు తెలిపే అభినందనలు నాకు కాదు రాహుల్ గాంధీకి అందివ్వాలన్నారు. ఎవరు అడగక ముందే రాహుల్ గాంధీ కులగణన డిమాండ్ చేశారు.. ఆయన చెప్పినట్లుగానే కులగణన చేశామన్నారు. దాంతో పాటు అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చారు.. ఇప్పుడు చేశామని పేర్కొన్నారు. ఇక, 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కూడా చేయలేదు కేంద్రం.. చట్టబద్ధత లేని లెక్కలతో రిజర్వేషన్ పెంచలేమని సుప్రీం కోర్టు చెప్పింది.. అందుకే బీసీలు ఎంత మంది ఉన్నారో తేల్చే పని మనం చేశామని వెల్లడించారు.

ఇప్పుడు ఎవరి గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు.. బీసీల సహకారంతో ప్రభుత్వం వచ్చింది.. మీ సహకారం.. మేము ఏడాదిలోనే అమలు చేశామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇక, ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబ్ కమిటీకి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ వేశాం.. ఎట్లా న్యాయం చేస్తారని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ సీనియర్ నేత.. అధికారులకు చెప్పి చేయించే వ్యక్తి.. అధికారులు ఎట్లా ఉంటారో తెలుసు కదా.. ఎటు అంటే అటు బెండ్ చేస్తారు.. అందుకే చట్టం తెలిసిన వ్యక్తి కాబట్టి.. అందుకే ఉత్తమ్ అన్నని కమిటీ ఛైర్మన్ చేశామన్నారు. డెడికేషన్ కమిటి వేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.. ఇది పెద్ద సమస్య కాదు.. దీన్ని కొట్టేయిద్దమన్నారు అధికారులు.. కానీ, డెడికేషన్ కమిషన్ వేయండి అని కమిట్మెంట్ ఉన్న వ్యక్తిని నియమించాం.. రెండో విడత అవకాశం ఇచ్చినా.. కొందరు దుర్బుద్ధితో నమోదు చేసుకోలేదు.. మేము చేసే పాలసీ, ఎక్కడ టెస్ట్ పెట్టినా నిలబడాలి అనేదే మా ఆలోచన.. రాజకీయ పార్టీలు అనుమానం వ్యక్తం చేస్తాయి.. సహజమే.. వాటిని తప్పు పట్టలేమన్నారు. దేశంలో ఎక్కడ ఇలాంటి సర్వే చేయాలన్న తెలంగాణకి వచ్చి అధ్యయనం చేసేలా ఉండాలనేది మా ఆలోచన అని రేవంత్ రెడ్డి తెలిపారు.

## మూసీ ప్రక్షాళన జరగకుండా ఎంతో మంది

# ఎన్నో రకాలుగా ప్రయత్నం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మూసీ ప్రక్షాళనపై తెలంగాణ శాసన మండలిలో మంత్రి శ్రీధర్ బాబు కీలక విషయాలు వెల్లడించారు. మూసీ ప్రక్షాళన జరగకుండా ఎంతో మంది ఎన్నో రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఈ విషయంలో ప్రభుత్వం వెనకడుగేయదని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనకు అన్ని పార్టీలు సహకరించాలి. డీపీఆర్ రూపకల్పనలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నా. మూసీ ప్రక్షాళన పేరిట బీఆర్ఎస్ పార్టీ హడావుడి చేసింది. కానీ.. చేసిందేం లేదు. చిన్న చిన్న తప్పులను భూతద్దంలో చూపించడం సరి కాదు.

ప్రతి దానిని రాజకీయం చేయొద్దు. ఇది మన బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీస్తుందని గుర్తించాలని సూచించారు. హైదరాబాద్ నగర వాసులకు అత్యుత్తమ జీవన ప్రమాణాలను కల్పించాలన్నదే మా సంకల్పం. స్వచ్ఛమైన గాలి, నీటిని అందించేందుకే మా ఈ ప్రయత్నం. మూసీ పునర్జీవనమే మా లక్ష్యం. మూసీ రివర్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ద్వారా మూసీ ప్రక్షాళనను దశల వారీగా చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళన పనుల్లో ఎలాంటి జాప్యం లేదు. డీపీఆర్ సిద్ధం అవుతోంది. మొదటి దశలో బాపుఘాట్ దగ్గర గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరిట పనులు చేపడతాం. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ రెడీ అవుతుందని తెలిపారు.

# ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న ప్రభుత్వం

- కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుంది
- దీని పైన స్పీకర్కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పాం
- మాజీ మంత్రి హరీష్రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుంది. దీని పైన స్పీకర్కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్రావు చిట్ చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్సైట్లో పెట్టడం లేదు అని హరీశ్రావు తెలిపారు.

ఆంధ్ర జలదోపిడి కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న యాసంగి పంటలు ఎండిపోతున్నాయి అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్తో నిన్ననే ఫోన్లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్రావు డిమాండ్ చేశారు.

## మేడిగడ్డ వ్యవహారం.. కేటీఆర్ పిటిషన్పై

# హైకోర్టులో విచారణ

## ధర్మాసనం తీర్పు రిజర్వ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్పై మహాదేవ్పూర్ పీఎస్లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరవు న్యాయవాది అన్నారు.

నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. సాక్ష్యులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

# బీజేపీ చొరవతోనే సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ పరిష్కారం



- వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోడీకి అసెంబ్లీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు
- సుప్రీం కోర్టు వరకే పరిమితం అవుతుందనుకున్న వర్గీకరణ నేడు ఫలించింది
- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోడీకి అసెంబ్లీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాలని బీజేపీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ అన్నారు. ఎన్నో ఏండ్ల కల ఎస్సీ వర్గీకరణ నేడు సహకారమైంది.. సుప్రీం కోర్టు వరకే పరిమితం అవుతుందనుకున్న వర్గీకరణ నేడు ఫలించిందన్నారు. నాడు ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి.. నేడు కూడా వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నాయి.. వర్గీకరణ కోసం నాడు మందకృష్ణ చేసిన ఉద్యమానికి ఎన్నో అవహేళనలు, అవరోధాలు ఎదురయ్యాయి.. ఆయన పోరాటానికి నేడు ప్రతిఫలం దక్కింది.. బీజేపీ చొరవ వల్లే సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం అయ్యింది అని వెల్లడించారు. గ్రూప్ 1, 2, 3లుగా కాకుండా , , లుగా ఉండాలని ఎస్సీ వర్గాలు భావిస్తున్నాయి.. ప్రభుత్వం కూడా ఆవైపుగా దృష్టి పెట్టాలని పాయల్ శంకర్ కోరారు. ఇక, గ్రూప్ 1, 2, 3ల వల్ల ఎస్సీ వర్గాలు అసంతృప్తితో ఉన్నాయని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. అసంతృప్తితో ఉన్న ఆయా వర్గాలని పిలిచి చర్చలు చేయాలని కోరుతున్నాను.. వర్గీకరణ వల్ల ఎస్సీ సామాజిక వర్గాల బ్రతుకుల్లో సంపూర్ణ మార్పులు రావాలి.. అలాగే, సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఉపయోగించుకోకపోతే అధికారులపై చర్యలు తీసుకునేందుకు చట్టాల్లో మార్పులు తేవాలన్నారు. సబ్ ప్లాన్ నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు కావడం లేదు.. వర్గీకరణతో ఎస్సీ వర్గాలకు సామాజిక న్యాయం సమానంగా జరగాలంటే సమూలంగా మార్పులు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ పాత్ర ఏంటో అందరికీ తెలుసు.. ఎస్సీల కల సాహకారం కావడంలో మోడీ ప్రధాన పాత్ర పోషించారు.. రాష్ట్రంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ కీలక పాత్ర పోషించారు.. సుప్రీం కోర్టు తీర్పుకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణపై ముందుకు వెళ్తున్న ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలువుతున్నామని పాయల్ శంకర్ వెల్లడించారు.

# సీఎం అనుచిత వ్యాఖ్యలు

- తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిందే..కేసీఆర్
- బీఆర్ఎస్ రాష్ట్ర నేత దూసరి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం నోటికి వచ్చినట్లు మాట్లాడటం సబబు కాదని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిందే కేసీఆర్ అన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ను విమర్శించడం రేవంత్ రెడ్డికి తగదన్నారు. పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ ను విమర్శిస్తే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని, గట్టిగా బుద్ధి చెప్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా కార్యకర్త స్థాయి నుండి కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన విషయాన్ని మర్చిపోవద్దని తెలిపారు. రాజకీయ విలువలు తెలిసినవారు ఇలా మాట్లాడడం ఎంతవరకు సబబని దూసరి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి వివాస్పద వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, కక్షసాధింపు రాజకీయాలకు స్వస్తి పలకాలని దూసరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

- దళిత బహుజన పార్టీ (డిబిపి) ఎన్నికల గుర్తు అగ్గిపెట్టి
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేటాయించడం జరిగింది
- పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రెడ్ హిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో జరిగిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం కమిషన్ కార్యదర్శి అధ్యక్షతన ఉదయం జరిగింది. ఈ సమావేశంలో దళిత బహుజన పార్టీ తరవున పార్టీ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ పాల్గొనడం జరిగింది. త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పంచాయతీ రాజ్. స్థానిక మున్సిపల్. నగర మున్సిపల్ కార్పొరేషన్ జరిగే లోకల్ బాడీ ఎన్నికలలో దళిత బహుజన పార్టీ తరవున అగ్గిపెట్టె గుర్తుపై గుర్తు పై అభ్యర్థులు పోటీ చేస్తారని కృష్ణ స్వరూప్ తెలిపారు. తమ పార్టీకి అడ్డుపెట్టి గుర్తు ను కేటాయించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారికి కృష్ణ స్వరూప్ అభినందనలు తెలియజేశారు. వచ్చే స్థానిక ఎన్నికలలో దళిత బహుజన ప్రజలను అన్ని దోపిడీ కుల పార్టీలు మోసం చేశాయని ఆరోపించారు. ఇలాంటి మనువాద ప్రజా వ్యతిరేక పార్టీలను రానున్న స్థానిక ఎలక్షన్స్ లలో గట్టి బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు.



# బీసీ మహిళలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలి

- మహిళ బిల్లులో జనాభా ప్రకారం సబ్-కోటా ఇవ్వాలి
- బీసీలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత లేదు
- మద్యపానాన్ని నిషేధించాలి..సినిమాల్లో అశ్లీల దృష్యాలను అరికట్టాలి
- బీసీ జాతీయ మహిళా సదస్సులో ఎంపీలు

ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్, వద్దిరాజు రవిచంద్ర,బీద మస్తాన్ రావు, మాజీ ఎంపీ అజీజ్ పాషా

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. బీసీల సమస్యలపై ఢిల్లీలో చర్చ జరిగింది. జాతీయ బీసీ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు మట్టా జయంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఎంపీలు ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, ఈటల రాజేందర్, వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33శాతం రిజర్వేషన్లో బీసీ మహిళలకు 50శాతం సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళ సబ్ కోటాకు రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలని ఎంపీలు కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ మహిళలకు సబ్ కోటా బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ పార్లమెంటులో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్–కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో లోక్ సభలో కూడా ఆమోదం పొందింది. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నాం. బి.సి. లంటే చిన్న చూపా? బి.సి సబ్ కోటా గురించి అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మాణం చేసి చేతులు దులువుకుంటే సరిపోతుండా? అని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగం ఉన్న బి.సి. మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు.

మహిళ ఎల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరాడు రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారు. కాని ఉద్యోగాలలో రిజర్వేషన్లుపెడితే కేంద్ర ప్రభుత్వం లోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్ట్రలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని అన్నారు. మహిళలకు రక్షణ కోసం ఇప్పటికీ అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిషేద చట్టం, అత్యాదార, నిరోదక చట్టం, నిర్భయ చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, దీశా చట్టం లాంటి 19 చట్టాలు వచ్చిన్నపటికి వారి పై అత్యాచారాలు తగ్గలేదు. వురుకాదికృత తగ్గలేదు మహిళల రక్షణ కోసం మరిన్ని చట్టాలు తేవలసిన అవసరం ఉందన్నారు. మహిళలను చైతన్యం చేయాలి. అధికారంలో వాటా ఇవ్వాలని కృష్ణయ్య కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం విదించినవుడే మహిళా ప్రగతి జరుగుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గుతాయి. మద్యపానాన్ని నిషేదించాలని అందులో మొదటి దశలో బెల్టుషావులు ఎత్తివేయాలని జాతీయ రహదారులు ప్రధాన రహదారిలో పక్కన ఉన్న మద్యం దుకాణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలాగే రాత్ర ఏడు గంటల తర్వాత మద్యం దుకాణాలు మూసి వేయాలని కోరాడు డ్రగ్స్ను పూర్తిగా మార్కెట్ నుంచి తొలగించాలని కోరారు. బీహార్ లో మద్యపాన నిషేధం విధించిన తర్వాత అత్యాచారాలు, హత్యలు తగ్గిపోయాయి. గతంలో మన రాష్ట్రంలో కూడా మద్యపాన నిషేధం అమలులో ఉన్నప్పుడు అత్యాధారాలు, హత్యలు, హింసాత్మక సంఘటనలు తగ్గాయి. మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్యపాన నిషేధం విదించాలని పెద్ద ఎత్తున ఉద్యమిందాలని కృష్ణయ్య పిలువునిచ్చారు. రోడ్ల పైనే మీదనే తాగుతున్నారు, తూగుతున్నారు. ఈ పరిస్థితి అరికట్టకపోతే ఇంకా శాంతి–భద్రతలు చేజారి పోతుందన్నారు. మద్యపాన నిషేదం కోసం మహిళలు ఉద్యమించాలని పిలువునిచ్చారు. అలాగే స్త్రీలపై అత్యాచారాలు, హత్యలకు సినిమా రంగం కూడా తోదవుతుందన్నారు. సినిమాలలో అసభ్యకర అంశాలు ముఖ్యంగా నగ్న, అర్ధనగ్న, సెక్స్ దృశ్యాలు పూర్తిగా నిషేధించాలని కోరారు. కొన్ని సీరియల్స్, సోషల్ మీడియాలు కూడా వ్యాపార దృక్పథంతో సెక్స్ ప్రేరేపించే దృశ్యాలు, మాటలు, డైలాగులను కొనసాగిస్తున్నారని వీటిని తొలగించాలని కోరారు. అట్టడుగు స్థాయి ప్రేక్షకులకు ముఖ్యంగా యువత సినిమా ప్రభావంతో ఒంటరి మహిళలపై అత్యాచారాలకు పాల్పడే స్థాయికి దృశ్యాలు వురిగొల్పు తున్నాయి నేటితరం సినిమాలు. సెక్సు సినిమాలు, నగ్న– అర్ధ నగ్న దృశ్యాలు యువతను చెడుదారి పట్టిస్తుందని విమర్శిందారు. సమాజాన్ని ఈ అసభ్య సినిమాలే భ్రష్టు పట్టిస్తున్నయని విమర్శించారు. వీలైతే సినిమా ద్వారా ప్రేక్షకులకు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందిస్తూ, సమాజానికి మంచి చేసే విధంగా సినిమాలు రావాలి, సినిమా ద్వారా సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలపై సమరం చేసిన దర్శకుల లోటు ప్రస్తుత తరం సినిమా పరిశ్రమలో ఎక్కువ కనిపిస్తోంది. ఒక సాధారణ పౌరుని కంటే కూడా ఒక సినిమా ద్వారా లక్షల మంది యువతను ప్రభావితం చేసే సినిమా దర్శకులకు, హీరోలకు సామాజిక బాధ్యత అధికంగా ఉందని గమనించి సినిమాలు తీస్తే సమాజానికి ఉపయోగకరంగా ఉంటుంది. సినిమాలలో నైతిక, మానవ విలువలు పెంపొందించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ నేతలు దుర్గా నరేశ్, పద్మలత, గుజ్జ సత్యం, నందగోపాల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలను నియంత్రించాలి

## టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో ఆకాశాన్నంటున్న నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు నానా బాధలు పడుతున్నారని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వం పై ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో వివిధ రకాల వస్తువులపై ఇష్టారాజ్యంగా ధరలను పెంచుతున్న మార్చెంట్ వర్గాల పై చర్యలు తీసుకోవాలని అన్నారురు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఒక బియ్యం రేషన్ కార్డు పై మనిషికి 5.కిలోల చొప్పున ఇంట్లో ఎంత మంది ఉంటే వారికీ ఉచితంగా ఇస్తున్న సంగతి తెలిసిందే. అలాగే వివిధ మార్చంట్లలో ఇష్టారాజ్యంగా షావు యజమానులు ధరలను గత 10, 15.రోజులుగా పెద్ద మొత్తంలో పెంచుతున్నారని, వాణిజ్య పన్నుల శాఖ నియంత్రణ కొరవడడంతో ప్రజలు నానా బాధలు పడుతున్నారని జె దశరథ్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. వీటిని నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరల స్థిరీకరణ పట్ల ఒక చట్టం తీసుకురావాలన్నారు. వివిధ రకాల వస్తువులపై వాణిజ్య పన్నుల శాఖ ఆన్లైన్ తొకుడిన ఒక యాప్ ద్వారా వీటిని ప్రభుత్వం పర్యేక్షణలో ఎప్పటికప్పుడు అప్డేట్ చేసేవిధంగా వారి దోపిడీని అరికట్టే విధంగా ప్రజలను ఆదుకోవాలని సూచించారు.

సూర్య
features@suryaa.com
కలర్స్ — LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
బుధవారం
19 మార్చి 2025






# ముక్కలు కానున్న దాయాది దేశం

## మత విద్వేషాలతో నాలుగు దేశాలుగా అవతరణ? ఇప్పటికే ఉగ్రవాదంతో ఆద్యంతం సతమతం

**పెద్ద భూభాగం.. తక్కువ జనాభా.. విలువైన ఖనిజ సంపద.. ఇలాంటి ప్రాంతం ఎలా ఉండాలి? అమెరికా, యూరప్ దేశాల్లా వెలిగిపోవాలి. కానీ, అలా లేదు. నిత్యం తీవ్రవాదంతో రక్తసిక్తంగా మారింది. ఎప్పుడు, ఎక్కడ, ఎలా బాంబ్ పేలుతుందో తెలియక నిత్యం భయంతో బతకాలి అక్కడి జనం. నా అనుకున్న పాలకులే పచ్చిగా మోసం చేసిన తర్వాత వచ్చిన కోపం అది. పాకిస్తాన్ ద్రోహంతో రగిలిపోతున్న బలూచిస్తాన్ కథ ఇది. బలూచిస్థాన్ ప్రజలు పాకిస్తాన్ను ఎందుకు తమ శత్రువుగా భావిస్తారు..? పాక్ పితామహుడు జిన్నా ద్రోహం చేశాడని ఎందుకు అంటారు..? రైలు హైజాక్ వెనుక కారణం ఇదేనా..? పాకిస్తాన్ ద్రోహానికి బలూచిస్తాన్ బలయ్యిందా..? మరిన్ని వివరాలలోకి వెళితే....**

పాకిస్థాన్ నిత్యం సమస్యలతో సతమతమవుతున్నా మన దేశంలోకి ఉగ్రవాదులను పంపించడం మానడం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదుల కారా నాగా మారిన ఆ దేశం ఇప్పుడు ఆర్థికంగా దివాలా తీసింది. కశ్మీర్ను భారత్ నుంచి విడదీసి కలుపుకోవాలన్న కుట్ర ఎప్పటికీ నెరవేరదని తెలిసినా.. కుయుక్తులు మానడం లేదు. భారత్ను ముక్కలు చేయాలని పలు ప్రాంతాల్లో వేర్పాటువాదాన్ని ఎగదోసింది. 1971లో పాక్ పాలకుల దమనకాండకు నిరసనగా భారత్ సాయంతో తూర్పు పాకిస్థాన్ 'బంగ్లాదేశ్'గా అవతరించింది. ఇది జరిగి 50 ఏళ్లు దాటినా ఎలాంటి పాఠాలు నేర్వని దాయాది దేశం నేడు ముక్కలుగా చీలిపోయేందుకు సిద్ధంగా ఉంది.

**ముహమ్మద్ అలీ జిన్నా బలూచ్ ప్రజలకు చేసిన ద్రోహం :** పాకిస్తాన్ నుండి విడిపోవడానికి పోరాడుతున్న ఈ గ్రూపు, భద్రతా సిబ్బందితో సహా 100 మంది ప్రయాణికులను బందీలుగా తీసుకున్నారు. పాకిస్తాన్ వ్యవస్థాపక పితామహుడు ముహమ్మద్ అలీ జిన్నా బలూచ్ ప్రజలకు చేసిన ద్రోహమే ఈ తిరుగుబాటుకు మూలకారణమన్నది విశ్లేషకులు చెబుతున్న మాట.

**పాకిస్తాన్ రాజ్యానికి వ్యతిరేకంగా 1948 నుండి పోరాటం :** నిజానికి, బలూచ్ జాతీయవాదులు పాకిస్తాన్ రాజ్యానికి వ్యతిరేకంగా 1948 నుండి పోరాటం సాగిస్తున్నారు. 1958-59, 1962-63, 1973-77లో హింసాత్మక స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాలకు బలూచిస్తాన్ సాక్ష్యంగా నలిచింది. మధ్య మధ్యలో ఈ ఉద్యమ ప్రభావం కనిపించినప్పటికీ.. తాజా ఉద్యమం మాత్రం 2003 నుండి ఉధృతంగా కొనసాగుతోంది. ఈ క్రమంలోనే.. మార్చి 11న, %దీూా% ఉగ్రవాదులు క్వెట్టా-పెషావర్ జాఫర్ ఎక్స్ప్రెస్ను పట్టాలు తప్పించి.. వందలాది మంది ప్రయాణికులను బందీలుగా చేసుకున్నారు. ప్రస్తుతం ప్రయాణి కులంతా బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ గన్ పాయింట్లో వణికిపోతున్నారు. అయితే, ఇలాంటి పరిస్థితులకు.. ఇంతటి పోరాటానికి కారణం పాకిస్తాన్ పాలకుల స్వార్థపూరిత, నిరంకుశ వైఖరే కారమని బలూచిస్తాన్ ప్రజలు చెబుతారు.

**పంజాబ్ ఆధిపత్య రాజకీయాలతో విస్మరించబడిన బలూచ్ :** బలూచిస్తాన్ ప్రాంతం శుష్కమైనదే కానీ ఖనిజ సంపదతో కూడిన ప్రావిన్స్. అక్కడి ప్రజలు చారిత్రాత్మకంగా పాకిస్తాన్లోని పంజాబ్ ఆధిపత్య రాజకీయాలతో విస్మరించబడుతున్నారనే భావనలో ఉన్నారు. నిజానికి, బలూచ్ ప్రజలు ఆర్థికంగా అణచివేయబడిన జనంగా బతుకుతున్నారు. వాళ్ల భూమిలోని ఖనిజ సంపదను పాకిస్తాన్ ప్రభుత్వానికి నిధులు సమకూర్చడానికి దోచుకుంటున్నారని ఎప్పటి నుండో ఆందోళనలు ఉన్నాయి. బలూచ్ ప్రజల ఆగ్రహానికి గురైన సందర్భాల్లో ఒకటి.. పాకిస్తాన్ చైనా సహాయంతో అభివృద్ధి చేస్తున్న గ్వాదర్ ఓడరేవు.

**బెలూచిస్థాన్ స్వాతంత్ర్య పోరాటం :** బ్రిటిష పాలనలో సంస్థానంగా ఉన్న బెలూచిస్థాన్ను పాకిస్థాన్ ఏర్పడిన అనంతరం బలవంతంగా విలీనం చేశారు. సహజ వనరులు ఎక్కువగా ఉన్నా.. స్థానికులకు ఇవ్వకుండా దోచుకోవడం ప్రారంభం కావడంతో బెలూచీలు తమకు ప్రత్యేక దేశం కావాలని పోరాడుతున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న గ్వదర్ నౌకాశ్రయం నుంచి చైనాలోని కాష్గర్ వరకు 'చైనా పాకిస్థాన్ ఆర్థిక నడవా'ను నిర్మించారు. బెలూచీల ఉద్యమాన్ని తీవ్రంగా అణిచివేయడంతో వీరు గెరిల్లా పోరాటం చేస్తున్నారు.

**సింధుదేశ్ డిమాండ్ :** దేశ విభజన అనంతరం లక్షలాదిమంది ముహజర్లు భారత్ నుంచి సింధ్కు వచ్చి స్థిరపడ్డారు. వీరిని పంజాబీ పాలకులు చిన్నచూపు చూడటంతో తమకు ప్రత్యేక దేశం ఇవ్వాలన్న ఉద్యమం ప్రారంభమైంది. స్థానిక సింధ్ ప్రజల నుంచి ఈ డిమాండ్కు పెద్దఎత్తున మద్దతు లభిస్తోంది. దేశానికి జీవనాడైన కరాచీ రేవు ఈ రాష్ట్రంలో ఉంది.

**గ్వాదర్ ఓడరేవు చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్లో భాగం :** అందుకే, గతంలో బలూచ్ మిలిటెంట్ గ్రూపులు.. ఓడరేవు పనుల్లో ఉన్న చైనా ఇంజనీర్లపై దాడి కూడా చేశాయి. ఈ గ్వాదర్ ఓడరేవు చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్లో భాగంగా ఉంది. అయితే, ఇంతగా వీళ్లు పోరాడుతున్నప్పటికీ.. బలూచ్ జాతీయవాద ఉద్యమ నాయకత్వం చాలా విచ్ఛిన్నంగా ఉందనే అభిప్రాయలు ఉన్నాయి. ఫలితంగా, బలూచ్ జాతీయవాద ఉద్యమం దాని లక్ష్యాలలో.. దాని వ్యూహాలలో ఏకీకృతం కాలేదని విశ్లేషణలు ఉన్నాయి.

**2004లో ప్రారంభమైన తాజా సాయుధ తిరుగుబాటు :** అయితే, 2004లో ప్రారంభమైన తాజా సాయుధ తిరుగుబాటు తర్వాత.. 2006లో పాకిస్తాన్ దళా లు.. బలూచ్ గిరిజన పవర్ఫుల్ నాయకుడు అక్బర్ ఖాన్ బుగ్టిని హత్య చేశారు. ఈ ఘటన తర్వాత బలూచ్ ఉద్యమం మరింత ఊపందుకుంది. బలూచిస్తాన్లోని సహజ వాయువు ఆదాయంలో ఎక్కువ స్వయంప్రతిపత్తి, వనరుల నియంత్రణ, న్యాయమైన వాటా కావాలని బుగ్టి%ఔ% పాకిస్తాన్ని డిమాండ్ చేశాడు. అయితే, దీనికి ముందు కూడా 1970లలో బలూచ్ మిలిటెన్సీ చర్యలు అత్యంత రక్తపాతాన్ని సృష్టించిన సంఘటనలు కూడా లేకపోలేదు. ఎక్కువ కాలం కొనసాగిన పోరాటాల్లో అది కూడా ఒకటి. నిజానికి, 1971లో పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బలూచిస్తాన్లోని నేషనల్ అవామి పార్టీ నాయకుల నుండి ఎక్కువ స్వయంప్రతిపత్తి కోసం డిమాండ్లు పెరిగాయి.

**1977 వరకు నాలుగేళ్లు పూర్తి స్థాయి సాయుధ తిరుగుబాటు :** అయితే, నాటి ప్రధాన మంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో ఈ డిమాండ్లను తోసిపుచ్చడంతో నిరసనలు పెరిగాయి. 1973లో భుట్టో అక్బర్ ఖాన్ బుగ్టి నేతృత్వంలోని బలూచిస్తాన్ ప్రావిన్షియల్ ప్రభుత్వాన్ని రద్దు చేసి, ఇరాక్ రాయబార కార్యాలయంలో బలూచిస్తాన్ తిరుగుబాటుదారుల కోసం ఉద్దేశించిన ఆయుధాల నిల్వ దొరికిందనే కుట్రతో పెద్ద ఎత్తున సైనిక చర్యను ప్రకటించాడు. దీని ఫలితంగా 1977 వరకు నాలుగు సంవత్సరాలు పూర్తి స్థాయి సాయుధ తిరుగుబాటు కొనసాగింది. దీనిని నాల్గవ బలూచిస్తాన్ వివాదంగా పిలుస్తారు.

**దాదాపు 55 వేల మంది బలూచ్ గిరిజనులు :** నివేదికల ప్రకారం, మర్రి, మెంగల్, బుగ్టి అనే గిరిజన నాయకుల నాయకత్వంలో దాదాపు 55 వేల మంది బలూచ్ గిరిజనులు.. 80 వేల మంది పాకిస్తాన్ సైనిక సిబ్బందిపై పోరాటం సాగించారు. ఇది ప్రపంచ చరిత్రలో చాలా సంచలన పోరాటం కూడా. అయితే, పాకిస్తాన్ వైమానిక దళం బలూచిస్తాన్ గ్రామాలపై బాంబు దాడి చేసి వేలాది మంది బలూచ్ పౌరులను చంపింది. ఈ వివాదం ఎంతగా పెరిగిందంటే, బలూచ్ జాతీయవాదం తన సొంత బలూచ్ ప్రాంతంలోకి వ్యాపిస్తుందని భయపడి.. ఇరాన్ కూడా పాకిస్తాన్కు సైనిక సహాయం అందించింది.

**సైనిక తిరుగుబాటులో భుట్టో తొలగింపు :** దీనితో.. 1977లో, జనరల్ జియా-ఉల్-హక్ సైనిక తిరుగుబాటులో భుట్టోను తొలగించాడు. గిరిజనులకు క్షమాభిక్ష మంజూరు అయ్యింది. ఇక, బలూచిస్తాన్ నుండి సైన్యాన్ని ఉపసంహరించుకున్న తర్వాత సాయుధ పోరాటం ముగిసింది. అయితే, దీని తర్వాత.. మరో రెండు బలూచిస్తాన్ సంఘర్షణలు జరిగాయి.

: **భారత్ సహకరిస్తే.. బలూచ్ బయటపడేదా..?** ఇంతకీ, బలూచిస్తాన్ను పాకిస్తాన్ ఎలా మోసం చేసింది..? దీని వెనుక, పాక్ పితామహుడి పాత్ర ఎంతుంది..? అసలు, బలూచిస్తాన్ను పాకిస్తాన్లో ఎలా విలీనం చేశారు..? అప్పుడు, బలూచ్ పాలకుల పరిస్థితి ఏంటీ..? ముహమ్మద్ అలీ జిన్నా ఎలాంటి కుయుక్తులను పన్నారు..? భారత్ సహకరిస్తే.. బలూచ్ బయటపడేదా..?

**1954లో పాకిస్తాన్ వన్ యూనిట్ పథకం ప్రారంభం :** 1954లో, పాకిస్తాన్ వన్ యూనిట్ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా దాని ప్రావిన్సులను పునర్వ్యవస్థీకరించారు. ఇందులో భాగంగా.. బలూచిస్తాన్ను ఇతర ప్రావిన్సులతో ఒక యూనిట్ కింద విలీనం చేయడం వలన.. దాని స్వయంప్రతిపత్తి తగ్గింది. ఇది బలూచ్ నాయకులలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ క్రమంలోనే, కలాత్ ఖాన్ అయిన నవాబ్ నౌరోజ్ ఖాన్ 1958లో స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. పాకిస్తాన్ దళాలపై గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించాడు.

**1959లో పాకిస్తాన్ హామీలతో లొంగిపోయేలా మోసం :** అయితే, 1959లో, పాకిస్తాన్ నౌరోజ్ ఖాన్ను దయతో కూడిన హామీలతో లొంగిపోయేలా మోసం చేసింది. బదులుగా, నౌరోజ్, అతని కుమారులు అరెస్టు అయ్యారు. అతని ఐదుగురు బంధువులను ఉరితీశారు. పాకిస్తాన్ చేసిన ఈ ద్రోహం బలూచ్లో ఆగ్రహాన్ని మరింత తీవ్రతరం చేసింది. బలూచ్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత బలంగా మార్చింది.

**వన్ యూనిట్ సూత్రాన్ని అంగీకరించని బలూచిస్తాన్ :** నిజానికి, బలూచ్ ఎప్పుడూ వన్ యూనిట్ సూత్రాన్ని అంగీకరించలేదు. ఐదు సంవత్సరాల పాటు అల్లకల్లోలంగా ఉన్న ఈ ప్రావిన్స్ 1963లో మూడవ బలూచిస్తాన్ సంఘర్షణను ఎదుర్కొంది. షేర్ ముహమ్మద్ బిజ్రానీ మర్రి నేతృత్వంలో జరిగిన ఈ తిరుగుబాటు లక్ష్యం పాకిస్తాన్ బలూచిస్తాన్లోని గ్యాస్ నిల్వల నుండి వచ్చే ఆదాయాన్ని పంచుకోవాలనే. అలాగే, వన్ యూనిట్ పథకాన్ని రద్దు చేయాలని, బలూచ్ తిరుగుబాటుదారులను విడుదల చేయాలని బలవంతం చేశారు.

**1970లో వన్ యూనిట్ విధానం రద్దు :** ఈ తిరుగుబాటు 1969లో సాధారణ క్షమాభిక్ష, బలూచ్ వేర్పాటువాదులను విడుదల చేయడంతో ముగిసింది. ఇక, 1970లో, వన్ యూనిట్ విధానాన్ని రద్దు చేసిన తర్వాత బలూచిస్తాన్ నాలుగు ప్రావిన్సులలో ఒకటిగా గుర్తించబడింది. అయినా.. బలూచిస్తాన్ ప్రజలకు ఎలాంటి శాంతీ రాలేదు. ఏ ప్రయోజనం దక్కలేదు.

**పూర్తి బలూచిస్తాన్ను ఏర్పాటు చేయాలని నిర్ణయం :** అయితే, ఖాన్ మీర్ అహ్మద్ యార్ ఖాన్ నేతృత్వంలోని కలాత్ ఖాన్ స్వాతంత్ర్యాన్ని కోరుకున్నారు. కలాత్ ఖాన్ 1946లో ముహమ్మద్ అలీ జిన్నాను బ్రిటిష్ క్రౌన్ ముందు తన కేసును వాదించడానికి తన న్యాయ సలహాదారుగా నియమించుకున్నాడు. ఆగస్టు 4, 1947న ఢిల్లీలో జరిగిన సమావేశంలో, లార్డ్ మౌంట్బాటెన్, కలాత్ ఖాన్, జవహర్లాల్ నెహ్రూ హాజరైనప్పుడు, కలాత్ ఖాన్ స్వాతంత్ర్యం కోసం తీసుకున్న నిర్ణయాన్ని జిన్నా సమర్థించారు. జిన్నా పట్టుబట్టడంతో, ఖరన్, లాస్ బేలను కలాత్లో విలీనం చేసి, పూర్తి బలూచిస్తాన్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే, ఆగస్టు 15, 1947న కలాత్ స్వాతంత్ర్యం ప్రకటించింది.

**1947 అక్టోబర్ సమావేశంలో కలాత్ను పాకిస్తాన్లో విలీనం చేసే.. :** అయితే, అది స్వతంత్ర సార్వభౌమ రాజ్యంగా ఉన్నప్పటికీ, సెప్టెంబర్ 12న బ్రిటిష్ మెమోరాండం ప్రకారం.. కలాత్ స్వతంత్ర రాజ్యంలో అంతర్జాతీయ బాధ్యతలను చేపట్టలేమని పేర్కొన్నారు. 1947 అక్టోబర్లో జరిగిన వారి సమావేశంలో.. కలాత్ను పాకిస్తాన్లో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఖాన్ను జిన్నా కోరాడు. అయితే జిన్నా వాదనను కలాత్ ఖాన్ తిరస్కరించారు. వెంటనే భారతదేశంతో సహా అనేక వర్గాల నుండి ఖాన్ సహాయం కోరారు. అయితే, ఎక్కడి నుండీ సహాయం అందకపోవడంతో.. చివరకి కలాత్ ఖాన్ లొంగిపోవాల్సి వచ్చింది. అదే ఏడాది మార్చి 26న, పాకిస్తాన్ సైన్యం బలూచ్ తీర ప్రాంతంలోకి ప్రవేశించింది. ప్రాణ భయంతో కలాత్ ఖాన్.. ముహమ్మద్ అలీ జిన్నా నిబంధనలకు అంగీకరించాల్సి వచ్చింది.

**1948లో పాకిస్తాన్పై మొదటి సాయుధ తిరుగుబాటు :** కలాత్ ఖాన్ పాకిస్తాన్లో విలీనం చేయడానికి సంతకం చేసినప్పటికీ.. ఖాన్ సోదరుడు ప్రిన్స్ అబ్దుల్ కరీం, 1948లో పాకిస్తాన్పై మొదటి సాయుధ తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. అయితే, ఆ తిరుగుబాటును కొద్దిసేపటికే పాకిస్తాన్ అణచివేసినప్పటికీ, అది బలూచ్ జాతీయవాదానికి బలమైన బీజాలు వేసింది. కాబట్టి, 226 రోజుల పాటు స్వతంత్రంగా ఉన్న తర్వాత, బలూచిస్తాన్ పాకిస్తాన్లో విలీనం అయినప్పటికీ.. ఇప్పటికీ అక్కడ శాంతి నెలకొనలేదు.

**75 సంవత్సరాల క్రితం జరిగిన ద్రోహం :** ఎందుకంటే, ఆ విలీనం ప్రజల సంకల్పంతో కాదు, జిన్నా చేసిన ద్రోహం, పాకిస్తాన్ సైనిక శక్తి ద్వారా లాక్కోబడింది. 75 సంవత్సరాల క్రితం జరిగిన ఈ ద్రోహం.. అక్కడి ప్రజలను, ఆ ప్రాంత వనరులను ఇప్పటికీ దోపిడీ చేయడం.. బలూచ్ ప్రజల సాయుధ ప్రతిఘటనకు బలమైన మూలాలుగా ఉన్నాయి. మోసపోయిన్ బలూచిస్తాన్ ఇంకా రగులుతూనే ఉంది.

### పాకిస్తాన్ నుండి విడిపోవడానికి పోరాడుతున్నబిఎల్ఏ



పాకిస్తాన్లోని నాలుగు ప్రావిన్సులలో అతిపెద్దది.. అత్యంత తక్కువ జనాభా కలిగిన ప్రాంతం బలూచిస్తాన్. ఆ భూభాగంలో ఎంతో ఖనిజ సంపద ఉంది. అక్కడి ప్రజలు చాలా రిచ్గా బతికే అవకాశమూ ఉంది. కానీ.. కొందరి స్వార్థం వల్ల అక్కడ ఎలాంటి అభివృద్ధి లేదూ శాంతి అంతకంటే లేదు. నిజానికి, ఈ పదాలు అక్కడి ప్రజలు చాలా అరుదుగా చూసేవి. అసలు పాక్కి బలూచ్ ప్రాంతానికి మధ్య వివాదానికి కారణాలు ఇలా ఉన్నాయి. పాకిస్తాన్లో అతిపెద్ద ప్రావిన్స్ బలూచిస్తాన్. ఆ ప్రాంతం విముక్తి కోసం అనేక ఏళ్లుగా పోరాటాలు జరుగుతున్నాయి. తమ ప్రాంతాన్ని పాకిస్తాన్ అన్యాయంగా కలుపుకుందని, తమ వనరులను పాకిస్తాన్ దోచుకుంటోందని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. అలా ఆరోపించే వారిని పాక్ ఆర్మీ కిడ్నాప్ చేసి, క్రూరంగా హత్యలకు పాల్పడుతుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఇటీవల బలూచిస్తాన్ స్వాతంత్ర్యం కోసం వందలాది గ్రూపులు కూడా అన్ని ఒకే గొడుగు కిందకు చేరాయి. మార్చి 11న, బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ-బిఎల్ఏ ఉగ్రవాదులు ఒక రైలును హైజాక్ చేయడానికి కారణం అయ్యింది.

### పాకిస్థాన్ భూభాగంలో 44 శాతం



బలూచిస్తాన్ అనేక వనరులకు నిలయం.విస్తీర్ణం పరంగా చూస్తే.. బలూచిస్థాన్ ప్రాంతం పాకిస్థాన్ భూభాగంలో 44 శాతం ఉంటుంది. బంగారం, లిథియం, గ్యాస్, చమురు, రాగి నిక్షేపాలు ఉన్నాయి. వాటిని సొంతం చేసుకునేందుకు పాక్ ప్రభుత్వంతో పాటు చైనా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజల హక్కుల్ని కాలరాస్తోంది. బలూచిస్తాన్లో గ్వాదర్ పోర్టుని చైనానే నిర్మిస్తోంది.తమ వనరులని చైనా కొల్లగొడుతుందనే భావనలో ఉన్న బలూచ్ ప్రజలు.. చైనాపై దాడులు చేస్తున్నారు. దానికి తోడు పాక్ ఆర్మీ అకృత్యాలకు లెక్కే లేదు. ఈ ప్రావిన్స్లో 20వేల మందికి పైగా పురుషులు, మహిళలు మరియు పిల్లలను చట్టవిరుద్ధంగా నిర్బంధించారని.. సైన్యంపై ఆరోపణలు ఉన్నాయి. అయితే, పలు సందర్భాల్లో ప్రవాసంలో ఉన్న బలూచిస్తాన్ వాసులు.. తమ ప్రాంతాన్ని స్వతంత్రం చేసుకోవడానికి భారత్ సాయం కోరారు. ఒకవేళ పరిస్థితులు అనుకూలించి.. బయటి నుంచి సహాయం అంది.. బలూచిస్థాన్ గనుక స్వాతంత్ర్యం సంపాదించుకుంటే గనుక.. అది పాకిస్థాన్ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుంది అనడంలో సందేహం లేదు. ఎందుకంటే బలూచిస్తాన్ విడిపోతే.. విస్తీర్ణం పరంగా అతి పెద్ద భూభాగాన్ని మాత్రమే కాకుండా.. సహజ వనరులపై ఆధిపత్యాన్ని సైతం పాకిస్థాన్ కోల్పోతుంది. అదే సమయంలో పీఓకే తిరిగి భారత్లో అంతర్భాగం కావచ్చు. పాకిస్థాన్ తీర ప్రాంతం కూడా తగ్గిపోతుంది. అప్పుడు ప్రపంచ పటంలో పాకిస్థాన్ మ్యాప్ చిన్నగా మారిపోవడమే కాదు.. ప్రపంచ రాజకీయాల్లో పాకిస్థాన్ పాత్ర అంతకంటే చిన్నది అవుతుంది. అంతర్గత కుమ్ములాటలు, ఉగ్రవా దుల దెబ్బతో అసలు పాకిస్థాన్ అనే దేశమే కనుమరుగయ్యే పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



### నాలుగు రాచరిక రాష్ట్రాలుగా బలూచిస్తాన్

947లో పాకిస్తాన్ భారతదేశం నుండి విడిపోయినప్పుడు బలూచిస్తాన్ తిరుగుబాటుకు మూలం ప్రారంభమైంది. బలూచిస్తాన్ ప్రాంతం నాలుగు రాచరిక రాష్ట్రాలుగా ఉనికిలో ఉంది. వాటి పేర్లు కలత్, ఖరన్, లాస్ బేలా, మకరన్లు. అయితే, వీళ్లకు ఆ టైమ్లో మూడు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి భారతదేశంలో చేరడం.. రెండు, పాకిస్తాన్లో విలీనం కావడం.. లేదంటే, చివరి ఆప్షన్ వారికున్న స్వాతంత్ర్యాన్ని కొనసాగించడం. అయితే, ఇక్కడే పాకిస్తాన్ పితామహుడు ముహమ్మద్ అలీ జిన్నా మడతపెట్టారు. ఆయన ప్రభావంతో మూడు రాష్ట్రాలు పాకిస్తాన్లో విలీనం అయ్యాలే చేశారు.



## ‘ఆయన కంటే గొప్పోడిని నేను చూడలేదు

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. 43 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫిట్‌నెస్‌తో ఐపీఎల్ లో ఫ్యాన్స్‌ను అలరిస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్ కోసం మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే ఇటీవలే టీమ్ ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఈ క్రమంలో ధోనీతో జరిగిన సంభాషణ గురించి భజ్జీ తెలిపాడు. తాను ఇటీవలే ధోనీని ఓ ఫ్రైండ్ కుమార్తె వివాహ వేడుకలో కలిశానని హర్భజన్ సింగ్ వెల్లడించాడు. అప్పుడు ధోనీ చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడని చెప్పాడు.“ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా’ అని అన్నాను. ‘అవును ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆటను కొనసాగించాలనుకుంటున్నా” అని ధోనీ బదులిచ్చినట్లు హర్భజన్ సింగ్ చెప్పాడు.ō



## కెరీర్లో ఉన్నత స్థానానికి వెళ్లాలా?

### ఈ వారెన్ బఫెట్ టిప్స్ పాటిస్తే- సూపర్ సక్సెస్ గ్యారెంటీ!



ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో వారెన్ బఫెట్ ఒకరు. తెలివైన పెట్టుబడి మార్గాలను అన్వేషించే ఎంతో మంది ఈయన గురించి అధ్యయనం చేస్తుంటారు. డబ్బును ఎలా మేనేజ్ చేయాలి? సిరుల వర్షం కురిపించే పెట్టుబడి నిర్ణయాలను తీసుకునేందుకు ఎలా ఆలోచించాలి? అనేది తెలియాలంటే ఈయన పేరుతో వచ్చిన దాదాపు 47 పుస్తకాల్లోని ముఖ్యాంశాలను చదివితే చాలంటారు నిపుణులు. దీంతో పాటు పనిచేసే చోట అందరి మనసులు ఎలా గెలుచుకోవాలనే అంశంపై 10 టిప్స్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**1. ఇతరులపై నిజమైన ఆసక్తిని చూపండి :** వారెన్ బఫెట్ అందరితో కలుపుగోలుగా ఉంటారని, వినయ భావంతో మసులుకుంటారని అంటుంటారు. ముఖ్యంగా మనసారా ఆసక్తిని వ్యక్తపరుస్తూ ఇతరులతో మాట్లాడుతుంటారట. పనిచేసే చోట అందరి మనసులను గెలవాలంటే ఇలానే నడుచుకోవాలని ఆయన సూచించారు. ఇంకా తోటి ఉద్యోగుల మాటలను శ్రద్ధగా వినాలని, వారి జీవితాలు, ఆలోచనలు, దృక్పథాలపై నిజమైన ఆసక్తిని చూపాలని తెలిపారు. దీనివల్ల వారితో సంబంధం బలోపేతమై పరస్పర విశ్వాస భావన ఏర్పడుతుందని వివరించారు.

**2. నిజాయితీగా, పారదర్శకంగా ఉండండి** నిజాయితీ, పారదర్శకతలతో వ్యవహరించడంలో వారెన్ బఫెట్ ఖ్యాతిని గడించారు. ఎలాంటి విషయాన్నైనా ఆయన ముక్కు సూటిగా, ఉన్నది ఉన్నట్టుగా చెప్పేస్తారట. నిత్యం పారదర్శకంగా ఉండటం వల్ల ఇతరుల మనసులను సులభంగా గెల్చుకోవచ్చని బఫెట్ సూచిస్తున్నారు.

**3. వినయంగా, స్నేహపూర్వకంగా ఉండండి** ంతులేని సంపదను ఆర్జించినా వారెన్ బఫెట్లో వినయం, స్నేహభావం ఉంటాయి. ఇతరుల నుంచి, వివిధ సందర్భాల నుంచి కొత్త పాఠాలను నేర్చుకునేందుకు ఆయన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారట. తన సంపదను, స్థాయిని బఫెట్ ఎన్నడూ బాహాటంగా ప్రదర్శించరు. పని ప్రదేశంలో ఉద్యోగులు కూడా ఇలాగే వ్యవహరించాలని సూచించారు.

**4. ఇతరులకు క్రెడిట్ ఇవ్వండి :** ముఖ్యంగా వారెన్ బఫెట్ విజయాలను సాధించినప్పుడల్లా తన టీమ్, వ్యాపార భాగస్వాములు, సలహాదారులకు క్రెడిట్ ఇస్తుంటారట. వారి వల్లే ఆ విజయం సాధ్యమైందని చెబుతుంటారు. ఉద్యోగులు పని ప్రదేశంలో ఇతరులు అందించే సహకారాన్ని అస్సలు మరువకూడదని దాని గురించి బాహాటంగా చెప్పాలని తెలిపారు. సహకరించిన వారిని అందరి ముందే కొనియాడాలని వివరించారు.

**5. జీవితాంతం నేర్చుకునే వ్యక్తిగానే ఉండండి** వారెన్ బఫెట్కు పుస్తకాలు చదవడం అంటే మహా ఇష్టం. వివిధ రంగాల పుస్తకాలను చదివి ఆయన చాలా విషయాలను తెలుసుకుని తన జ్ఞానాన్ని పెంచుకున్నారు. అందుకే పుస్తకాలు చదవమని ఇతరులను కూడా బఫెట్ ప్రోత్సహిస్తుంటారు. పుస్తక పఠనంతో లభించిన జ్ఞానం వల్లే ఆయన ప్రసంగాల్లోని ప్రతీ పదం విలువైనదిగా మారిపోతుంటుందని అంటుంటారు.

**6. స్పష్టంగా, సరళంగా కమ్యూనికేట్ చేయండి :** ఎంత సంక్లిష్టమైన విషయాన్నైనా సరళ భాషలో, ఎవరికైనా అర్థమయ్యేలా చెప్పడంలో వారెన్ బఫెట్ నిష్ణాతులని చెబుతుంటారు. దీనివల్లే ఆయన అందరినీ సులువుగా ఆకట్టుకుంటారట. ఉద్యోగులు పని ప్రదేశంలో మాట్లాడేటప్పుడు సరళ పదాలను వాడాలని, స్పష్టమైన పదాలు, వాక్యాలతో కమ్యూనికేషన్ చేయాలని సలహా ఇస్తున్నారు.

**7. ఓపికగా ఉండండి, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఆలోచించండి :** వారెన్ బఫెట్ పెట్టుబడి ప్రణాళికలన్నీ దీర్ఘకాల దృష్టితో ఉంటాయి. ఈ కారణం వల్లే ఆయన పెట్టుబడులు అంతగా లాభాలను పండించాయి. తగినంత విశ్వాసం, ముందు చూపు ఉన్నవారే లాంగ్ టర్మ్ ప్లాన్స్ అమలు చేయగలరు. ఉద్యోగులు పని ప్రదేశంలోనూ ఈ అంశాలను అమలు చేయొచ్చని తెలిపారు. కంపెనీలో మీ ప్రభావం మరింతగా పెరగడానికి ఇంకా సమయం పడుతుందని గుర్తుంచుకోండి. నిలకడగా ఒకేచోట పనిచేయాలని, తగిన ఫలితాలు వచ్చే వరకు ఓపికగా ఎదురు చూడాలని అంటున్నారు.

**8. సమయాన్ని కేటాయించి జ్ఞానాన్ని పంచండి :** వారెన్ బఫెట్ ఇతరులకు గైడెన్స్ ఇచ్చేందుకు ఆసక్తిని కనబరుస్తుంటారు. తన జ్ఞానాన్ని స్వేచ్ఛగా ఇతరులకు పంచి, ఇతరుల విజయంలోనూ కీలక పోషిస్తుంటారు. ఫలితంగా అందరితో బలమైన సంబంధాలను బఫెట్ కొనసాగిస్తుంటారు. ఉద్యోగులు కూడా పని ప్రదేశంలోనూ ఇదే విధంగా వ్యవహరించాలని, ఇతరుల కోసం కనీస సమయాన్ని కేటాయించాలని అంటున్నారు. ఎలాంటి సంకోచం లేకుండా మీకున్న జ్ఞానాన్ని అందరికీ పంచాలని సూచిస్తున్నారు.

**9. పాజిటివ్గా, ఆశావాదంతో ఉండండి :** వారెన్ బఫెట్ ఆశావాదంతో పాజిటివ్గానే ఆలోచిస్తారు. ఏవైనా సమస్యలు ఎదురైతే, ఆయన పరిష్కార మార్గాల గురించి మాత్రమే ఆలోచిస్తారు. ఫలితంగా సమస్యలు చిన్నగా అనిపిస్తాయట. టీమ్ లీడర్ ఈ విధమైన ధోరణితో ఉంటే, టీమ్లోని సభ్యుల విశ్వాసం కూడా ఇనుమడిస్తుందని తెలిపారు. ఉద్యోగులు కూడా పని ప్రదేశంలో ఇలాగే వ్యవహరించాలని సూచిస్తున్నారు.

**10. చేసి చూపించండి :** వారెన్ బఫెట్ ఏది చెబుతారో అదే చేస్తారు. దీనివల్ల అందరికీ ఆయనపై గౌరవం, విశ్వాసం పెరిగాయని నిపుణులు అంటుంటారు. అందుకే మీరు కూడా పనిచేసే చోట ఆచరణకు ప్రాధాన్యత ఇచ్చి, వాటినే ఇతరులకు చెప్పాలని సూచిస్తున్నారు.

## పరుగుల ‘చిరు’త.. వైభవ్ సూర్యవంశీ!

ఐపీఎల్ యువ క్రీడాకారుల కారా□నా! ఎంతోమంది యువ క్రికెటర్లను ప్రపంచానికి పరిచయం చేసిన వేదిక. ఈ సీజన్‌లో అందరి కళ్లూ రాజస్థాన్ రాయల్స్ టీమ్ సభ్యుడైన ఓ టీనేజ్ క్రికెటర్ మీద ఉన్నాయి. అతడే 13 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీ. అండర్-19, దేశవాళీ మ్యాచుల్లో ఇప్పటికే తన దూకుడైన బ్యాటింగ్ శైలితో పరుగుల ‘చిరు’తగా క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ మెగా వేలంలో ఈ టీనేజర్‌ను రాజస్థాన్ రాయల్స్ ఏకంగా రూ. 1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

**క్రికెట్‌లో ఓనమాలు దిద్దించిన నాన్న**

వైభవ్ స్వగ్రామం బిహార్‌లోని తాజ్‌పూర్ గ్రా : ౦ం. తనకు నాలుగేళ్ల వయసున్నప్పుడు తొలిసారి బ్యాట్ పట్టుకున్నాడు. తొమ్మిదేళ్ల వయసు నుంచి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. వైభవ్‌కు మొదట క్రికెట్‌లో వాళ్ల నాన్న సంజీవ్ సూర్యవంశీనే ఓనమాలు దిద్దించాడు. కుమారుడి కల నెరవేరడం కోసం తనకున్న పొలాన్ని కూడా అమ్మేశాడు. వైభవ్ కూడా అంకిత భావంతో క్రికెట్‌లో రాణిస్తూ వాళ్ల నాన్న తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకుసాగుతున్నాడు.

**సొగసైన షాట్లు సొంతం!**

వైభవ్ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటింగ్‌తో పవ :్ఫుల్ హిట్టర్‌గా పరుగుల వరద పారిస్తున్నాడు. పృథ్వీషా, శిఖర్ ధావన్‌ను తలపించేలా ఇతడి బ్యాటింగ్ శైలి ఉంటుంది. స్క్వేర్ డ్రైవ్, డీప్ మిడ్-వికెట్‌పై పుల్, క్లాసిక్ కవర్ డ్రైవ్ వంటి షాట్లు ఇతడి అమ్ముల పొదిలో అస్త్రాలుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా- 19 టీమ్ మీద టెస్టులో 62 బంతుల్లోనే 104 పరుగులు సాధించాడు. ఆ విభాగంలో రెండో అతివేగవంతమైన టెస్ట్ సెంచరీ బాదిన యువ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2024లో 42 బంతుల్లోనే 71 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో భారత్ తరఫున అతి పిన్నవయసులో లిస్ట్ ఎ క్రికెట్‌లో అర్ధశతకం బాదిన క్రికెటర్‌గా రికార్డు తన సొంతం చేసుకున్నాడు. వైభవ్‌కు బౌలింగ్ చేసే నైపుణ్యమూ ఉంది. లెఫ్ట్ ఆర్మ్ లెగ్ స్పిన్ వేయగలడు.

**సచిన్, యువరాజ్ సింగ్ రికార్డు బ్రేక్...** వైభవ్ సూర్యవంశీ కేవలం 12 ఏళ్ల వయసులో బిహార్ తరఫున రంజీల్లో అరంగేట్రం చేశాడు. దేశవాళీ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్‌లో అతిపిన్న వయస్కులైన అరంగేట్ర ఆటగాళ్ల జాబితాలో సచిన్ తెందుల్కర్, యువరాజ్ సింగ్ రికార్డును బ్రేక్ చేసి వార్తల్లో నిలిచాడు. 2024లో ముంబయి, ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన రెండు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 31 పరుగులు చేశాడు. రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేయడానికి ముందే, సూర్యవంశీ ఇండియా బి అండర్-19 జట్టు తరఫున క్వాడ్రాంగులర్ అండర్-19 సిరీస్‌లో ఆడాడు. అక్కడ ఆరు ఇన్నింగ్స్‌ల్లో 177 పరుగులు సాధించాడు. వాటిలో రెండు అర్ధశతకాలున్నాయి. అలాగే వినూ మన్కడ్ ట్రోఫీలోనూ చక్కగా రాణించాడు. అయిదు మ్యాచుల్లో 78.60 సగటుతో 393 రన్స్ చేశాడు.

# ఐపిఎల్ 2025 అట్టర్ ఫ్లాప్

## అమ్ముడుపోని టికెట్లు ?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ టఐపీఎల్ఉ 18వ సీజన్ కి మరో నాలుగు రోజులలో తెరలేవనుంది. మార్చి 22న ఐపీఎల్ 2025 గ్రాండ్ గా ప్రారంభం కానుంది. ఈ టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో డిపెండింగ్ ఛాంపియన్ కలకత్తా నైట్ రైడర్స్ %-% రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. కలకత్తాలోని ఈడెన్ గార్డెన్స్ ఈ మ్యాచ్ కి వేదిక కానుంది. ఈ 18వ సీజన్ మొత్తం 13 వేదికలలో నిర్వహించనున్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ కూడా ఒకటి.

ఈ ఏడాది విశాఖ వేదికగా జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ ల కోసం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఇప్పటికే విశాఖ చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్లను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున ఎయిర్ పోర్ట్ కి తరలివచ్చారు. ఏసీఏ %-% వీడిఏసి అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో ఈ నెల 24న ఢిల్లీ క్యాపిటల్స్ %-% లక్నో జెయింట్స్, 30వ తేదీన ఢిల్లీ క్యాపిటల్స్-సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ లు జరగనున్నాయి.

ఇందుకు అనుగుణంగా మైదానంలో నూతన సదుపాయాలను కూడా సమకూర్చారు. ఈ నెల ప్రారంభంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఆపరేషన్ టీమ్ సభ్యులు డాక్టర్ వైఎస్ఆర్ ఏసిఏ %-% ఏడీసీఎల్ స్టేడియాలను సందర్శించారు. అనంతరం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఐతే అన్ని జట్లు తమ హోమ్ గ్రౌండ్స్ లో ఆడుతుండగా.. ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రమే విశాఖపట్నంలో కూడా ఆడనుండడంపై దేశవ్యాప్తంగా చర్చ సాగింది.

కాగా ఢిల్లీ క్యాపిటల్స్ కి రెండు హోం స్టేడియాలు ఉన్నాయి. ఇందులో ఒకటి ఢిల్లీ, మరొకటి విశాఖపట్నం. ఎందుకంటే ఢిల్లీ జట్టు యాజమాన్యంలో విశాఖకు సంబంధించిన వ్యక్తి కూడా ఉన్నాడు. అతను కూడా ఢిల్లీ జట్టును నడిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీకి రెండు హోం స్టేడియాలు ఉన్నాయి. ఐతే విశాఖలోని పీఎం పాలెం స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ రెండు మ్యాచ్ లు ఆడబోతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ %-% లక్నో జట్ల మధ్య జరిగే మ్యాచ్ టికెట్ల విక్రయాలను శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రిలీజ్ చేశారు.

కానీ ఈ మ్యాచ్ లకు జనాధారణ కరువైంది. ఆన్లైన్ లో ఆశించినంత స్థాయిలో టికెట్లు అమ్ముడుపోవడం లేదు. అయితే విశాఖలో జరిగే మ్యాచ్లకు సంబంధించి సరైన ప్రచారం లేకపోవడం, నిర్వహణ లోపంతోనే టికెట్లు అమ్ముడుపోవడం లేదని అంటున్నాయి క్రీడ వర్గాలు. ఆన్లైన్ లో టికెట్లు విడుదల చేసి నాలుగు రోజులు గడుస్తున్నా.. టికెట్లను కొనుగోలు చేసేందుకు క్రీడాభిమానులు ఆసక్తి చూపించడం లేదు. మరోవైపు టికెట్లు విడుదల చేసిన కొద్ది నిమిషాలలోనే రూ. 1000 టికెట్లు ఖాళీ అయిపోయాయని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చవక ధర టికెట్లు అందుబాటులో లేకపోవడం, అధిక ధరల టికెట్లపై అభిమానులు ఆసక్తి చూపించకపోవడంతో ఈ విషయం నిర్వాహకులకు తలనొప్పిగా మారింది.

### తమిళ సీరియల్ నటితో జూనియర్ మలింగా

## డేటింగ్ పుకార్లు

### ఖండించిన నటి నేహా మీనన్



మరికొద్ది రోజుల్లో ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ టైటిల్ ఫేవరెట్ ఈ లీగ్ బరిలో దిగుతోంది. అయితే ఐపీఎల్ ముంగిట ఆ టీమ్ స్టార్ పేసర్ డేటింగ్, కోలీవుడ్లో చర్చనీయాంశంగా మారింది. చెన్నై ఆటగాడు మతీషా పతిరణ తమిళ సీరియల్ హీరోయిన్ నేహా మీనన్తో ప్రేమలో పడ్డట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**ప్రేమలో ఉన్నట్లు ప్రచారం :** సీరియల్ నటి నేహా మీనన్తో చాలా కాలంగా మతీషా పతిరణకు పరిచయం ఉందని, ఇద్దరు ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. నేహా మీనన్ను కలవడానికి ఐపీఎల్ లేని టైమ్లో కూడా పతిరణ చెన్నై వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. అంతే కాకుండా పతిరణ ఆడిన ఐపీఎల్ మ్యాచ్లకు నేహా మీనన్ కూడా గతంలో వచ్చినట్లు తెలుస్తోంది.

**ఖండించిన నటి** ఇటీవల నేహా మీనన్ డ్యాన్స్ వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ఆ వీడియో ద్వారానే మతీషా పతిరణతో నేహా డేటింగ్ వార్తలు బయటపడినట్లు సమాచారం. అయితే పతిరణతో డేటింగ్ వార్తలను నేహా మీనన్ ఖండించారు. తాను ఎవరితో ప్రేమలో లేనని చెప్పారు. ఇప్పటివరకు పతిరణను ఒక్కసారి కూడా కలవలేదంటూ ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ విషయంపై మతీషా పతిరణ స్పందించాల్సి ఉంది.

**పిన్ని 2 సీరియల్తో పాపులర్ :** నేహా మీనన్ స్వస్థలం కేరళ అయినప్పటికీ తమిళ సీరియల్స్తో ఆమె పాపులర్ అయ్యారు. తమిళంలో ‘భాగ్యలక్ష్మి’, ‘తమిళ సెల్వి’, ‘చిత్తి 2’ సీరియల్స్ లో నటించారు. ‘చిత్తి 2’ సీరియల్ తెలుగులో ‘పిన్ని 2’ పేరుతో డబ్ అయ్యింది కూడా. తమిళం, మలయాళ భాషల్లో కొన్ని సినిమాలు కూడా చేశారు నేహా మీనన్.

గతేడాది జరిగిన ఐపీఎల్ మెగావేలంలో ధోనీ, జడేజా, శివమ్ దూబే, రుతురాజ్ గైక్వాడ్ సహా మతీషా పతిరణను చెన్నై రిటైన్ చేసుకుంది. ఈ శ్రీలంక పేసర్కు రూ. 13 కోట్లు వెచ్చించింది. చెన్నై రిటైన్ చేసుకున్న ఆటగాళ్లలో మతీషా పతిరణ ఒక్కడే ఫారిన్ ప్లేయర్. ధోనీకి అత్యంత సన్నిహితుడిగా పేరుతెచ్చుకున్న పతిరణ ఇప్పటివరకు ఐపీఎల్లో 20 మ్యాచ్లు ఆడి 34 వికెట్లు పడగొట్టాడు. పతిరణను అభిమానులు జూనియర్ మలింగగా అభివర్ణిస్తుంటారు.

# ఈసారి కప్పు ఆ జట్టుదే..

### వారు బరిలోకి దిగితే ప్రత్యర్థుల గుండెల్లో గుబులే!



గత ఐపీఎల్ సీజన్‌లో ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి కూడా అదే దూకుడును కొనసాగించేందుకు సిద్ధంగా ఉంది. గత సీజన్‌లో అనేక ఐపీఎల్ రికార్డులను సృష్టించిన ఈ జట్టు, టీ20 క్రికెట్‌ను కొత్త రూపంలో చూపించింది. పాట్ కమ్మిన్స్ నాయకత్వంలో ఎస్ఆర్‌హెచ్ ఈసారి కూడా అదే ఉత్సాహాన్ని ప్రదర్శించనుంది. వేలంలో సిద్ధం చేసిన కొత్త జట్టును చూస్తే, తమ ఆటతీరును కొనసాగించడానికే ఎస్ఆర్‌హెచ్ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు స్పష్టమవుతోంది.

ఆరు సంవత్సరాల విరామం తర్వాత ఫైనల్‌కు చేరుకుంది. లీగ్ దశలో మొదటి ఏడు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో ఎస్ఆర్‌హెచ్ అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. చివరికి 17 పాయింట్లతో రాజస్థాన్ రాయల్స్ తో సమంగా నిలిచినా, మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా రెండో స్థానాన్ని దక్కించుకుంది.

**ఈసారి ఎస్ఆర్‌హెచ్‌లో మార్పులు ఏంటి? :** స్ఆర్‌హెచ్ దూకుడైన బ్యాటింగ్ స్టైల్‌ను కొనసాగిస్తూ 250o స్కోర్లను మూడు సార్లు నమోదు చేసింది. %=జదీ%పై 287/3 స్కోరు సాధించి ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్ నమోదు చేసింది. ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, అభిషేక్ శర్మ లాంటి ఆటగాళ్లతో ఇప్పటికే బ్యాటింగ్ లైనప్ శక్తివంతంగా ఉంది. ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేయడం ద్వారా ఎస్ఆర్‌హెచ్ మరింత దూకుడు పెంచే అవకాశముంది.

బౌలింగ్ యూనిట్, కొత్త స్ట్రాటజీ : ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ స్వయంగా బౌలింగ్ దళానికి నాయకత్వం వహించనున్నారు. భువనేశ్వర్ కుమార్ జట్టులో లేకపోవడంతో మహమ్మద్ షమీ ప్రధాన బౌలర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. హర్షల్ పటేల్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా లాంటి బౌలర్లు బలమైన లైనప్‌ను అందించనున్నారు. బౌలింగ్ ఆప్షన్లతో పాటు అభిషేక్ శర్మ, కమిందు మెండిస్ వంటి స్పిన్నర్లు తక్కువ ఓవర్లలో ప్రభావం చూపే అవకాశం ఉంది.

**పీఎల్ 2025 కోసం పూర్తి జట్టు ఇదే :**

పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి . మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఇషాన్ కిషన్, రాహుల్ చాహర్ఆ ,డమ్ జంపా, అథర్వ తైడే, అభినవ్ మనోహర్, సిమర్జిత్ సింగ్, జీషాన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కట్, బిడెన్ కార్సే, కమిందు మెండిస్, అనికేత్ వర్మ, ఇషాన్ మలింగ, సచిన్ బేబీ.

## పరుగుల ‘చిరు’త.. వైభవ్ సూర్యవంశీ!

ఐపీఎల్ యువ క్రీడాకారుల కారా□నా! ఎంతోమంది యువ క్రికెటర్లను ప్రపంచానికి పరిచయం చేసిన వేదిక. ఈ సీజన్లో అందరి కళ్లూ రాజస్థాన్ రాయల్స్ టీమ్ సభ్యుడైన ఓ టీనేజ్ క్రికెటర్ మీద ఉన్నాయి. అతడే 13 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీ. అండర్-19, దేశవాళీ మ్యాచుల్లో ఇప్పటికే తన దూకుడైన బ్యాటింగ్ శైలితో పరుగుల ‘చిరు’తగా క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ మెగా వేలంలో ఈ టీనేజర్ను రాజస్థాన్ రాయల్స్ ఏకంగా రూ. 1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

**క్రికెట్లో ఓనమాలు దిద్దించిన నాన్న ని** వైభవ్ స్వగ్రామం బిహార్లోని తాజ్పూర్ గ్రామం. తనకు నాలుగేళ్ల వయసున్నప్పుడు తొలిసారి బ్యాట్ పట్టుకున్నాడు. తొమ్మిదేళ్ల వయసు నుంచి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. వైభవ్కు మొదట క్రికెట్లో వాళ్ల నాన్న సంజీవ్ సూర్యవంశీనే ఓనమాలు దిద్దించాడు. కుమారుడి కల నెరవేరడం కోసం తనకున్న పొలాన్ని కూడా అమ్మేశాడు. వైభవ్ కూడా అంకిత భావంతో క్రికెట్లో రాణిస్తూ వాళ్ల నాన్న తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకుసాగుతున్నాడు.

**సొగసైన షాట్లు సొంతం! :** వైభవ్ లెఫ్ట్హ్యాండ్ బ్యాటింగ్తో పవర్ఫుల్ హిట్టర్గా పరుగుల వరద పారిస్తున్నాడు. పృథ్వీషా, శిఖర్ ధావన్ను తలపించేలా ఇతడి బ్యాటింగ్ శైలి ఉంటుంది. స్క్వేర్ డ్రైవ్, డీప్ మిడ్-వికెట్పై పుల్, క్లాసిక్ కవర్ డ్రైవ్ వంటి షాట్లు ఇతడి అమ్ముల పొదిలో అస్త్రాలుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా-19 టీమ్ మీద టెస్టులో 62 బంతుల్లోనే 104 పరుగులు సాధించాడు. ఆ విభాగంలో రెండో అతివేగవంతమైన టెస్ట్ సెంచరీ బాదిన యువ క్రికెటర్గా రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2024లో 42 బంతుల్లోనే 71 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో భారత్ తరఫున అతి పిన్నవయసులో లిస్ట్ ఎ క్రికెట్లో అర్ధశతకం బాదిన క్రికెటర్గా రికార్డు తన సొంతం చేసుకున్నాడు. వైభవ్కు బౌలింగ్ చేసే నైపుణ్యమూ ఉంది. లెఫ్ట్ ఆర్మ్ లెగ్ స్పిన్ వేయగలడు.

**సచిన్, యువరాజ్ సింగ్ రికార్డు బ్రేక్...** వైభవ్ సూర్యవంశీ కేవలం 12 ఏళ్ల వయసులో బిహార్ తరఫున రంజీల్లో అరంగేట్రం చేశాడు. దేశవాళీ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్లో అతిపిన్న వయస్కులైన అరంగేట్ర ఆటగాళ్ల జాబితాలో సచిన్ తెందుల్కర్, యువరాజ్ సింగ్ రికార్డును బ్రేక్ చేసి వార్తల్లో నిలిచాడు. 2024లో ముంబయి, ఛత్తీస్గఢ్తో జరిగిన రెండు ఫస్ట్-క్లాస్ మ్యాచ్లో 31 పరుగులు చేశాడు. రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేయడానికి ముందే, సూర్యవంశీ ఇండియా బి అండర్-19 జట్టు తరఫున క్వాడ్రాంగులర్ అండర్-19 సిరీస్లో ఆడాడు. అక్కడ ఆరు ఇన్నింగ్స్లో 177 పరుగులు సాధించాడు. వాటిలో రెండు అర్ధశతకాలున్నాయి. అలాగే వినూ మన్కడ్ ట్రోఫీలోనూ చక్కగా రాణించాడు. అయిదు మ్యాచుల్లో 78.60 సగటుతో 393 రన్స్ చేశాడు. అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.



# సామాన్య వ్యక్తిగా మొదలై.. అసామాన్య వ్యక్తిగా మోహన్‌బాబు



భారతదేశం గర్వించదగ్గ ప్రముఖ నటుల్లో డాక్టర్ మంచు మోహన్‌బాబు ప్రథమ వరుసలో ఉంటారు. సినిమా రంగంలో, విద్యా రంగంలో ఆయన చెరగని ముద్ర వేశారు. మోహన్‌బాబు మార్చ్ 19, 1952లో జన్మించారు. ప్రస్తుతం ఆయన 73వ వసంతంలోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం మంచు వారి డ్రీమ్ ప్రాజెక్టు అయిన కన్నప్ప ప్రమోషన్స్ లో మోహన్ బాబు బిజీగా ఉన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కన్నప్ప నుంచి అప్‌డేట్ రాబోతోంది. కన్నప్ప చిత్రంలో మోహన్‌బాబు మహాదేవశాస్త్రి పాత్రలో కనిపించబోతున్న సంగతి తెలిసిందే. మోహన్ బాబు బర్త్డే సందర్భంగా మహాదేవ శాస్త్రి పరిచయ గీతాన్ని విడుదల చేయనున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొన్ని విశేషాలు చూద్దాం..

**విలన్‌గా రాణించిన రోజులు**

1975 నుంచి 1990 వరకు, మోహన్ బాబు భారతీయ సినిమాల్లో విలన్ పాత్రకు కొత్త నిర్వచనాన్ని తీసుకువచ్చారు. దేశంలో అత్యధికంగా డిమాండ్ ఉన్న ప్రతినాయకులలో ఒకరిగా నిలిచిన ఆయన నటనతో ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. స్వర్గం నరకం చిత్రంతో పరిశ్రమకు హీరోగా పరిచయం అయినా.. విలన్ పాత్రలతో టాప్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

**హీరోగా విజయ శిఖరాలు**

1990వ దశాబ్దంలో, మోహన్ బాబు హీరోగా మారి ప్రేక్షకులను తనదైన శైలితో అలరించారు. అల్లుడు , అసెంబ్లీ రౌడీ, పెదరాయుడు వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు ఆయన స్థాయిని పెంచాయి. తెలుగు చిత్రాల్లో ఆయన నటించిన అనేక చిత్రాలు తరువాత హిందీ, తమిళ భాషల్లో రీమేక్ చేయబడి అక్కడ కూడా భారీ విజయాలు సాధించాయి. తద్వారా ఆయన పేరు జాతీయ స్థాయిలో వినిపించింది.

పెదరాయుడు విజయోత్సవాల్లో 200 రోజుల వేడుక తిరుపతిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ చారిత్రక వేడు కకు మొత్తం రాష్ట్ర రాజకీయ కేబినెట్, ముఖ్యమంత్రి హాజరయ్యారు, ఇది భారతీయ సినిమా చరిత్రలో అత్యంత అరుదైన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి దాదాపు 10 లక్షల మంది హాజరయ్యారు. ఇది మోహన్ బాబు క్రేజ్‌కు నిదర్శనం.

మోహన్ బాబు ప్రభావం సినిమాలపై మాత్రమే కాకుండా రాజకీయ రంగానికీ విస్తరించింది. 1993లో ఆయన నిర్మించిన మేజర్ చంద్రకాంత్ చిత్రం.. ఎన్.టి.రామారావు తిరిగి ముఖ్యమంత్రి పదవి చేపట్టడంలో కీలక పాత్ర పోషించింది. ఈ చిత్ర 100 రోజుల వేడుక తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సభ సినిమా, రాజకీయ చరిత్రలో ఒక గొప్ప ఘట్టంగా నిలిచింది.

**విద్యా రంగంలో విప్లవం**

సినిమా రంగంలో విశేష విజయాలను సాధించిన మోహన్ బాబు, విద్యా రంగంలోనూ విశేషమైన సేవలను అందించారు. 1992లో స్థాపించిన శ్రీ విద్యానికేతన్ విద్యా ట్రస్ట్ ద్వారా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. మూడు దశాబ్దాలుగా 25% ఉచిత విద్య అందిస్తూ అనేక పేద విద్యార్థులకు అభివృద్ధి అవకాశాలను సృష్టించారు. 2022లో ప్రారంభమైన మోహన్ బాబు విశ్వవిద్యాలయం విద్య పట్ల వారి అంకితభావానికి నిలువుటద్దంగా నిలిచింది.

**పురస్కారాలు, గౌరవాలు**

మోహన్‌బాబు తన సుధీర్ఘమైన కెరీర్‌లో ఎన్నో గౌరవపురస్కారాలను అందుకున్నారు. 2007లో భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రదానం చేయగా, 2016 ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఆయన్ను వరించింది.

**డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప**

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో మోహన్‌బాబు మహాదేవ శాస్త్రిగా కనిపించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ఆయన కెరీర్‌లో మరొక మైలురాయిగా నిలుస్తుంది.

**సినిమా చరిత్రలో ఒక స్వర్ణ యుగం**


సామాన్య వ్యక్తిగా మొదలై.. అసామాన్య వ్యక్తిగా మోహన్ బాబు ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయం. సినిమా రంగంలో ఇన్నేళ్ల పాటు సేవలు అందిస్తూ వస్తున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ 75 చిత్రాలను నిర్మించారు. ఓ నటుడు ఇలా నిర్మాతగా మారి 75 చిత్రాలు నిర్మించడం అనేది ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో రికార్డ్. ఎక్కువ చిత్రాలు నిర్మించిన ఏకైక నటుడిగా ఆయన రికార్డులు నెలకొల్పారు. ఆయన సాధించిన విజయాలను తలచుకుంటూ ఈ సువర్ణ ఘట్టాన్ని ఘనంగా జరుపుకుందాం.

## మ్యాడ్ స్క్వేర్ చిత్రం నుంచి 'వచ్చార్రోయ్' గీతం

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. టీజర్ లోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అలాగే 'మ్యాడ్ స్క్వేర్' నుంచి విడుదలైన 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి' పాటలు కూడా మారుమోగిపోతున్నాయి.



తాజాగా ఈ చిత్రం నుంచి మూడో గీతం 'వచ్చార్రోయ్' విడుదలైంది. మ్యాడ్ గ్యాంగ్‌కి తిరిగి స్వాగతం పలకడానికి సరైన గీతం అన్నట్టుగా 'వచ్చార్రోయ్' ఎంతో ఉత్సాహభరితంగా ఉంది. 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి' పాటల బాటలోనే.. 'వచ్చార్రోయ్' కూడా విడుదలైన నిమిషాల్లోనే శ్రోతల అభిమాన గీతంగా మారిపోయింది. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, ఈ పాటను స్వయంగా ఆలపించగా.. ప్రతిభావంతులైన దర్శకుడు కె.వి. అనుదీప్ సాహిత్యం అందించడం విశేషం. భీమ్స్ సిసిరో లియో తనదైన ప్రత్యేక శైలి సంగీతంతో మరోసారి కట్టిపడేశారు. భీమ్స్ సంగీతం, గాత్రం ఈ పాటను చార్ట్ బస్టర్ గా మలిచాయి. ఇక కె.వి. అనుదీప్ సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "ఏసుకోండ్రా మీమ్స్, చేసుకోండ్రా రీల్స్, రాసుకోండ్రా హెడ్ లైన్స్.. ఇది మ్యాడ్ కాదు మ్యాడ్ మ్యాక్స్" వంటి పంక్తులతో అందరూ పాడుకునేలా గీతాన్ని రాశారు. యువత కాలు కదిపేలా ఉన్న ఈ గీతం, విడుదలైన కొద్దిసేపటిలోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం.. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు.



# నాగ్ ఛాన్స్ ఎవరికి ఇస్తారంటే?

కింగ్ నాగార్జున సోలోగా నటించిన చిత్రాలు.. మల్టీస్టారర్‌గా చేసిన చిత్రాలు మొత్తం కలిపితే సెంచరీ దాటే ఉండొచ్చు. అయితే సోలోగా చూస్తే నాగ్ ఇంకా సెంచరీ కొట్టలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వందవ సినిమా ఛాన్స్ ఎవరు అందుకుంటారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే సీనియర్ హీరోల్లో చిరంజీవి, బాలకృష్ణ ఎప్పుడో సెంచరీలు కొట్టేసారు. విక్టరీ వెంకటేష్ సెంచరీకి ఇంకా చాలా దూరంలో ఉన్నారు. ఆయన సెంచరీ కొట్టడానికి ఇంకాస్త సమయం పడుతుంది. దీంతో చిరు, బాలయ్య తర్వాత స్థానం నాగ్‌తో కావడం విశేషం. అయితే ఇప్పటికే నాగార్జునకు పూరిజగన్నాథ్, తమిళ డైరెక్టర్ నవీన్ లాంటి వాళ్లు స్టోరీలు చెప్పి వెయిట్ చేసు న్నారు. మరి వాళ్లతో నాగ్‌కి సెట్ అయిందా? లేదా? అన్నది క్లారిటీ లేదు. అలాగే ప్రసన్న కుమార్ కూడా అప్పట్లో స్టోరీ చెప్పాడు. ఆ తర్వాత దానిపై కూడా క్లారిటీ లేదు. అలాగే గాడ్ ఫాదర్ ఫేం మోహన్ రాజా కూడా నాగార్జు నకు స్టోరీ నేరేట్ చేసినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. కానీ వీళ్లెవ్వరి గురించి నాగార్జున ఇంతవరకూ అధికారికంగా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా 'నితం ఓరువానం' అనే సినిమా ద్వారా కార్తీక్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. తెలుగులో ఈ సినిమా 'ఆకాశం' టైటిల్‌తో అనువాదమైంది. ఇది ఇక్కడా పెద్దగా ఆడలేదు. అయితే కార్తీక్ కూడా తాజాగా నాగార్జునకు స్టోరీ వినిపించారుట. ఇది ఓ పాన్ ఇండియా సబ్జెక్ట్ అని సమాచారం. నాగ్‌కి నచ్చడంతో ఆయనా పాజిటివ్‌గా స్పందించారుట. దీంతో నాగ్ సెంచరీ రేసులో కార్తీక్ పేరు ఎక్కువగా వినిపిస్తుంది. మరి వీరందర్నీ పిల్టర్ చేసి నాగ్ ఎవరికి ఛాన్స్ ఇస్తారో చూడాలి. మరి పాన్ ఇండియా స్టోరీలో నాగ్ నటిస్తాడా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది.

## "కాలమేగా కరిగింది" నుంచి ఫీల్ గుడ్ లవ్ సాంగ్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ



నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ఫీల్ గుడ్ లవ్ సాంగ్ 'దరీ దాటిన మోహం..' విడుదల చేశారు. 'దరీ దాటిన మోహం..' పాటకు డైరెక్టర్ శింగర మోహన్ బ్యూటిఫుల్ లిరిక్స్ రాశారు. మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ మరో మంచి ట్యూన్ అందించారు. సింగర్స్ సాయి మాధవ్, ఐశ్వర్య దరూరి ఆకట్టుకునేలా పాడారు. 'దరీ దాటిన మోహం..' పాట ఎలా ఉందో చూస్తే – ' దరీ దాటిన మోహం దేహమే కదా, ఎదుటే నిలిచేనూ, ఆ యదపై తాకేనూ, చెలీ వీడినా మౌనం, మర్మమే కదా, కథలై కదిలేనూ, ఆ కబురై పాకేనూ..' అంటూ లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.

## సుశాంత్ అనుమోలు స్ట్రైకింగ్ పోస్టర్

సుశాంత్ అనుమోలు తన ప్రాజెక్టులతో చాలా సెలెక్టివ్‌గా ఉన్నారు. తన మైల్ స్టోన్ 10వ మూవీ #SA10ని సుశాంత్ పుట్టినరోజు సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈ చిత్రా నికి పృథ్వీరాజ్ చిట్టేటి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సంజీవని క్రియేషన్స్ బ్యానర్‌పై వరుణ్ కుమార్, రాజ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్ మెంట్ ని స్ట్రైకింగ్ పోస్టర్ ద్వారా చేశారు. పోస్టర్ లో సుశాంత్ రెండు డిఫరెంట్ లుక్‌లలో ఆసక్తిని పెంచారు. పోస్టర్ పై భాగంలో అతను స్టైలిష్, ఇంటెన్స్ అవతార్‌లో కనిపించారు. నేలపై పుర్రెలతో చుట్టుముట్టబడి, పిల్లి అతనిని చూడటం టెర్రిఫిక్ గా వుంది. దీనికి డిఫరెంట్‌గా పోస్టర్ దిగువ బాగం వుంది. ఇది హీరో క్యారెక్టర్ మరో కోణాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఇక్కడ సుశాంత్ ఎమోష నల్‌గా గర్జిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇది అతను పోషించే పాత్ర వెర్స టైల్ నేచర్‌ని సూచిస్తుంది. పోస్టర్ సూచించినట్లుగా, #SA10 సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్, దీనిలో సుశాంత్ ఎక్సర్సిస్ట్ పాత్రను పోషిస్తాన్నారు. ఇది తెలుగులో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్. ఈ పాత్ర కోసం సుశాంత్ మేకోవర్ పోస్టర్‌లో స్పష్టంగా కని



## ఏప్రిల్11 ఆదిత్య 369 రీ-రిలీజ్

'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా 'ఆదిత్య 369'. ప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన చిత్రమిది. విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న గ్రాండ్ రీ రిలీజ్ చేస్తున్నారు. 'ఆదిత్య 369' రీ రిలీజ్ సందర్భంగా శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... "ఈ చిత్రాన్ని 4%ని%లో డిజిటలైజ్ చేశాం. సౌండ్ కూడా 5.1 క్వాలిటీలోకి కన్వర్ట్ చేశాం. ప్రసాద్స్ డిజిటల్ టీం ఆరు నెలల పాటు శ్రమించి చక్కటి అవుట్ పుట్ ఇచ్చారు. 34 ఏళ్ళ క్రితం జూలై 18, 1991న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఎంతో క్రేజ్ ఉంది. రీ రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేయగానే ఎంతో మంది విడుదల తేదీ కోసం ఆసక్తిని కనబరిచారు. అప్పట్లో ఇది చాలా అడ్వాన్స్ సినిమా. ఇప్పటి ట్రెండ్‌కి కూడా కనెక్ట్ అయ్యే సినిమా. 'ఆదిత్య 369' చిత్రాన్ని నేను నిర్మించడానికి నాకెంతో సహకరించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకి జీవితాంతం రుణపడి వుంటాను. ఇంత గొప్ప ప్రాజెక్టు నాకు ఇచ్చి నిర్మాతగా నన్ను ఎన్నో మెట్లు ఎక్కించిన నందమూరి బాలకృష్ణకి, సింగీతం శ్రీనివాసరావుకి ఇలా రీ రిలీజ్ చేస్తున్నామని చెబితే చాలా ఎగ్జైట్ అయ్యారు. అప్పట్లో నేను కొత్త నిర్మాత అయినా సరే నన్ను నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన బాలయ్య బాబుకి సదా కృతజ్ఞుడిని. శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా... రెండు పాత్రల్లోనూ ఆయన అద్భుతమైన నటన కనబరిచారు. సినిమాలో చాలా అందంగా కనపడతారు. ఆయన నటనలో రాజసం ఉట్టిపడుతుంది. కథకుడిగా, దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిత్రమిది. ఇటువంటి కథా ఆలోచన ఆయనకు రావడమే కాదు, తెలుగు తెరపై అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ నభూతో నభవిష్యత్ అనే రీతిలో ఈ సినిమాని తీర్చిదిద్దారు. అప్పట్లో ఈ సినిమా విడుదల సమయంలో నేను ఎంత ఎగ్జైట్ అయ్యానో, ఇప్పుడు రీ రిలీజ్ సమయంలోనూ అంతే ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. ఇళయరాజా సంగీతం, జంధ్యాల మాటలు, ముగ్గురు సినిమాటోగ్రాఫర్లు పీసీ శ్రీరామ్ – వీఎస్ఆర్ స్వామి – కబీర్ లాల్ ఛాయాగ్రహణం ఈ సినిమాని ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేశాయి.



## డిఫరెంట్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా "కిల్లర్ ఆర్టిస్ట్"

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా "కిల్లర్ ఆర్టిస్ట్". ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. "కిల్లర్ ఆర్టిస్ట్" మూవీ ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. నైజాం ఏరియాలో ఈ సినిమాను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తుండటం విశేషం. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ కొమ్ము మాట్లాడుతూ – "కిల్లర్ ఆర్టిస్ట్" మూవీకి మా టీమ్ అంతా చాలా సపోర్ట్ చేశారు. మా సినిమా మీ చేతుల్లోకి వచ్చే టైమ్ వచ్చేసింది. ఫ్రైడే నుంచి మా మూవీ మీది. చిత్రీకరణ చేస్తున్నంత వరకు సినిమా బాగా రావాలని ప్రయత్నించాం. ఇప్పుడు ఈ సినిమా ఫలితం ఎలా ఉంటుం దనే టెన్షన్ పడుతున్నాం. ఈ సినిమా ఫలితం మీద మా హీరో హీరోయిన్స్ డైరెక్టర్ ఇలా..చాలామంది ఫ్యూచర్ ఆధారపడి ఉంది. అందరూ బాగా వర్క్ చేశారు. మా డైరెక్టర్ రతన్ పని రాక్షసుడు. తనకు కావాల్సిన ఔట్ పుట్ తీసుకుంటాడు. హీరో సంతోష్ , హీరోయిన్ క్రిషేక, సోనియా..వీళ్లందరికీ మంచి పేరొస్తుంది. డైరెక్టర్ రతన్ రిషి కూడా వరుసగా సినిమాలు దక్కించుకుంటాడని నమ్ముతున్నా. చిత్రంతో సరికొత్త రొమాంటిక్ థ్రిల్లర్ చూస్తారు. మా మూవీ ట్రైలర్ కు హ్యూజ్ రెస్పాన్స్ ఇచ్చారు. సినిమాకు కూడా సక్సెస్ ఇస్తారని ఆశిస్తున్నాం అన్నారు.




## 'కోర్టు' విజయం మా టుక్‌టుక్‌పై కూడా ప్రభావం చూపుతుంది- దర్శకుడు సుప్రీత్.సి.కృష్ణ

ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డిలు ఈచిత్రాన్ని నిర్మిం చారు. మార్చి 21న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో నిర్మాతల్లో ఒకరైన రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఫాంటసీ థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది. మార్చి 21న చిత్రాన్ని అందరూ థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాం అన్నారు ఈ వేడుకలో వాణిశాలిని, మధు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ రెస్పాన్సిబిలిటీ ని ప్రతిభింబిస్తున్న ధర్మ యుగం

భిక్షాటన రహిత ప్రపంచాన్ని సాధించాలనే సందేశాన్ని తెలిపేలా ధర్మ యుగం పేరుతో సందేశాత్మక పాటను లాంచ్ చేశారు స్ఫూర్తి విజేత విద్యా సంస్థలు. హైద్రాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా ధర్మ యుగం, హ్యూమానిటీ బెగ్గర్ ఫ్రీ సిటీ ట్యాగ్ లైన్‌తో సాంగ్‌ను ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి హజరై ప్రారంభించారు. ప్రముఖ తెలుగు మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ వందే మాతరం శ్రీనివాస్ సామాజిక బాధ్యతను చాటుకునేందుకు ఈ పాటను రూపొందించారన్నారు విజేత సంస్థల చైర్మన్. ఈ పాట ద్వారా సమాజంలో అందరూ కలిస్తేనే, బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల సామాజిక బాధ్యతగా చేస్తున్న కృషి గుర్తిస్తూ అవార్డ్స్ తో సత్కరించారు. అనాధలకు లాస్ట్ రైట్స్ నిర్వహిస్తున్న ఎన్ జీవో, బిక్షాటన రూపు మాపేందుకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న డాక్టర్స్ ను అవార్డులతో సన్మానిం చారు. బెగ్గర్ ఫ్రీ సొసైటీ క్రియేట్ చేసేందుకు విజేత పూర్వ విద్యార్థులు కలిసి సమాజంలో అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044